సమావేశము - IX
వాల్యూం - I
నెం. 2

వెల : రూ. 44-00
14 మార్చి, 2018
బుధవారం,
(శక సం. 1939,
ఫాల్గుణం - 23)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

1.	నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు	...	1
2.	సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి	...	18
3.	జీరో అవర్	...	19
4.	గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై - చర్చ	...	22
5.	గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై - ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరము	...	30

తెలంగాణ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ ఎస్. మధుసూదనాచారి
ఉప సభాపతి	:	శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్
		శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్
		శ్రీమతి కొండ సురేఖ
		డా. (శ్రీమతి) జె. గీత
కార్యదర్శి	:	డా.వి. నరసింహాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
		శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
		శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ బి. కమలాకర్
		శ్రీమతి అలివేలు
		శ్రీ ఎం. కృపాకర్ రావు
		శ్రీమతి బి. ప్రమీల
		శ్రీమతి ఎస్. నాగమణి
		శ్రీ డి. శ్రీనివాసులు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ పి. శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

(తొమ్మిదవ సమావేశము - రెండవ రోజు)

బుధవారం, మార్చి 14, 2018

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

MR.SPEAKER:- Please resume your seats. Now Question Hour.

నూతన భూగర్భ బొగ్గు గనులు

ప్రశ్న నెం. 11 (3187)

సర్వ శ్రీ నల్లాల ఓదేలు (చెన్నూరు), సోమారపు సత్యనారాయణ (రామగుండం), దివాకర్ రావు నడిపెల్లి (మంచిర్యాల):- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో చేపడుతున్న కొత్త భూగర్భ బొగ్గు గనుల సంఖ్య ఎంత;

(ఆ) ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ బొగ్గు గనుల ద్వారా కల్పించే ఉపాధి అవకాశాల సంఖ్య ఎంత?

ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి):- (అ) 5.17 ఎంటిపిఏ మొత్తం రేట్ల సామర్థ్యంతో రాబోయే సంవత్సరాలలో ఆరు కొత్త భూగర్భ బొగ్గు గనులను ప్రారంభించాలని ప్రణాళిక రూపొందించడమయింది.

(ఆ) వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	గని పేరు	ప్రాంతం	ధర సామర్థ్యం (మిలియన్ టన్ను/వార్షికం)	మానవ వనరుల నియామకం
1.	భూపేట్ -2 ఇంక్లైన్	మందమర్రి	0.47	1088
2.	కెకె.6 ఇంక్లైన్	మందమర్రి	0.80	738
3.	కొండాపురం గని	మణుగూరు	0.70	727
4.	రామపురం షాఫ్ట్‌బ్లాక్	కొత్తగూడెం	1.40	442
5.	లాంగ్‌వాల్‌తో కెటికె-3 ఇంక్లైన్	భూపాలపల్లి	1.00	799
6.	కెటికె-5 ఇంక్లైన్ విస్తరణ	భూపాలపల్లి	0.80	268
		మొత్తం	5.17	4062

(ఇ) పైన పేర్కొన్న ఆరు భూగర్భ గనుల నుండి దాదాపు 4062 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడమవుతుంది.

శ్రీ నల్లాల ఓదేలు:- ఇది సుమారు 12 నియోజకవర్గాలకు సంబంధించిన సింగరేణి సమస్య. గౌరవ ముఖ్యమంత్రిగారు సింగరేణి కార్మికుల కుటుంబాల్లో ఒక ఆరాధ్య దైవంగా కనబడుతున్న మాట వాస్తవం.తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కెసి.ఆర్ గారు, ముఖ్యమంత్రి కాకముందు ఇచ్చిన హామీలే కాకుండా, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన సింగరేణి కార్మికుల ఉద్యమ స్ఫూర్తిని గ్రహించి, మొట్టమొదటిగా కార్మికులకు ఇంక్రిమెంట్‌ను ప్రకటించిన ఘనత కేసీఆర్ గారికి దక్కుతుందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా ఉమ్మడి రాష్ట్ర పాలనలో సింగరేణి సంస్థ తీవ్ర నిర్లక్ష్యానికి గురైంది. గత ముప్పై నుంచి నలభై సంవత్సరాలుగా, కొత్త గనులకు నోచుకొని పరిస్థితిని తెలియజేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారి విజన్ 2020లో సింగరేణి సంస్థ లేదు. కానీ, ఈనాడు కెసి.ఆర్ గారు ఆరు కొత్తగనులను ఏర్పాటు చేసి, భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం చేస్తున్న కృషి అభినందనీయం. తెలంగాణ రాష్ట్రానికే గుండెకాయలాంటి సింగరేణిలో, సీమాంధ్ర పాలనలో లాభాల వాటా 17శాతానికి మించిన సందర్భాలు లేవు, కానీ, కేసీఆర్ గారు ముఖ్యమంత్రైన తరువాత, శ్రీధర్ గారు సి.ఎమ్.డి అయిన తరువాత, 25శాతం లాభాల వాటా ఇచ్చినందున సింగరేణి కార్మికుల కుటుంబాల్లో ఆనందం కనపడుతున్నది.

అవి సింగరేణి గనులు కాదు, మృత్యుకుహరాలు. గనుల్లోకి వెళ్లి బయటకు వచ్చేంత వరకు కార్మికులకు నమ్మకం లేని పరిస్థితులున్నాయి. కార్మికులు ప్రమాదానికి గురై చనిపోతే రూ.25లక్షలు అందిస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందని గొప్పగా చెబుతున్నారు. గతంలో రెండు నుంచి మూడు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చి ప్రభుత్వాలు చేతులు దులుపుకునేవి.

ప్రపంచ చరిత్రలో కార్మికులు సమ్మె చేస్తే వేతనాలు ఇచ్చిన సందర్భాలు లేవు. కానీ సకల జనుల సమ్మెలో పాల్గొన్న కార్మికులకు వేతనాలు అందించిన సంస్థ సింగరేణి సంస్థ అని తెలియజేస్తున్నాను. కార్మికులు 1981 నుంచి చెల్లిస్తున్న వృత్తి పన్నును, రద్దు చేసిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుందని తెలియజేస్తున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్:- ప్రశ్నకు సంబంధించినవి అడగండి.

శ్రీ నల్లాల ఓదేలు:- అదేవిధంగా, పెండింగ్‌లో వున్న 32వందల ఉద్యోగాల్ని ఒకేసారి ఇవ్వడం, గతంలో కార్పొరేట్ వైద్యం కార్మికులకు లేదు. కాని ఈరోజు సింగరేణిలో పని చేస్తున్న కార్మికుల తల్లిదండ్రులకు కూడా వైద్యాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టడం గొప్ప చరిత్ర అని తెలియజేస్తున్నాను. సింగరేణి కార్మికుడు ఇల్లు కట్టుకునేందుకు 10 లక్షల రూపాయలు వడ్డీలేని రుణాన్ని ఇచ్చిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుంది. గత 127 సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని అనేకడిమాండ్లు వున్నప్పటికీ, ఏనాడు ప్రకటించలేదు. కేసీఆర్ గారు అంబేద్కర్ జయంతిని సెలవుదినంగా ప్రకటించడమే కాకుండా, సంక్రాంతి, ముస్లిం, క్రిస్టియన్ పండుగలను పి.హెచ్.డిలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలియజేస్తున్నాను.

ఆరు గనులతోపాటు మరిన్ని గనుల్ని ఏర్పాటు చేసి, భూగర్భ గనుల్ని ఏర్పాటు చేసి, మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. ఎస్.టి.పి.సిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లేబర్, ఔట్ సోర్సింగ్ వారికి భూపాల పల్లి జెన్‌కోలో పనిచేస్తున్న వారిలాగా వేతనాలు పెంచాలని మనవి చేస్తూ, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ జలగం వెంకట్రావు (కొత్తగూడెం):- గౌరవ ముఖ్యమంత్రి గారు శ్రీరాంపూర్‌లో ఆరు కొత్త బొగ్గు బావులకి ఫౌండేషన్ స్టోన్ వేసిన కార్యక్రమంలో భాగంగా, నా నియోజక వర్గంలో రామాపురం షాఫ్ట్‌బ్లాక్‌కి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో ప్రతి సంవత్సరం కంటిన్యూవస్‌గా, మైనర్ టెక్నాలజీతో 14లక్షల టన్నుల బొగ్గుని ఉత్పత్తి చేస్తున్నారని వివరాలు ఇచ్చారు.

10.10 ఉ. ఈ continuous miner technology అనేది చాలా పాత టెక్నాలజీ. భారతదేశంలో ఈ టెక్నాలజీని వాడుతున్నారు, మన ప్రాంతంలో కూడా వాడుతున్నారు. కొత్తగా shaft block వేసేది, నాకు తెలిసినంతవరకు భారతదేశంలో ఉన్న deepest blockకు వేసేది ఇదే. దాని కోసం, మనం చేస్తున్న, advanced technology లో వాడుతున్న పద్ధతులు, పర్యావరణ పరిరక్షణ, కార్మికుల సేఫ్టీ గురించి మనంచేసే పరిస్థితులేమిటి అనే విషయాలను తెలియజేయాలి. ఇలాంటి టెక్నాలజీలు వాడుతున్నప్పుడు, డీప్ మైనింగ్ చేస్తున్నప్పుడు అనేక అవసరాల కోసం, మనసిబ్బందికికూడా ట్రైనింగ్ ఇప్పించాల్సిన అవసరం ఉన్నది. దీని కోసం ఏం స్టడీ చేశారు? ఏమి చేయబోతున్నారు? దీని కోసం ఖర్చు పెట్టే నిధులెన్ని? దీని వల్ల వచ్చే ఉపాధి ఏమిటి? గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, మనం జెన్‌కో కానీ, సింగరేణి కానీ, పవర్ జనరేషన్‌కోసం, ఒకరు రా మెటీరియల్, ఇంకొకరు విద్యుత్తు తయారు చేసేవాళ్లు కాబట్టి ఈ సంస్థల్లో పవర్ ఎఫిషియన్సీ అంటే సేవింగ్స్ ఏ విధంగా చేస్తున్నారు? గౌరవ ముఖ్యమంత్రిగారు, కేటీఆర్‌గారి ఆధ్వర్యంలో ఇది వరకే మున్సిపాల్టీల్లో ఎల్ఇడి లైట్లు పెట్టారు. అదే విధంగా ఈ సంస్థల్లో కూడా ఎల్ఇడి లైట్లు ఏ విధంగా వాడుతున్నారు. ఎందుకంటే, ఇప్పడూ కూడా పెద్దపెద్ద లైట్లు అన్ని చోట్ల కనపడుతున్నాయి. ఎనర్జీ మనం జనరేట్ చేస్తున్నాము. But, energy saved is energy produced. దయచేసి ఈ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు. చాలా కష్టంతో బొగ్గు ఉత్పత్తి అవుతుందని ఇందాకే సభ్యులు ఓదేలు గారు చెప్పారు. ఉత్పత్తి చేసిన బొగ్గును దాని ద్వారా ఉత్పత్తి అయ్యే ఎనర్జీని, ఎలక్ట్రిసిటీని మనం ఏ విధంగా వాడుకోబోతున్నాము. పవర్ జనరేషన్ చేస్తున్న ఎన్‌టిపిసి కూడా ఎనర్జీ ఎఫిషియన్సీ కోసం ఎటు వంటి చర్యలు తీసుకుంటుందనే విషయాలను చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకటవీరయ్య (సత్తుపల్లి):- అధ్యక్షా, సత్తుపల్లిలో జెవిఆర్1, జెవిఆర్2 పనులు ఆల్‌రెడీ నడుస్తున్నాయి. కొత్తగా జెవిఆర్ 2 పనులు ప్రారంభమవుతున్నాయి. ఆ సందర్భంగా పట్టాదారులకే మనం పరిహారం ఇస్తున్నాము. అసైన్‌మెంట్‌దారులు ఎవరైతే ఉన్నారో, గత 40, 50 సంవత్సరాలుగా అసైన్డ్ భూములు కలిగి ఉన్న వారికి, నష్టపరిహారం ఇవ్వడం లేదు. కాబట్టి భవిష్యత్తులో కొత్తగా ప్రారంభించబోయే జెవిఆర్2లో గిరిజనులు ఉన్నారు. అక్కడి అసైన్‌మెంట్ దారులకు పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. బ్లాస్టింగ్స్ వల్ల సత్తుపల్లి పట్టణంలోని ఎన్‌టిఆర్ నగర్, జలగం వెంగళ్‌రావునగర్ కాలనీలలో కూడా కొన్ని వందల ఇండ్లు బీటలుబారి పోయాయి, మూడు, నాలుగు ఇండ్లు కూలిపోయాయి? సింగరేణి సంస్థ వల్ల జరుగుతున్న ఈ రెండు కాలనీల ప్రజల సమస్యలను తీర్చడం కోసం మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? సింగరేణి సంస్థ ద్వారా ఎఫెక్ట్ అవుతున్న క్రిష్ణాపురం, కొమ్మేపల్లి, జగన్నాథపురం గ్రామాల్లో అభివృద్ధి కోసం పర్యావరణం దెబ్బతినకుండా సింగరేణి సంస్థకు భూములు ఇచ్చిన ఆ గ్రామాల అభివృద్ధి కోసం ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట):- అధ్యక్షా, OB (overburden) Removal & Coal Transport Ideology

Projectలో సుమారు 25వేల మంది కాంట్రాక్టు కార్మికులు కోల్ ఇండియాలో పని చేస్తున్నారు. సమాచార హక్కుచట్టం ద్వారా కూడా మేము సమాచారాన్ని తీసుకున్నాము. వారిని ఎప్పుడు పర్మినెంట్ చేస్తారనే విషయాన్ని చెప్పాల్సిందిగా కోరుతున్నాను. కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి డైరెక్ట్‌వేతనాలు ఇస్తే నెలకు రూ.60లక్షలు సింగరేణికి మిగులుతాయి. అదేవిధంగా చట్టబద్ధ బోనస్ ఇవ్వడం లేదు. బోనస్ ఇస్తే కూడా రూ.6కోట్లు మాత్రమే అదనపు భారం పడి ఏడు వేల మందికి లాభం జరుగుతుంది. కాబట్టి ఇది ఇవ్వాలని అడుగుతున్నాను. కోల్ ఇండియా వేతనాలు మన దేశమంతా ఇస్తున్నారు. అక్కడవనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న వేతనాలను మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరుతున్నాను. కాంట్రాక్టు కార్మికులకు పండగ సెలవులు, క్యాంటీన్ సౌకర్యం, గ్రాట్యూటీలను అమలు చేయాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టు కార్మిక కుటుంబసభ్యులకు కూడా సింగరేణి ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి. సింగరేణి సంస్థ క్వార్టర్లు చాలా ఖాళీగా ఉన్నాయి. వాటిని కూడా కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. గతంలో కాంట్రాక్టు వర్కర్లే లేరని చెబుతున్న ఈ ప్రభుత్వం ఇన్సర్మేషన్ యాక్టు క్రింద ఉన్నారని చెప్పింది. వారందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం గతంలో చెప్పింది. సింగరేణిలోని కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి):- అధ్యక్షా, గతంలో సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి బెల్లంపల్లి, శ్రీరామ్‌పూర్, భూపాలపల్లి, రామగుండం, కొత్తగుడెం వంటి ప్రాంతాలలో గతంలో బొగ్గుబావులు ఉండేవి. అప్పుడు వారికి అవసరం ఉండి ప్రభుత్వం నుండి తీసుకున్నటువంటి భూములు ఇప్పుడు వేరే ప్రాంతానికి తరలిపోయినందువల్ల, అక్కడ వారికి అవసరం లేని భూములను ప్రభుత్వానికి అప్పజెప్పాలి, అక్కడ కట్టుకున్నటువంటి ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని కోరినప్పుడు ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి సింగరేణి అధికారులతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సింగరేణికి అవసరం లేనటువంటి భూములను ఇవ్వడానికి అంగీకరించి మొన్న శ్రీరామ్‌పూర్ సభలో వారు వాటిని వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పాలి, ఎక్కడివారికి అక్కడ పట్టాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది. వారికి మీ ద్వారా మా ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను. మా ప్రాంతంలో కెకె2, అబ్బాపూర్ ప్రాంతాలల్లో ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు పట్టా ల్యాండ్లకు మాత్రం నష్టపరిహారం ఇచ్చారు. 'లావణి పట్టా' భూములకు ఇంకా కొంత నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంది. అక్కడ కొంత జాప్యం జరుగుతున్నది. దాని వల్ల కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి. అబ్బాపూర్ ఓ.సి పూర్తిగా గిరిజనులు ఉన్నటువంటి ప్రాంతం. గిరిజనులు పోడు చేసుకున్నటువంటి భూములకు పట్టాలు లేవు. వీరు ఏమంటున్నారంటే పట్టాలు ఉన్న వారికే మేము నష్టపరిహారం ఇస్తామని అంటున్నారు. అలా కాకుండా ఎవరైతే పోడు భూములు చేసుకుంటున్నారో వారందరికీ పట్టాలు ఇస్తారా? ఒకవేళ ఇస్తే ఎప్పటి వరకు ఇస్తారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):- అధ్యక్షా, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు. మణుగూరు, అశ్వాపురం ప్రాంతాల్లో బొగ్గు తవ్వకాలు బాగా జరుగుతున్నాయి. నా నియోజకవర్గంలోని చర్ల మండలంలో గోదావరికి ఇవతల ఉన్నటువంటి ప్రాంతం మొత్తం కూడా బొగ్గు కదలిక వల్ల దుమ్ము, దూళితో ఉన్నందున, కుదునూరు, పెద్దవల్లి, ఆర్.కొత్తగూడెం ప్రాంతాల్లో బాగా ఇబ్బంది అవుతుంది. అక్కడ భూగర్భజలాలు దెబ్బతిన్నాయి, ఇళ్లు దెబ్బతిన్నాయి, గ్రామాలు దెబ్బతింటున్నాయి. ఆ విషయంలో ప్రభుత్వం ఏమైనా ప్రత్యామ్నాయంగా ఆలోచిస్తుందా అనే విషయం కూడా చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. కోల్ ఇండియా వేతనాలు ఇస్తారా అని అడుగుతున్నాను. ప్రభుత్వ రంగ సంస్థల్లో బోనస్ ఇస్తారా లేదా? అలాగే సుప్రీమ్ కోర్టు తీర్పుకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అలాగే బొగ్గు గనుల్లో భూములు కోల్పోయిన గిరిజన నిర్వాసితులు కొత్తగూడెం ఇల్లెందు ప్రాంతాల్లో ఉన్నటువంటి కుటుంబాల యువతీ యువకులకు ఉద్యోగాలు ఇస్తారా లేదా అనే విషయాలను స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):- అధ్యక్షా, మనుగూరు కూడా సింగరేణి ప్రాంతం. నా నియోజకవర్గంలో ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు కొత్తగా ఆరు మైన్లకు సంబంధించి ఫౌండేషన్ స్టోన్స్ వేశారు. మణుగూరు అండర్‌గ్రౌండ్ మైన్‌కు కూడా ఫౌండేషన్ స్టోన్ వేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మా ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మణుగూరు ప్రాంతంలో మణుగూరు ఓ.సికి సంబంధించి పర్మిషన్లు తీసుకొచ్చారు. అడిషనల్ పనులు కూడా జరుగుతున్నాయి. ఓ.సి2కు సంబంధించి పర్మిషన్ కూడా ఫేజ్1కు వచ్చింది. ఫేజ్2 పర్మిషన్ కూడా సాధ్యమైనంత త్వరగా తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మణుగూరు ఓ.సి పనులను కూడా మనం ప్రారంభం చేసుకున్నాము. పనులు నడుస్తున్నాయి. మణుగూరు ఓ.సి క్రింద 50,60 సంవత్సరాలుగా పట్టాల్యాండ్స్ ఉండి వాటిని కోల్పోయిన నాన్ ట్రైబల్స్‌కు ఇప్పటివరకు నష్టపరిహారం రాలేదు. ఆ నష్టపరిహారాన్ని ఇప్పించాలని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జలగం వెంకట్రావు గారు, నల్లాల ఓదేలు గారు సింగరేణి గురించి మాట్లాడారు. టెక్నాలజీకి సంబంధించి జలగం వెంకట్రావ్ గారు అడిగారు. మైన్స్ స్టడీ చేసిన తర్వాతనే అక్కడున్న డెప్త్‌ను, ఆ గ్రేడియంట్‌ను తీసుకొని దాని ప్రకారమే టెక్నాలజీని సెలక్ట్ చేయడం జరిగింది. ఎనర్జీ సేవింగ్స్ గురించి కూడా వారు అడిగారు.

10.20 ఉ. ఎనర్జీ సేవింగ్స్‌కు సంబంధించి ఇప్పటికే చర్యలు చేపట్టాము. దశల వారీగా ఎల్ఇడి లైట్లను ఏర్పాటు చేస్తున్నాము. భూసేకరణ మరియు నష్టపరిహారానికి సంబంధించి సండ్ర వెంకట వీరయ్య గారు, ఇతర ఎమ్మెల్యేలు కూడా ప్రస్తావించారు. అవన్నీ జిల్లా కలెక్టర్ల ద్వారానే చేయడం జరుగుతున్నది. ల్యాండ్ టైటిల్స్‌ను రెవెన్యూ డిపార్ట్‌మెంటు నిర్ణయిస్తుంది. కాబట్టి, ఏ డిపార్ట్‌మెంట్ భూసేకరణ చేసినా తప్పకుండా జిల్లా కలెక్టర్ల ద్వారానే చేయాల్సిన అవసరం ఉంటుంది. మేము కూడా జిల్లా కలెక్టర్ల ఖాతాల్లోనే డబ్బులు డిపాజిట్ చేస్తున్నాము. భూమి ఎవరి పేరు మీద ఎంత ఉంది, ఏవైనా వివాదాలు ఉన్నా పరిష్కరించే అధికారం జిల్లా కలెక్టర్లకే ఉంటుంది. కాబట్టి, మేము పూర్తి డబ్బులను జిల్లా కలెక్టర్లకే డిపాజిట్ చేస్తున్నాము. అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ల ద్వారానే వాటిని పరిష్కరించుకుంటే బాగుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే కిషన్‌రెడ్డి గారు అడిగినట్లుగా, మినిమమ్ వేజెస్ యాక్ట్ ప్రకారమే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించిన వారికి వేతనాలు చెల్లించడం జరుగుతున్నది. చట్ట ప్రకారం వారికి రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ ఇస్తున్నాము. అందులో ఎటువంటి ఇబ్బందేమీ లేదు.

బెల్లంపల్లి ఎమ్మెల్యే గారు 20-30 సంవత్సరాల నుంచి సింగరేణి క్వార్టర్లలో ఉంటున్న వారి ఇబ్బందుల గురించి చెప్పారు. దానికి సంబంధించి సంబంధిత కలెక్టర్ గారికి 800 ఎకరాల భూమిని అందజేయడం జరిగింది. అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే, గౌరవ శాసన సభ్యులు సంబంధిత కలెక్టర్ గారితో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచిస్తున్నాను.

సున్నం రాజయ్యగారు పొల్యూషన్ మరియు ఇతర విషయాల గురించి ప్రస్తావించారు. దానికి సంబంధించి DMFT క్రింద ఆరు జిల్లా కలెక్టర్లకు 1000 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగింది. పొల్యూషన్‌కు సంబంధించి జలగం వెంకట్రావు గారు కూడా ప్రస్తావించారు. అక్కడ స్థానికంగా ఉన్న పరిస్థితులను బట్టి ఇరవై రకాల చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది. నిధులు కూడా సంబంధిత జిల్లా కలెక్టర్ల వద్ద డిపాజిట్ చేయబడినవి. కావున ఎటువంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుందో సంబంధిత కలెక్టర్ గారితో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచిస్తున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ల్యాండ్ యూజర్స్ గురించి ప్రస్తావించారు. దానికి సంబంధించి ఏ విషయమైనా జిల్లా కలెక్టర్ గారితో సంప్రదించాల్సిందిగా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలు

ప్రశ్న నెం.14(3138)

శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-ఈస్ట్), శ్రీ షకీల్ (బోధన్), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్):- గౌరవనీయులైన అడవుల మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింద రాష్ట్రంలో ఇప్పటివరకు లబ్ధిపొందిన వ్యక్తుల మొత్తం సంఖ్య ఎంత;

(ఆ) కేటగిరి వారీ, జిల్లా వారీ వివరాలు ఏమిటి;

(ఇ) సదరు పథకాల కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత, ఆ వివరాలేమిటి?

అడవులు మరియు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):- (అ,ఆ&ఇ) కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల క్రింది లబ్ధిదారుల మొత్తం సంఖ్య 2,92,465. సదరు పథకం క్రింద తేది.13.03.2018 నాటికి రూ.1642.02 కోట్లను ఖర్చు చేయడమయింది. కేటగిరి వారీగా, జిల్లావారీగా ఖర్చు చేసిన నిధుల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ANNEXURE to LAQ.No.3138 (S)
Details of Persons Benefited and Funds Spent District-wise and Category-wise under Kalyana Lakshmi and Shaadi Mubarak Schemes as on 13.03.2018

SL. No	District	Category	Total (2014-2015 to 2017-18)	
			Beneficiaries	Funds Spent (Rs. in Crore)
1	ADILABAD	BCs	2178	13.34
2	ADILABAD	EBCs	124	0.76
3	ADILABAD	Minorities	4369	23.52
4	ADILABAD	SCs	5461	29.12

5	ADILABAD	STs	6975	38.1
6	BHADRADRI KOTHAGUDEM	BCs	1501	8.93
7	BHADRADRI KOTHAGUDEM	EBCs	63	0.38
8	BHADRADRI KOTHAGUDEM	Minorities	335	1.99
9	BHADRADRI KOTHAGUDEM	SCs	762	4.58
10	BHADRADRI KOTHAGUDEM	STs	2153	13.44
11	HYDERABAD	BCs	2260	13.39
12	HYDERABAD	EBCs	73	0.45
13	HYDERABAD	Minorities	26961	147.19
14	HYDERABAD	SCs	2755	15.22
15	HYDERABAD	STs	258	1.48
16	JAGTIAL	BCs	3170	18.36
17	JAGTIAL	EBCs	71	0.43
18	JAGTIAL	Minorities	670	3.81
19	JAGTIAL	SCs	829	4.81
20	JAGTIAL	STs	136	0.79
21	JANGOAN	BCs	1678	9.53
22	JANGOAN	EBCs	49	0.29
23	JANGOAN	Minorities	121	0.67
24	JANGOAN	SCs	611	3.63
25	JANGOAN	STs	462	2.66
26	JAYASHANKAR BHUPALPALLI	BCs	2026	11.77
27	JAYASHANKAR BHUPALPALLI	EBCs	76	0.44
28	JAYASHANKAR BHUPALPALLI	Minorities	184	1.06
29	JAYASHANKAR BHUPALPALLI	SCs	760	4.67
30	JAYASHANKAR BHUPALPALLI	STs	650	3.95
31	JOGULAMBA GADWAL	BCs	1517	9.25
32	JOGULAMBA GADWAL	EBCs	52	0.33
33	JOGULAMBA GADWAL	Minorities	425	2.37
34	JOGULAMBA GADWAL	SCs	774	4.72
35	JOGULAMBA GADWAL	STs	27	0.14
36	KAMAREDDY	BCs	2971	17.34
37	KAMAREDDY	EBCs	278	1.64
38	KAMAREDDY	Minorities	985	5.59
39	KAMAREDDY	SCs	793	4.85
40	KAMAREDDY	STs	424	2.69
41	KARIMNAGAR	BCs	2813	16.39
42	KARIMNAGAR	EBCs	260	1.67
43	KARIMNAGAR	Minorities	2996	15.95
44	KARIMNAGAR	SCs	8303	43.5
45	KARIMNAGAR	STs	930	4.79
46	KHAMMAM	BCs	3048	18.28
47	KHAMMAM	EBCs	218	1.31
48	KHAMMAM	Minorities	1946	10.47
49	KHAMMAM	SCs	6229	33.87
50	KHAMMAM	STs	6987	37.74
51	KUMRAMBHEEM ASIFABAD	BCs	1302	7.66
52	KUMRAMBHEEM ASIFABAD	EBCs	23	0.14
53	KUMRAMBHEEM ASIFABAD	Minorities	571	3.36
54	KUMRAMBHEEM ASIFABAD	SCs	552	3.47
55	KUMRAMBHEEM ASIFABAD	STs	867	5.33
56	MAHABUBABAD	BCs	1858	11.01
57	MAHABUBABAD	EBCs	20	0.13
58	MAHABUBABAD	Minorities	205	1.2
59	MAHABUBABAD	SCs	760	4.57
60	MAHABUBABAD	STs	2881	17.89
61	MAHABUBNAGAR	BCs	3660	21.34
62	MAHABUBNAGAR	EBCs	56	0.36
63	MAHABUBNAGAR	Minorities	3673	19.33
64	MAHABUBNAGAR	SCs	8199	42.48
65	MAHABUBNAGAR	STs	4110	21.49
66	MANCHERIAL	BCs	2231	13.27
67	MANCHERIAL	EBCs	44	0.27

68	MANCHERIAL	Minorities	456	2.7
69	MANCHERIAL	SCs	1260	7.82
70	MANCHERIAL	STs	352	2.24
71	MEDAK	BCs	2582	15.18
72	MEDAK	EBCs	129	0.77
73	MEDAK	Minorities	3485	18.15
74	MEDAK	SCs	5506	28.82
75	MEDAK	STs	2340	12.46
76	MEDCHAL-MALKAJIGIRI	BCs	2644	15.65
77	MEDCHAL-MALKAJIGIRI	EBCs	330	2.01
78	MEDCHAL-MALKAJIGIRI	Minorities	2463	14.6
79	MEDCHAL-MALKAJIGIRI	SCs	1277	7.76
80	MEDCHAL-MALKAJIGIRI	STs	196	1.17
81	NAGARKURNOOL	BCs	1707	10.06
82	NAGARKURNOOL	EBCs	18	0.11
83	NAGARKURNOOL	Minorities	424	2.4
84	NAGARKURNOOL	SCs	869	5.32
85	NAGARKURNOOL	STs	594	3.58
86	NALGONDA	BCs	4169	24.69
87	NALGONDA	EBCs	288	1.75
88	NALGONDA	Minorities	2531	13.45
89	NALGONDA	SCs	8299	44.15
90	NALGONDA	STs	4704	25.19
91	NIRMAL	BCs	2297	13.41
92	NIRMAL	EBCs	44	0.26
93	NIRMAL	Minorities	1360	7.88
94	NIRMAL	SCs	750	4.65
95	NIRMAL	STs	554	3.54
96	NIZAMABAD	BCs	4736	28
97	NIZAMABAD	EBCs	219	1.33
98	NIZAMABAD	Minorities	7147	38.67
99	NIZAMABAD	SCs	4483	24.22
100	NIZAMABAD	STs	2232	12.12
101	PEDDAPALLI	BCs	2468	14.36
102	PEDDAPALLI	EBCs	77	0.45
103	PEDDAPALLI	Minorities	333	1.92
104	PEDDAPALLI	SCs	749	4.46
105	PEDDAPALLI	STs	59	0.33
106	RAJANNA SIRCILLA	BCs	2112	12.19
107	RAJANNA SIRCILLA	EBCs	154	0.92
108	RAJANNA SIRCILLA	Minorities	151	0.86
109	RAJANNA SIRCILLA	SCs	613	3.56
110	RAJANNA SIRCILLA	STs	149	0.88
111	RANGA REDDY	BCs	4142	24.54
112	RANGA REDDY	EBCs	192	1.17
113	RANGA REDDY	Minorities	9224	49
114	RANGA REDDY	SCs	6086	32.84
115	RANGA REDDY	STs	2175	11.77

116	SANGAREDDY	BCs	3823	22.94
117	SANGAREDDY	EBCs	303	1.89
118	SANGAREDDY	Minorities	2158	12.91
119	SANGAREDDY	SCs	1720	10.75
120	SANGAREDDY	STs	784	5.01
121	SIDDIPET	BCs	3835	22.65
122	SIDDIPET	EBCs	440	2.69
123	SIDDIPET	Minorities	494	2.92
124	SIDDIPET	SCs	1265	7.8
125	SIDDIPET	STs	184	1.14
126	SURYAPET	BCs	2817	16.84
127	SURYAPET	EBCs	147	0.87
128	SURYAPET	Minorities	336	1.98
129	SURYAPET	SCs	1245	7.62
130	SURYAPET	STs	803	5.09
131	VIKARABAD	BCs	2352	13.74
132	VIKARABAD	EBCs	140	0.83
133	VIKARABAD	Minorities	1108	6.42
134	VIKARABAD	SCs	1021	6.24
135	VIKARABAD	STs	718	4.3
136	WANAPARTHY	BCs	1568	9.53
137	WANAPARTHY	EBCs	46	0.29
138	WANAPARTHY	Minorities	312	1.84
139	WANAPARTHY	SCs	541	3.26
140	WANAPARTHY	STs	364	2.14
141	WARANGAL RURAL	BCs	2341	13.53
142	WARANGAL RURAL	EBCs	86	0.52
143	WARANGAL RURAL	Minorities	211	1.24
144	WARANGAL RURAL	SCs	795	4.74
145	WARANGAL RURAL	STs	666	3.78
146	WARANGAL URBAN	BCs	2687	15.41
147	WARANGAL URBAN	EBCs	114	0.68
148	WARANGAL URBAN	Minorities	2487	13.21
149	WARANGAL URBAN	SCs	6430	33.56
150	WARANGAL URBAN	STs	4307	22.08
151	YADADRI BHUVANAGIRI	BCs	2689	15.6
152	YADADRI BHUVANAGIRI	EBCs	109	0.68
153	YADADRI BHUVANAGIRI	Minorities	205	1.2
154	YADADRI BHUVANAGIRI	SCs	752	4.62
155	YADADRI BHUVANAGIRI	STs	201	1.17
	TOTAL		**292465**	**1642.02**

శ్రీమతి అజ్మీరా రేఖ :– అధ్యక్షా, మేనిఫెస్టో ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల ఆడపిల్లలకు పెళ్లి చేయలేని తల్లిదండ్రుల పరిస్థితిని గమనించి కళ్యాణలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. వాస్తవంగా కళ్యాణలక్ష్మి పథకం వల్ల ప్రజలు సంతోషంగానే ఉన్నారు కానీ, కొన్ని చోట్ల కళ్యాణలక్ష్మి చెక్కులు ఆలస్యం కావడం జరుగుతున్నది. ఈ పథకం క్రింద మనం అందిస్తున్న మొత్తాన్ని పెంచే విధంగా ఉంటే బాగుంటుంది. పేదరికంలో ఉన్న తల్లిదండ్రులకు ఇంకా ఎక్కువ మొత్తం డబ్బులు అందిస్తే బాగుంటుంది, కాబట్టి ఆలస్యం కాకుండా ఈచెక్కులు కళ్యాణం రోజునే అందిస్తే బాగుంటుందని మీ ద్వారా నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

తీసుకెళ్లి ఇస్తున్నప్పుడు వారి ముఖాల్లో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉన్నది. ఈ స్కీమ్ ప్రభుత్వానికి చాలా మంచి పేరు తెచ్చిపెట్టింది.

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కులను ఈ నెలలో బడ్జెట్ రిలీజ్ చేసినప్పటికి బి.సి. వర్గాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులకు ఈ నెలలో బడ్జెట్ రిలీజ్ చేయలేదు. తక్షణమే బి.సి.లకు సంబంధించిన చెక్కులను రిలీజ్ చేసి బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాము. అదేవిధంగా 18 సంవత్సరాలు పూరైన ప్రతి ఆడబిడ్డకు ఆధార్ కార్డులోనే కాకుండా మరే ఇతర ఐడి ప్రూఫ్ ఉన్నా దానిని అనుమతించాలని కోరుతున్నాను. కొన్ని చోట్ల ఇండ్లలో సెకండ్‌హ్యాండ్ ఏసీలు పెట్టుకుంటున్నారు ఏసీ, ఫ్రిజ్, కూలర్లు ఉన్నాయని వారికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ సహాయాన్ని అందించకూడదని ప్రభుత్వం రూపొందించలేదు. వారికి వారే రూపొందించుకున్నారు. ఈ సహాయం వీఆర్వో, ఎమ్మార్వోల ద్వారా అందజేయబడుతోంది. కాబట్టి, ఈ విధంగా జరగకుండా ప్రభుత్వం వారిని జనరస్‌గా ఉండే విధంగా చూడాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను. తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని రూ.1,00,116కు పెంచినందుకు తెలంగాణ రాష్ట్రప్రజలు సంతోషిస్తున్నారని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

10.30 ఉ. శ్రీమతి బి. శోభ (చొప్పదండి):- ధన్యవాదాలు అధ్యక్షా. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పేద ప్రజలందరూ చల్లగా ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావిస్తున్నారు. చొప్పదండినియోజకవర్గం విషయానికివస్తే, ముస్లిమ్ కుటుంబాలలో కొందరు చదువుకోని వారున్నారు. వాళ్లకు స్టడీ సర్టిఫికేట్లు ఉండడంలేదు. దాని వల్ల యంఆర్ఓ ఆఫీసులలో వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాంటి ఇబ్బందులు లేకుండా, 18 సంవత్సరాలు నిండిన వారికి సర్టిఫికేట్లు ఇప్పించే విధంగా యంఆర్ఓలకు, కలెక్టర్లకు ఆదేశాలిప్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కళ్యాణ లక్ష్మి, షాదీముబారఖ్ పథకాలు అమలులోకి వచ్చినప్పటి నుండీ తెలంగాణ రాష్ట్రంలో మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్లు చెయ్యాలంటేనే భయపడుతున్నారు. 18 సంవత్సరాలు నిండితేనే పెళ్లిళ్లు చెయ్యాలని అందరూ అనుకుంటున్నారు. చాలా మంది చెక్కుల విషయం గురించి చెప్పారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కులు ఆరేడు నెలల తరువాత వస్తున్నాయి. కొన్ని పేద కుటుంబాల వారు చెక్కులు వస్తాయి అనే ధీమాతో ఆడపిల్లలల పెళ్లిళ్లలకు లక్షా, రెండు లక్షల రూపాయలు అప్పు చేస్తున్నారు. చెక్కులు వస్తే అప్పు తీర్చవచ్చని అనుకుంటున్నారు. కాబట్టి జాప్యం జరగకుండా, పెళ్లి జరిగిన నెలా,

جناب جعفر حسین (Janab Jaffar Hussain): میڈم ڈپٹی اسپیکر صاحبہ! میں شادی مبارک اسکیم کے سلسلہ میں سب سے پہلے حکومت کو مبارک باد دیتا ہوں۔ یہ اسکیم مجلس اتحاد المسلمین کی کوشش سے آئی ہے۔ پہلے ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب کے دور میں اجتماعی شادیوں کا انتظام ہو رہا تھا جس سے کافی لوگوں کو مدد ملتی ہو رہی تھی۔ اکبر الدین اویسی صاحب کی نمائندگی پر یہ شادی مبارک اسکیم سب سے پہلے 51,000 روپئے سے شروع ہوئی، اور گزشتہ بجٹ کے اندر 75,116 روپئے فی کس امداد سے کافی لوگوں کو فائدہ ہو رہا ہے۔ یہ بہت خوشی کی بات ہے۔ مگر اس کے اندر جو main problem آ رہا ہے وہ یہ ہے کہ شادی ہونے کے کئی دنوں بعد بھی کئی چار مہینے، چھ مہینے، آٹھ آٹھ مہینے تک بھی چیکس نہیں مل رہے ہیں۔ جو غریب ہیں، ان کے پاس پیسوں کی تنگ رہتی ہے۔ شادی مبارک اسکیم میں delay ہونے کی وجہ سے غریب لوگ سود سے قرض لے رہے ہیں۔ جب اس اسکیم کے پیسے آ رہے ہیں تو اس کی بڑی رقم سود میں چلی جاتی ہے۔ ایک اور چیز یہ ہو رہی ہے کہ ہمارے پاس کچھ human error بھی ہو رہا ہے جس کی وجہ سے چیکس کے اوپر نام غلط آ رہا ہے۔ چیک لینے کے بعد اسے correction کے لئے بھیج رہے ہیں تو اس کو صحیح کرنے کے لئے تین چار مہینے لگائے جا رہے ہیں۔ اس کا مطلب یہ ہے کہ شادی مبارک اسکیم تو اچھی ہے، لیکن Department میں proper co-ordination نہ ہونے کی وجہ سے اس اسکیم میں delay ہو رہا ہے۔ تو میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ جب سے شادی مبارک اسکیم کا آغاز ہوا ہے ایک دیڑھ آباد میں میں ہزار سے زائد قلیل لڑکیوں کو اس سے فائدہ ہوا ہے جو خوش آئند بات ہے۔ جب سے یہ شادی مبارک اسکیم آئی ہے، میں نہیں سمجھتا کہ اس سے صرف چھبیس ہزار غریب لڑکیوں کی شادیاں ہوئی ہیں، مگر اس میں خرابی یہ ہو رہی ہے کہ جو enquiry کے لئے جاتے ہیں وہ کچھ غلط enquiry بھی کر رہے ہیں۔ مثال کے طور پر کوئی غریب اگر ایک جھونپڑی نما گھر میں رہتا ہے تو اس کو یہ کہا جا رہا ہے کہ یہ تمہارا ذاتی گھر ہے، ہم تو نہیں دیں گے۔ تو آپ پہلے جا کر اس کی حالت دیکھئے۔ انکوائری کرنے والے کچھ ایسے لوگ بھی جمع ہو گئے ہیں جو چھوٹے موٹے غریب لوگوں سے پیسے طلب کر رہے ہیں، پیسے نہ دینے کی صورت میں ان کی بھی فائل reject کر دی جاری ہے۔ تو ہم حکومت سے اس اسکیم کے بارے میں خاص طور سے کہتے ہیں کہ اس میں شفافیت لائی جائے اور جلد سے جلد چیک دینے کی کوشش کی جائے، اور اگر حکومت شادی سے پہلے یہ چیک دے دیتی ہے تو بہت اچھا ہوگا۔ اور آخر میں میں کہوں گا کہ گزشتہ مرتبہ ایم صاحب نے کہا تھا کہ اگر کسی کے ووٹر آئی ڈی کارڈ میں اس کی عمر 18 سال ہے تو وہ ووٹ ڈال کر ہم کو اسمبلی بھیجتا ہے۔ انہوں نے یہ تجویز دیا تھا کہ اگر شادی مبارک کے لئے کسی غریب کے پاس کوئی documentation نہیں ہے تو ووٹر آئی ڈی کارڈ دیکھ کر اس کو قبول کیا جائے گا، مگر آج بھی کئی منڈلس کے اندر کئی تحصیلدار اس کو accept نہیں کر رہے ہیں، اس کو accept کروانا بہت ضروری ہے۔ بہت بہت شکریہ میڈم۔

శ్రీ వువ్వాడ అజయ్ కుమార్ (ఖమ్మం):- అధ్యక్షా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పథకం ద్వారా ఖమ్మం నియోజకవర్గంలో దాదాపు 1500 వంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గత ఏప్రిల్ నుంచి రూ.75,116 తీసుకున్న కార్యక్రమం ద్వారా దాదాపు 350 మందికి ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేయడం జరిగింది. ఈ పథకం వల్ల పేదవారి ఇళ్లలో జరిగే ఆడపిల్ల పెళ్లికి ఆర్థికంగా సహాయపడే ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వమని యావత్తు మహిళా లోకం నినదిస్తున్నది. ఈ కార్యక్రమం చాలా ప్రతిష్టాత్మకమైనది. కానీ, గౌరవ సభ్యులు చెప్పినట్టు చిన్న చిన్న అవకతవకలు ఉన్నాయి. చెక్కులను వారి ఇంటికి

రెండు నెలల లోపు చెక్కులను ఇప్పించే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ రావు (ఉప్పల్):- అధ్యక్షా, కల్యాణ లక్ష్మి పథకం నిజంగా పేద ప్రజల పాలిట వరం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు, అగ్రకులాలలో ఉన్నటువంటి పేద మహిళలు ఈ పథకాన్ని నద్వినియోగం చేసుకుంటున్నారు. వివాహం కాగానే, దానికి సంబంధించిన ఆధారపత్రాలను సమర్పించి ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసిన తరువాత నిరీక్షణ చేస్తున్నటువంటి విషయం గురించి ఇప్పటికే చాలా మంది సభ్యులు తెలియజేశారు. దీనిని ఇంకా కొంత సరళతరం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది అప్పులు చేసి ఇళ్లు కట్టుకుంటారు. ఎంక్వైరీ సమయంలో మీకు సొంత ఇళ్లు ఉన్నాయని చెప్పి కల్యాణ లక్ష్మి పథకం నుండి కొంతమందిని తొలగిస్తున్నారు. ఆ రకంగా కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కొన్ని చెక్కులు వచ్చిన తరువాత పేర్లలో తప్పిదాలున్నాయని మళ్లీ సవరించి పంపించేసరికి ఆరు నెలలు పడుతుంది. మామూలుగా చెక్కులు పంపిణీ చేయడానికి ఆరు నెలలు పడుతుంది, కరెక్షన్ అయిన తరువాత మరొక ఆరు నెలలు పడుతుంది. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు సభలో, వివాహ వేదిక వద్దకే ఈ చెక్కులను పంపిణీ చేసే విధంగా ప్రయత్నిస్తామని చెప్పిన మాటను ఒకసారి గుర్తుచేస్తున్నాను. ప్రభుత్వం ఆ ప్రకారం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. అదే విధంగా ఆ డబ్బును లక్ష రూపాయలకు పెంచే అవకాశం ఉందని వార్తలలో చూశాము. ఆ విధంగా లక్ష రూపాయలకు పెంచాలని నేను ఆశిస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలు, ఓబీసీలకు సంబంధించి జిల్లాల వారీగా కేటాయింపులు జరుగుతున్నాయి. మా దగ్గర గిరిజనులు, మైనారిటీల విషయానికి వచ్చేసరికి చాలా జాప్యం జరుగుతోంది. ఆ విధంగా కాకుండా కల్యాణ లక్ష్మి పథకానికి ప్రత్యేక బడ్జెట్‌ను ఏర్పాటు చేసి, జాప్యాలను అధిగమించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు రేఖా నాయక్ గారు కల్యాణ లక్ష్మి పథకానికి సంబంధించిన చెక్కులను పెళ్లి రోజే ఇస్తే బాగుంటుందని కోరడం జరిగింది. జాఫర్ హుస్సేన్ గారు, షాదీ ముబారక్ చెక్కులు నకాలంలో రావడం లేదన్నారు. అదే విధంగా మరికొన్ని సూచనలిచ్చారు. స్పెసిఫిక్ కేసులు ఏమైనా ఉంటే, మా దృష్టికి తీసుకొస్తే తప్పకుండా చేస్తాము. గతంలో పెళ్లి కంటే ముందు లేదంటే పెళ్లి రోజే చెక్కులు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిన్న అంటే 13.03.2018 నాడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పెళ్లి సర్టిఫికేట్ లేకుండానే, పెళ్లి కంటే ముందు, పెళ్లి రోజే చెక్కులు ఇచ్చే విధంగా, ఉత్తర్వులు జారీచేశాము. జాఫర్ హుస్సేన్ గారు అడిగినట్లు పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల రూపాయలు ఆదాయం కలిగిన వారికి ఈ పథకం వర్తిస్తుందని ఆదేశాలున్నాయి. సొంత ఇళ్లలో ఉన్నవారికి, వాహనాలు ఉన్న వారికి ఇవ్వడం లేదన్నారు. అటువంటి కేసులు స్పెసిఫిక్‌గా ఉంటే మా దృష్టికి తీసుకురండి. అజయ్‌కుమార్ గారు కూడా మాట్లాడారు. ఖమ్మం hÌêÏZ 18,428 మందికి కల్యాణ లక్ష్మి పథకం కింద చెక్కులు పంపిణీ చేశాము. వారి నియోజకవర్గానికి సంబంధించి బడ్జెట్ గురించి చెప్పారు. బీసీలకు సంబంధించి బడ్జెట్ రిలీజ్ చేయడం జరిగింది. కేవలం నాలుగు జిల్లాలలో మాత్రమే ఈ పథకానికి సంబంధించి బడ్జెట్ తక్కువగా ఉంది. అది కూడా వెంటనే విడుదల చేస్తామని తెలియజేస్తున్నాను. శోభ గారు కూడా కొన్ని విషయాలు చెప్పారు. ఈ పథకానికి సంబంధించి మీ-సేవ కేంద్రంలో అప్లై చేసుకునేటప్పుడు గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలనే నిబంధన ఉండేది. ఆ నిబంధనను ఇప్పుడు తొలగించడం జరిగింది. చదువుకోని వారు ఓటర్ ఐడెంటీ కార్డు, తెల్ల రేషన్ కార్డు వంటి ప్రూఫ్స్‌ను జతచేసినట్లయితే, వారికి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు, ప్రత్యేకంగా, పేద బిడ్డల పెళ్లిల కోసం, కులాలు, మతాలకు అతీతంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఈ పథకాన్ని వర్తింపచేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంలో అధికారులు చిన్న పొరపాట్లు చేసినట్లయితే ఎంఎల్ఏలు స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకురావాలి. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అదే విధంగా ప్రభాకర్ రావు గారు కూడా కొన్ని విషయాలు అడిగారు. ఆరు నెలలైనా, సంవత్సరం అయినా చెక్కులు రావడం లేదని అన్నారు. మొదట ఆ విధమైన ఇబ్బందులు ఉండేవి. ఆ విధంగా మూడు లక్షల పది వేల అప్లికేషన్స్ వస్తే రెండు లక్షల తొంభై రెండు వేల మంది అప్లికేషన్స్‌ను క్లియర్ చేశాము.

10.40 ఉ. అంటే మా దగ్గర పెండింగు ఉన్నవి కేవలం 20వేలు. ఎక్కడైనా 6 నెలల నుంచి లేదంటే సంవత్సరం నుంచి మీ నియోజకవర్గంలో పెండింగు ఉంటే దయచేసి మా దృష్టికి తీసుకొచ్చినట్లైతే సంబంధిత అధికారిని ఎంక్వైరీ చేసి తప్పు సరిదిద్దుకొని పేద బిడ్డల పెళ్లిళ్లకు వారి పెళ్లిరోజే చెక్కును అందజేసే విధంగా చర్యలు తీసుకొని పేదవారిని ఆదుకున్నవారమవుతామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులపైన సంబంధిత ఎమ్మెల్యేలు సంతకం పెట్టినప్పటికీ ఆన్‌లైన్‌లో సంతకం పెట్టనట్లుగా చూపిస్తున్నందున ఆ లబ్ధిదారులు మరలా మా దగ్గరికొచ్చి మేం సంతకాలు పెట్టనందుకే చెక్కులు రావడం ఆలస్యమవుతున్నదని అంటున్నారు. రెండవది

ఓ.సిలకు సంబంధించి మా ఖమ్మం జిల్లాలలోని కొన్ని మండలాలలో ఎవరైతే ఎకానామిక్లీ బ్యాక్వర్డ్ ఉన్నారో వారికి సర్టిఫికేట్లు ఇస్తున్నప్పటికీ దానికినంబంధించి ఒకస్పష్టత లేదు. కొన్ని మండలాలల్లో ఆర్డీఓలు ఇస్తున్నారు కానీ కొన్ని మండలాలల్లో ఇవ్వడం లేదు. కాబట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గారికి తగు ఆదేశాలివ్వాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జోగు రామన్న:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకట వీరయ్య గారు స్పెసిఫిక్గా చెప్పారు. కాబట్టి తప్పనిసరిగా ఆ జిల్లా కలెక్టర్కు ఆదేశాలివ్వడం జరుగుతుంది.

హైదరాబాదు నగరంలో నీటి సరఫరా మెరుగుదల

ప్రశ్న నెం.15 (3134)

సర్వశ్రీ కె.పి. వివేకానంద (కుత్బుల్లాపూర్), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి):- గౌరవనీయులైన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు నగరంలో నీటి సరఫరాను మెరుగుపర్చడానికి చేపట్టిన చర్యలేమిటి;

(ఆ) ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ఉద్దేశం కోసం ఖర్చు చేసిన నిధుల పరిమాణం ఎంత?

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) ప్రస్తుతం హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి మొత్తం సర్వీసు ప్రాంతంలో 430 ఎంజిడి పరిమాణాన్ని సరఫరా చేయడమవుతున్నది. ప్రధాన నగరంతో సమానంగా నీటి సరఫరాను మెరుగుపర్చడానికి, జిహెచ్ఎంసి శివారు మునిసిపలు సర్కిళ్లకోసం నీటి సరఫరా నెట్వర్క్ మెరుగుదల ప్రాజెక్టులను చేపట్టి, పూర్తి చేయడమవుతున్నది. మిషన్ భగీరథ క్రింద త్రాగునీటి కోసం ప్రభుత్వ విజన్ను సాకారం చేయడానికి జిహెచ్ఎంసి ప్రాంతం వెలుపల, ఒఆర్ఆర్ పరిధులలోపు నెలకొని ఉన్న 190 గ్రామాలకు/ఆవాసాలకు నీటి సరఫరా నెట్వర్క్ ప్రాజెక్టును కూడా చేపట్టడమవుతుంది. ఇది పురోగతిలో ఉంది.

(ఆ) రూ.1700 కోట్ల హడ్కో రుణంతో, రాష్ట్రప్రభుత్వ బడ్జెటు మద్ధతు ద్వారా మిగిలిన రూ200 కోట్లతో అంటే మొత్తం రూ.1900 కోట్ల వ్యయంతో 1900 కిమీల పొడవు గల 56 నిల్వ రిజర్వాయర్లు, ఇన్లెట్ ఫీడర్ మెయిన్లను వేయడం, అవుట్లెట్స్, పంపిణీ నెట్వర్క్ నిర్మాణాలు చేరివున్న శివారు మునిసిపలు సర్కిళ్లలో త్రాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. అదే విధంగా ఒఆర్ఆర్లోని 190 గ్రామాలు/జనావాసాల కోసం వార్షిక ఒప్పంద విధానం క్రింద దాదాపు 2100 కి.మీ కోసం 180 నిల్వ రిజర్వాయర్లు, ఇన్లెట్, అవుట్లెట్స్ను వేయడం, పంపిణీ నెట్వర్క్ ఉద్ధేశిత నిర్మాణ ప్రాజెక్టును చేపట్టడమయింది.

(ఇ) జిహెచ్ఎంసి శివారు సర్కిళ్లలో నీటి సరఫరా ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు అయిన వ్యయం రూ.987 కోట్లుగా ఉంది. ఒఆర్ఆర్ లోపు 190 గ్రామాల కోసం ప్రాజెక్టును వార్షిక కాంట్రాక్టు విధానం క్రింద చేపట్టడమయింది. ప్రాజెక్టు ముందస్తు పెట్టుబడిని బిడ్డరు భరిస్తారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత 7 సంవత్సరాల కాలంలో ఆ మొత్తాలను చెల్లించడమవుతుంది. కావున, నేటి వరకు ప్రాజెక్టుపై ఎటువంటి వ్యయం లేదు.

శ్రీ కె.పి. వివేకానంద:- అధ్యక్షా, మిషన్ భగీరథ కింద జిహెచ్ఎంసి పరిధిలో ఉండే అన్ని అవుటర్ సర్కిళ్లకు సుమారు 56 రిజర్వాయర్లతో ఒకటేసారి కార్యక్రమం చేపట్టడమంటే మామూలు విషయం కాదు. ఇది న భూతో నా భవిష్యత్. నేనొక ఎమ్మెల్యేగా పనిచేస్తున్నందుకు నాకు చాలా తృప్తి కల్గించడంతోబాటు మంచి మార్కులు ఇచ్చేదిగా నేను భావిస్తున్నాను. ఇప్పటికే మా ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 6 రిజర్వాయర్లకు గాను ఒకటి ఇప్పటికే పూర్తయి మిషన్ కూడా అయిపోయింది. ఇంకొక నాలుగు తుది దశకు చేరుకోగా ఇంకొకటి రెండు మాసాలలో పూర్తి చేస్తామని అధికారులు చెప్పారు. 400 కిలో మీటర్ల పైప్లైన్ ఇప్పటికే పూర్తి చేసుకున్నప్పటికీ నా నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, నూరారం వంటి ప్రాంతాలలో ఉండే గుట్టల్లో అప్పడు చాలామంది ముప్పై సంవత్సరాల కిందట గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. రాక్ కట్ చేయడానికి సెపరేట్ టీమ్స్ను ఏర్పాటు చేసినట్లైతే ఆ పనులు కూడా త్వరగా పూర్తి చేసుకోగల్గుతాము. ఇప్పటికి 90 శాతం పనులు పూర్తయ్యాయి. అక్కడక్కడ మెయిన్, మెయిన్ జంక్షన్లకు పెద్ద, పెద్ద రాళ్లు అడ్డు తగలడం వలన తప్పడానికి ఇబ్బందిగా మారి అక్కడక్కడ పనులు ఆగిపోయాయి. కాబట్టి నేను మంత్రిగారిని కోరేదేమిటంటే రాక్ కట్ చేయడానికి సెపరేట్ టీమ్స్ను ఏర్పాటు చేసినట్లైతే మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తవుతాయి. మా దగ్గర పైప్లైన్స్ పనులన్నీ పూర్తవుతున్నాయి. అన్సర్వ్డ్ ఏరియాలలో చాలా ఫాస్ట్గా పనులు పూర్తయ్యాయి. స్లమ్ ఏరియాలలో ఒక్కరూపాయి కనెక్షన్ల కింద ఇప్పటికే చాలావరకు కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. అయితే కొన్ని అన్సర్వ్డ్ ఏరియాలలో పనులు ఆలస్యం కావడం వలన సి.సి రోడ్లు మహానగరం కార్యక్రమంలో మంజూరైనప్పటికీ వాటర్వర్క్ క్లియరెన్స్ ఇస్తే గానీ సి.సి రోడ్లు వేయమని జిహెచ్ఎంసి చెబుతున్నది. కాబట్టి అన్సర్వ్డ్ ఏరియాలలో కొత్త కనెక్షన్లనిస్తూ, సర్వ్డ్ ఏరియాలలో గతంలో వేసిన ప్లాస్టిక్ పైపులను మార్చేసి కొత్త పైపులను

వేస్తున్నారు. అందువల్ల ఈ ఛేంజ్ ఆఫ్ కనెక్షన్స్ వల్ల కూడా కొంత ఆలస్యమవుతున్నది. ప్రాజెక్టు వారు పనులు స్పీడ్‌గా చేస్తున్నప్పటికీ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వారు టెండర్ ప్రాసెస్ పెట్టినందుకు పనులలో జాప్యం జరుగుతున్నది.

సూరారం ప్రాంతంలోని అపురూప కాలనీవాసులు బల్క్‌గా సప్లై తీసుకున్నారు. ఇప్పుడు వాళ్లకు ఇండివిజువల్‌గా కనెక్షన్స్ ఇస్తే వారికి ఎంత బిల్ వస్తే అంత వారే చెల్లించుకుంటామని చెబుతున్నారు. ఇంకొక జటిలమైన సమస్య ఏమిటంటే రాజీవ్ గృహకల్పను ఎలాంటి ఆలోచన లేకుండా ఇష్టమొచ్చినట్లుగా ఇండ్ల నిర్మాణాలు చేశారు. ఈ రాజీవ్ గృహకల్పకు సంబంధించిన ఒక్కొక్క సముదాయంలో 2వేల ఇండ్లు ఉన్నందున ఇలాంటి దగ్గర బిల్లు చెల్లింపుల విషయంలో ఇబ్బందులు తలెత్తడమే కాకుండా మెయింటెనెన్స్ కూడా ఇబ్బంది అవుతున్నది. రాజీవ్ గృహకల్ప సముదాయాలలో విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కనెక్షన్‌లు కట్ చేస్తున్నారు. వాటర్ వర్క్స్ వారేమో వారికి సంబంధం లేదు బిల్స్ చెల్లిస్తేనే కడతామని వారు చెబుతున్నారు. జిహెచ్ఎంసి వారేమో వారికి సంబంధం లేదని చెబుతున్నారు. ఈ రాజీవ్ గృహకల్ప సముదాయాలు నా నియోజకవర్గంలో నాలుగుచోట్ల ఉన్నాయి. కాబట్టి ఈ సమస్య గురించి గౌరవ మంత్రిగారు దృష్టి సారించాలని కోరుతున్నాను. ఎందుకంటే మూడు శాఖలు గౌరవ మంత్రి కేటీఆర్ గారి దగ్గర ఉన్నాయి.

ఓఆర్ఆర్ లోపల అన్ని గ్రామాలకు చాలా వేగంగా పనులు జరుగుతున్నందుకు అక్కడి ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. నిజాంపేటలోని డిసిడబ్ల్యూ కింద అక్కడి వాస్తవ్యులు 25వేల కుటుంబాలు కలిసి కాంట్రిబ్యూషన్ చేసుకొని డిపాజిట్ కాంట్రిబ్యూషన్ వర్క్స్ కింద చేస్తున్నారు. కాబట్టి దానికి మొదటి ప్రాధాన్యతనిచ్చి త్వరగా పూర్తి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రింగ్‌రోడ్డు బయట కూడా కొన్ని గ్రామాలు ఉంటే అక్కడ పనులు పూర్తయ్యాయి. కాబట్టి మిషన్ భగీరథ ద్వారా సిద్ధిపేట నియోజకవర్గ ప్రజలు ఇప్పటికి ఏ రకంగా కేసీఆర్ గారిని గుర్తు చేసుకుంటారో అదే మాదిరిగా జీవిత కాలం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, మంత్రి కేటీఆర్ గారు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గారిని గుర్తు చేసుకునే విధంగా పనులు పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): میڈم ڈپٹی اسپیکر صاحبہ! آج خاص طور پر حیدرآباد میں پانی کے تعلق سے جو سوال رکھا گیا ہے، یہ بہت اچھی بات ہے کہ شہر کے اطراف واکناف زائد از ۲۰ دیہات villages کو پانی دینے کی بات کی جارہی ہے۔ مگر پرانا شہر حیدرآباد کے کئی علاقوں میں، مجھے بولتے ہوئے بہت افسوس ہوتا ہے، جیسا کہ حلقہ اسمبلی بہادرپورہ میں تیگل کنٹہ، ہوٹے پلی، جہاں نما، اور کئی ایسے علاقوں میں ہر دن دن کے وقفہ سے پانی آتا ہے، alternate day بھی نہیں، دن میں ایک مرتبہ پانی آتا بھی ہے تو آلودہ آتا ہے۔ اس کے لئے ہمارے حیدرآباد ایم پی صلاح الدین اویسی صاحب اور مقامی ایم ایل اے کی جانب سے کئی بار نمائندگی کی گئی، اس کے باوجود problem ابھی تک solve نہیں ہوا ہے۔ اسی طرح آنے والے summer کے دوران شہر حیدرآباد میں پانی کے ٹینکرس اور power borewells کی سخت ضرورت ہوگی۔ کئی ایسے علاقے ہیں جہاں پر واٹر لائن بھی نہیں ڈالی جاسکتی۔ وہاں پر پانی کے ٹینکرس کو بھیجنے کی ضرورت ہے۔ میرے کاروان علاقہ میں دیکھئے، گولکنڈہ میں کئی ایسی بستیاں، سلم علاقے اور کئی ایسے کالونیز ہیں جہاں ڈیوژنس سے pollution کی شکایت ہے۔ ہمارے مقامی عہدیداروں کے علم میں لانے کے باوجود اس کا ازالہ نہیں کیا گیا۔ میرے حلقہ اسمبلی میں پچھلے دو تین سال پہلے feeder lines بچھائے گئے، اسی طرح شہر حیدرآباد کے کئی constituencies میں اس قسم کی lines کو بچھایا گیا مگر ان کو شروع نہیں کیا گیا۔ feeder lines شروع ہونے سے کئی ہزار کنکشنس کو پلائی دی جاسکتی ہے۔ اسی طرح سے میرے حلقہ کاروان میں نظام کے دور کا ایک sump ہے، اس کے لئے میں نے ماضی میں ہمارے ایم ڈی، واٹر ورکس اور منسٹر صاحب کو بھی لیٹر دیا تھا مگر اس پر بھی ایکشن نہیں لیا گیا۔ آج بیرسرف نانپلی میں بلکہ پورے شہر حیدرآباد میں کئی ایسے gaps ہیں، بڑے بڑے feeder lines کے gaps کو ملانے سے ہزاروں کنکشنس دئے جاسکتے ہیں، اور پانی کا جو low pressure ہے اور pollution کی جو شکایت ہے ان کو دور بھی کیا جاسکتا ہے۔ اسی طرح نہ صرف کاروان بلکہ شہر حیدرآباد میں sewerage lines کی سخت ضرورت ہے۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں۔ شکریہ۔ خدا حافظ۔

10.50 ఉ. శ్రీ టి. ప్రకాశ్ గౌడ్:– అధ్యక్షా, నా నియోజకవర్గ ప్రజల ద్వారా ముఖ్యమంత్రి గారికి మరియు మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గ్రేటర్ హైదరాబాదులోని ప్రతి గ్రామంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రస్తుతం పనులు జరిగి నీళ్లకు ఇబ్బంది లేనందున ప్రజలు సంతోషిస్తున్నారు. మంచిర్యాల, మణికొండ గ్రామాల్లో మంచినీటి సమస్య గురించి వాటర్‌బోర్డు ఎమ్.డి. గారికి తెలియజేసిన వెంటనే శాంక్షన్ చేయడం జరిగింది. గతంలో వేసవి కాలం వచ్చిందంటే ప్రజలు కుండలు పట్టుకుని బయట నీళ్ల కోసం వేచి చూసేవాళ్లు. కానీ, ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత, ముఖ్యమంత్రి గారు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నందు వల్ల ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. మాప్రాంతంలో గండిపేట, హిమాయత్‌సాగర్ చెరువులు ఉన్నాయి. ఈనాడు ఆ చెరువుల్లోని ఒక చుక్క నీటిని తీయకుండా ప్రజలకు కృష్ణా నీళ్లు త్రాగించినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందించాల్సిన అవసరం ఉంది. గతంలో కరెంటు పోయినప్పుడు, మోటార్‌లు కాలిపోయిన సందర్భంలో కండెనలు పట్టుకుని వేచి చూసే వాళ్లము. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు అలాంటి పరిస్థితులు వచ్చిన సందర్భాలు లేవు. కావున, ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంకా మిగిలిపోయిన చిన్న చిన్న పనులను పూర్తి చేసినట్లైతే మేము ఎమ్మెల్యేలుగా ప్రజల కోసం పని చేసిన వారమౌతామని, ప్రజలకు ఇచ్చిన మాటను, నిలబెట్టుకున్న వారమౌతామని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ అరికెపూడి గాంధీ:– అధ్యక్షా, "మిషన్ భగరీథ" కార్యక్రమం దేశంలోనే చరిత్ర సృష్టించింది. మా ముఖ్యమంత్రి గారు, మా ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రతి కాలనీలో వేసవి కాలంలో ప్రజలు కుండలు పట్టుకుని నీటి కోసం ప్రదర్శనలు చేసేవారు. మా ముఖ్యమంత్రి, మా మంత్రి గారి చొరవతో గొప్ప విజన్‌తో ముందుకు పోతూ ఎన్నడూ ఊహించని విధంగా

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనే 18 రిజర్వాయర్స్‌ని నిర్మాణం చేసి, 400 కిలోమీటర్లమేరకు పైప్‌లైన్‌లు వేశాము. ఇప్పుడు 86 కిలోమీటర్ల పైప్‌లైన్స్‌ని వేస్తున్నాము. 30 సంవత్సరాల క్రితం 150 కిలోమీటర్ల మేరకు వేసిన సిమెంట్, పి.వి.సి. పైపుల ద్వారా కలుషిత నీళ్లు త్రాగుతున్నందున వాటిని మార్చాలని మంత్రి గారికి, జల మండలి ఎమ్.డి. గారికి కూడా వినతి పత్రాన్ని అందజేశాము. ఆ 150 కిలోమీటర్లలో కొంతమేరకు నో నెట్‌వర్క్ ఏరియాలో, కొంత పైపులైన్లు మార్చాల్సి ఉన్నది. మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ 150 కిలోమీటర్ల పైప్‌లైన్స్‌ని శాంక్షన్ చేయాలని కోరుతున్నాము. మేము, మా ప్రజలందరూ ఆత్మసంతృప్తిగా నీళ్లు త్రాగే కార్యక్రమానికి నాంది పలికాము. ఇప్పటికే నాలుగు రిజర్వాయర్‌లని ప్రారంభించుకున్నాము. 10 రిజర్వాయర్‌లకు సంబంధించిన పనులను పూర్తి చేసి, రంగులు వేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాము. మూడు రిజర్వాయర్ మార్చి నెలాఖరు నాటికి పూర్తిగా అందించబోతున్నాము. ఈ 150 కిలోమీటర్ల పైప్‌లైన్‌లను వేసే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రామచంద్రా రెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, గోదావరి, కృష్ణా, గండిపేట్, హిమాయత్ సాగర్ లలోని మంచి నీళ్లు హైదరాబాదు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉపయోగిస్తున్నాము. అంచెలంచెలుగా కృష్ణా ఫేజ్–1,2,3లు అందుబాటులోకి వచ్చిన తరువాత కావాల్సినంత నీళ్లను వాడుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ, హైదరాబాదులో ఇప్పటివరకూ మనము ఎన్ని రిజర్వాయర్స్‌ని కట్టాము. గ్రేటర్ హైదరాబాదులో ఉన్నటువంటి సివరేజీలో కొంత భాగం పనులను గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను, మిగతా భాగం సివరేజీ పనులను హైదరాబాదు వాటర్‌వర్క్స్ అండ్ సివరేజీ బోర్డువారు చూస్తున్నారు. ఈ విధంగా చేయడం ఎంతవరకు సమంజసం? అనభవజ్ఞులైన మంత్రి గారు ఈ బాధ్యతలను ఏదో ఒక శాఖకు అప్పజెప్పాలని కోరుతున్నాను. సివరేజీ గురించి మునిసిపల్ కార్పొరేషన్‌కు చెప్పడానికి అక్కడ చాలా ఇబ్బంది కలుగుతోంది. 10 టి.ఎమ్.సి.ల గోదావరి నీళ్లు హైదరాబాదుకు రావాలని మూడు వేల కోట్ల రూపాయలతో ప్లాన్ చేసినప్పటికీ హైదరాబాదుకు ఆ గోదావరి నీళ్లు ఎందుకు రావడం లేదు. జిల్లాలకు, గ్రామాలకు గోదావరి నీళ్లు ఇవ్వకూడదని నేను అనడం లేదు. హైదరాబాదుకు ఖచ్చితంగా గోదావరి నీళ్లు కావాలని చేపట్టిన పథకాల ద్వారా గోదావరి, మంజీరా నీళ్లు హైదరాబాదుకు రాకుండా మార్చారు. ఈరోజు బంజారాహిల్స్ డివిజన్‌లో శ్రీరామ్ నగర్ కాలనీ, వివిధ బస్తీలకు ఐదారు రోజులకు ఒక్కసారి త్రాగునీరు వస్తోంది. ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి, ప్రతి జిల్లాకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందాలి. హైదరాబాదుకు మంజీరా నీళ్లు అందించడం కోసమై ప్రపంచ బ్యాంకు లోను ఇచ్చినప్పటికీ, హైదరాబాదు త్రాగు నీటికై పెట్టిన ప్రావిజన్‌ని ఈనాడు ప్రభుత్వం తుంగలో తొక్కి మంజీరా నీళ్లు హైదరాబాద్‌కి తీసుకురావడం లేదు.

جناب احمد بن عبداللہ بلالہ (Janab Ahmed Bin Abdullah Balala): میڈم ڈپٹی اسپیکر! میں شکریہ ادا کرتا ہوں کہ آپ نے ایک اہم مسئلہ پر مجھے بات کرنے کا موقع دیا ہے۔ میں منسٹر صاحب کے notice میں یہ پوائنٹ لانا چاہتا ہوں کہ ابھی سے موسم گرما شروع ہو چکا ہے اور پانی کی تکلیف بھی شروع ہو چکی ہے۔ اس پر قابو پانے کے لئے موثر اقدامات کرنے کی ضرورت ہے۔ جس طریقہ سے آکبرالدین اویسی صاحب نے کل بھی اپنی تقریر میں کہا تھا کہ اس پر غور و خوض کے لئے ایک emergency meeting بلائی جانی چاہئے۔ اگر منسٹر صاحب کی صدارت میں وہ میٹنگ ہوگی تو میں سمجھتا ہوں کہ آنے والے دنوں میں جو تکالیف سے ہمیں دوچار ہونا پڑے گا ان شاءاللہ ہم ان پر قابو پانے کے اقدامات کر سکیں گے۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ بالسی کمیت ذخیرہ آب تو تیار ہو چکا ہے اور تقریب تنقیش بھی ہو جائے گا۔ پنچلی گوڑہ reservoir سے پانی کا جو inlet آرہا ہے، اس inlet سے اس کو connect کیا گیا ہے۔ ویشالی نگر سے ہم کو جو allocated water مل رہا ہے، وہ نا کافی ہو رہا ہے۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہ کہنا چاہوں گا کہ جتنا پانی بالسی کمیت کو جا رہا ہے، اتنی ہی مقدار میں پانی دیا جائے، وہ allocation ہونا ضروری ہے، ورنہ ایسا نہ ہو کہ ایک طرف پانی دینے کے لئے دوسری طرف کے لوگوں کو پیاسا رکھ دیا جائے۔ تو میں یہ چاہوں گا کہ وہ extra پانی دیا جائے۔ اور South Zone کے پرابلمس کے جو gap works ہیں، 900 کروڑ کی لاگت سے جو کام کئے گئے تھے، آج بھی بیشتر constituencies میں اس کے gap works کے کام ہونا باقی ہیں۔ ہم نے ایم ڈی صاحب سے بھی بات کی تھی تو ان کا کہنا یہ ہے کہ GHMC کو فنڈ deposit کرتا ہے، GHMC نے فنڈ deposit نہیں کیا۔ اگر GHMC فنڈ deposit کردے گا تو ہم 900 کروڑ روپئے لگا کر جو کام کئے ہیں، صرف پچاس تا سو کروڑ روپئے کے لئے وہ کام رکے ہوئے ہیں تو وہ پورے کے پورے کام استعمال میں نہیں آرہے ہیں۔ میں آپ سے یہ گزارش کرنا چاہوں گا کہ وہ فنڈ جلد ہی deposit کردیں تا کہ جو gap works باقی ہیں، ان کو ہم مکمل کر سکیں۔ میں ساتھ ہی ساتھ یہ بھی کہوں گا کہ unserved areas میں جہاں ٹینکرس سے پانی سربراہ کیا جاتا تھا، وہاں پر کئی جگہ water line، water line ڈالنے کے بعد وہاں پر ٹینکرس سے جو سپلائی ہوتی تھی، maximum areas میں ٹینکرس بند کردئے گئے۔ لیکن آنے والے دنوں میں موجودہ پانی کافی نہیں ہوگا، اس کے لئے ہم کو ایک موثر پلان بنانے کی ضرورت ہے۔ تو میں آپ سے یہی کہوں گا کہ آپ جلد سے جلد ایک میٹنگ بلائیں تا کہ آنے والے دنوں میں ہم کو جو تکالیف ہوں گی، ان کے لئے ہم اقدامات کر سکیں۔ شکریہ۔

11.00 ఉ. శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్–కంటోన్మెంట్):– అధ్యక్షా, హైదరాబాదు నగరంలోని, రెజిమెంటల్ బజార్, మారేడ్‌పల్లి ప్రాంతాలు కంటోన్‌మెంట్‌లో ఉండి జి.హెచ్.ఎమ్.సి కంట్రోల్‌లో ఉన్నాయి. కంటోన్‌మెంట్‌లోని కొన్ని ప్రాంతాల్లో నాలుగైదు రోజులకొకసారి నీటి సరఫరా చేయడం వలన చాలా ఇబ్బందిగా ఉంది. నగరంలో రోజూ నీటి సరఫరా జరుగుతున్న విధంగానే కంటోన్‌మెంట్ ఏరియాలో కూడా నీటి సరఫరా జరుగుతుందని మంత్రి గారు గతంలో హామీ ఇవ్వడం కూడా జరిగింది. కంటోన్‌మెంట్ ప్రాంతమంతా సిటీలోనే ఉంది. కాబట్టి, రోజు విడిచి రోజు అయినా నీటి సరఫరా చేస్తే బాగుంటుందని తమరిద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్):– అధ్యక్షా, 19వందల కోట్ల రూపాయలతో చేపట్టిన మిషన్ భగీరథ స్కీము దేశంలోనే ఆదర్శవంతమైంది అనడంలో ఎలాంటి వివాదం లేదు. ఈ స్కీముకి సంబంధించి రోడ్లు త్రవ్వుతున్నారు. కాని, ఆ గుంతలు పూడ్చకుండా

ఉంచుతున్నారు. వూడ్చిన రోడ్లకు బి.టి. రోడ్డు, సి.సి. రోడ్డు వేయడం లేదు. ఈ విధంగా రోడ్లు గుంతలుగా ఉండడం వలన, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. జల మండలి మరియు పురపాలక అధికారులతో సమావేశాలు జరిపినప్పుడు కాంట్రాక్టర్లు మేము చెప్పినట్లు వినడం లేదని వారు చెప్తున్నారు. రోడ్లను త్రవ్విన తరువాత వెంటనే పైపులు వేసి, పైపులు వేసిన వెంటనే మట్టిని వూడ్చడం, వూడ్చిన తరువాత నీరు చల్లడం వంటివి చేయాల్సిన అవసరం ఉంది. త్రవ్విన రోడ్లను వూడ్చకపోవడం వలన చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురై, ఆసుపత్రుల పాలౌతున్నారు, చాలా మంది చనిపోతున్నారు కూడా. కాబట్టి, ఈ విషయంలో మంత్రి గారు జోక్యం చేసుకుని సత్వరమే పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్:– అధ్యక్షా, చాలా ముఖ్యమైన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నా నియోజక వర్గంలో హడ్కో యొక్క సహకారంతో ఉప్పల్‌లో రూ.180 కోట్లు, కాప్రాలో రూ.217కోట్లతో చాలా వేగంగా పనులు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 11 రిజర్వాయర్ల నిర్మాణం కూడా జరిగింది. ఈ విషయానికి సంబంధించిన రెండు, మూడు సలహాలు నేను ఇవ్వదలచుకున్నాను. స్వతంత్ర ఇళ్లకు సంబంధించి మరియు అపార్ట్‌మెంటు వారికి కూడా మంచినీటి కనెక్షన్స్ ఇస్తున్నాము. అయితే కనెక్షన్ ఇచ్చే పైప్ సైజ్‌లో వ్యత్యాసం ఉంటుంది. కానీ, డిపాజిట్ మాత్రం అపార్ట్‌మెంట్ల వారి వద్ద నుండి చాలా పెద్ద మొత్తంలో సేకరిస్తున్నాము. దీనిని ఏ రకంగా సమతౌల్యం చేస్తారని మంత్రి గారిని కోరుతున్నాను. బల్క్ సప్లైస్, గేటెడ్ కమూనిటీలకు సంబంధించిన విషయాలను పరిగణనలోకి తీసుకుని మనమే సరఫరా చేస్తే బాగుంటుందేమో అనే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

టోటల్ డీటేల్డ్ ప్రాజెక్టులో Replacement of old pipeline in the old areas కూడా ఉంది. ఆ ప్రకారంగా సమగ్రంగా మొత్తానికి మొత్తంగా ఆ ప్రాజెక్టు అమలు చేసినట్లైతే చాలా బాగుంటుందని నేను కోరుతున్నాను. ఇటువంటి ప్రాజెక్టు మళ్లీ వస్తుందని ఎవరూ ఊహించరు. అంత పెద్ద మొత్తంలో జరుగుతున్నటువంటి పనులు పూర్తిగా వినియోగంలోకి రావడం కోసం ఇది ఒక సలహా. నీటి నిర్వహణలో, నీటి వినియోగంలో, నీటి నిల్వలో మంత్రి గారి యొక్క వేగాన్ని వాటర్ వర్క్స్ వాళ్లు అందుకున్నారు. అది వినియోగదారునికి అందడం కోసం అక్కడక్కడా చిన్న చిన్న విషయాలు దాగి ఉన్నాయి. వాటిని సవరించుకుంటే ఎండాకాలం నీటి సమస్య లేకుండా ఉంటుందని నేను భావిస్తున్నాను.

శ్రీ మంచి రెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం):– అధ్యక్షా, ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఉన్న 20గ్రామాలకు సంబంధించిన ఒ.హెచ్.ఎస్.గాని అన్ని కట్టడాలు జరుగుతూ ఉన్నాయి. Intra villagesకి సంబంధించిన పైప్‌లైన్లు వేయడంలో కొంత జాప్యం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని టైంబౌండ్‌గా తీసుకోవాలి. ఎందుకంటే గత 2, 3 సంవత్సరాల నుండి ఉన్న జటిలమైన సమస్యను 15కోట్ల రూపాయలను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి గారికి, కేటీఆర్ గారికి, వాటర్ వర్క్స్ ఎమ్.డి గారికి దక్కుతుందని తెలుపుతూ, వారికి నా యొక్క శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. 10 గ్రామాలకు సంబంధించిన సివరేజ్ అంతా నా గ్రామంలోనే ఉండేది. ఈ ప్రాజెక్టుకు 15కోట్లు మంజూరు చేసినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:– అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు. గౌరవనీయులు వివేక్ గారు మాట్లాడుతూ, కొన్ని రాక్ కటింగ్ సమస్యలున్నాయి, వాటికోసం ప్రత్యేకంగా ఒక టీమ్‌ను ఏర్పాటు చేయాలని చెప్పారు. వారి ప్రాంతంలో 90శాతం పనులు పూర్తయ్యాయి, మరో 10శాతం పనులు మిగిలి ఉన్నాయి. ప్రత్యేకంగా ఒక టీమ్‌ను నియమిస్తామని వివేక్ గారికి తెలియజేస్తున్నాను.

అర్బన్ ప్రాంతాల్లో మిషన్ భగీరథ కార్యక్రమానికి సంబంధించి మేము కూడా ఒక ప్రాధాన్యతను పెట్టుకున్నాము. ఇన్ని రోజులు నీళ్లు రాని చోట మొదట కనెక్షన్లు ఇస్తున్నాము. నాలుగైదు రోజులకొకసారి నీళ్లు వచ్చే చోట ఇంప్రూవ్డ్ పెర్‌ఫార్మెన్స్ ఉండేట్లు చూస్తాము. గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు చెప్పినట్లు, ఎప్పుడు వేశారో కూడా తెలియని కొన్ని పాత పైప్ లైన్లు ఉన్న ఏరియాల్లో కొత్త పైపు లైన్లను వేస్తాము. హైదరాబాదు నగరానికి రేపటి రోజున ఎటువంటి కరువు పరిస్థితులు వచ్చినా, ఇబ్బంది కాకూడదనే ఉద్దేశంతో dedicated drinking water reservoirs నిర్మాణానికి శ్రీకారం చుట్టాము. కేశవాపురం రిజర్వాయరు టెండరు కూడా పూర్తి అయ్యింది. పనులు కూడా ప్రారంభించబోతున్నాము. ఒక సమగ్రమైన ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారి సారధ్యంలో ఈ కార్యక్రమం రూపొందుకుంది కాబట్టే, భారతీయ జనతా పార్టీ సభ్యులు మాట్లాడినా, తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు మాట్లాడినా, అందరూ రాజకీయాలకు అతీతంగా దీనిని స్వాగతిస్తున్నారు, అభినందిస్తున్నారు. ఇది మంచి కార్యక్రమమని చెబుతున్నారంటే, దానిని బట్టే ఈ పథకం యొక్క ఉద్దేశం, దీని సాఫల్యం చాలా కీలకమున్నది అర్థం చేసుకోవచ్చు. వివేక్ గారు చెప్పినట్టు పెద్ద ప్రాజెక్టుల అమలులో కొన్ని సాధకబాధకాలు ఉన్నాయి. రాక్ కటింగ్ గురించి వివేక్ గారు మాట్లాడారు. రోడ్డు రెస్టొరేషన్ అంత వేగంగా జరగడం లేదు, రోడ్లు త్రవ్వి పైపులు వేసి త్వరగా రిపేర్స్ చేయడం లేదు, రిపేర్లు చేయని చోట కొన్ని ప్రమాదాలు జరుతున్నాయని సభ్యులు

ఆర్.కృష్ణయ్య గారు చెప్పారు. తప్పకుండా వాటి విషయాల్లో ఎమ్.డి. గారు, మా బృందం మరొకసారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆ కార్యక్రమాన్ని చేస్తాము.

గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు స్వతంత్ర గృహాలకు సంబంధించి కొన్ని చోట్ల కొన్ని సమస్యలు ఉన్నాయి.. గేటెడ్ కమ్యూనిటీలకు, అపార్ట్‌మెంట్లకు బల్క్ సప్లై ఇస్తాము. స్వతంత్ర గృహాలకు స్వతంత్ర కనెక్షన్లు ఇస్తాము. కాబట్టి వాటి మధ్య వ్యత్యాసం ఉంటుంది. దానిని ఏమైనా రేషనలైజ్ చేసే అవకాశం ఉంటే తప్పకుండా చేస్తాము. కానీ, వీటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గౌరవ సభ్యులు దయచేసి గమనించాలని కోరుతున్నాను. వివేక్ గారు రాజీవ్ గృహకల్ప విషయాన్ని చెప్పారు. అక్కడ, వాళ్లు పెద్ద మొత్తంలో బకాయిలు పడ్డారు. ఇప్పటికే వాటర్ బోర్డు లాస్‌లో ఉంది. నెలకు దాదాపు 50 నుండి 60 కోట్ల రూపాయల గ్యాప్ ఉన్నది. మాకు కొంత అరియర్స్ రావాల్సి ఉంది. హౌసింగ్ మరియు జి.హెచ్.ఎమ్.సి., వాళ్లు కొంత మొత్తం ఇవ్వాల్సి ఉంది. దానిని కూడా ప్రత్యేకంగా నేను పరిశీలిస్తానని వారికి హామీ ఇస్తున్నాను. నిజాంపేట, ఔటర్ రింగ్ రోడ్డు లోపలి గ్రామాల్లో 190 జనావాసాలు ఉన్నాయి. వాటిని కూడా వేగవంతం చేయాలని కోరారు. 156 రిజర్వాయర్లు కడుతున్నాము. వాటి పనులు కూడా శరవేగంగా చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారు మాట ఇచ్చినట్టు గడువుకు ముందే ఈ కార్యక్రమాన్ని తప్పకుండా చేస్తామని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కౌసర్ గారు మాట్లాడుతూ, బహదుర్‌పురా తదితర ప్రాంతాల్లో 10రోజులకొకసారి నీళ్లు వస్తున్నాయని అన్నారు.

کوثر محی الدین صاحب نے کہا کہ بہادر پورہ اور بعض علاقوں میں دس دن میں ایک مرتبہ پانی آرہا ہے۔ میں اس پر ضرور غور کروں گا کیونکہ آپ نے دس دن کی جو حالت بتائی وہ میری اطلاع میں تو نہیں تھی تو میں ضرور اس پر غور کروں گا۔ ہمارے ایم ڈی صاحب بھی ایک بار field visit پر جائیں گے اور ضرور اس کو دیکھیں گے۔ اور آپ نے سب سے اہم چیز کہی کہ polluted water بھی آرہا ہے۔ میں اس کے بارے میں آپ سے ضرور وعدہ کرتا ہوں۔ حیدرآباد میں کئی Water testing labs قائم کئے گئے ہیں۔ اگر کہیں polluted water آرہا ہے تو بالکل اس پر ہم immediate action لیں گے اور اگر کہیں ایسا کچھ problem ہے تو آپ بھی متعلقہ جی ایم یا ایم ڈی یا ڈی صاحب کے علم میں لائیے۔ پھر صورت کارروائی کریں گے۔ اس کے علاوہ آپ نے feeder lines شروع کرنے کے لئے اور ایک sump کو revive کرنے کے لئے گزارش کی۔ ضرور ان پر بھی غور کریں گے کیونکہ تھوڑا بہت problems ہے لیکن ان پر کچھ نہ کچھ کریں گے۔ آپ نے 240 کروڑ روپئے کا ایک proposal sewerage بھی ہے۔ It is under active consideration of the Government. اس کے بارے میں بھی ہم ضرور جلدی کچھ کرنے کی کوشش کریں گے۔

11.10 ఉ. సభ్యులు శ్రీ అరికెపూడి గాంధీ 150 కి.మీలు అదనంగా పైపులైను తీసుకోవాలని కోరిన విషయంలో, నా విజ్ఞప్తి ఏమంటే, వున్న డి.పి.ఆర్ ప్రకారంగా చాలా పనుల్ని చేస్తున్నాము. This is already under active consideration of the Government. I will definitely ensure that it is also taken care. తప్పకుండా చేస్తామని కూడా వారికి నేను హామీ ఇస్తున్నాను.

సభ్యులు చింతల రామచంద్రారెడ్డిగారు అడిషనల్ రిజర్వాయర్ల గురించి, అడిషనల్ అగ్‌మెంటేషన్, కెపాసిటీలను ఏ విధంగా పెంచవచ్చని అడిగారు. దానితోపాటు సివరేజ్ వ్యవస్థను, సర్కిళ్లను డీసెంట్రలైజ్ చేసి పనుల్ని బాగా చేయాలన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చాలా మంచి కార్యక్రమమనీ దానిని పూర్తి చేస్తే దేశానికి ఆదర్శవంతం అవుతుందని నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్‌గా అరవింద్ పణగారియా గారు మనకు లేఖను రాశారు. అదేవిధంగా మిషన్ భగీరథ కోసం రూ.19వేల కోట్లు మంజూరు చేస్తే బాగుంటుందని అరవింద్ పణగారియా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. కానీ ఆ సిఫార్సు మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి మాకు ఒక్కపైసా రాలేదు. (బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం) మీ ప్రభుత్వమైనా, మా ప్రభుత్వమైనా చేసే కార్యక్రమాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. కుకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి లక్ష్మణ్ గారు, పెరిఫెరికి సంబంధించి సభ్యులు ప్రభాకర్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న వాటికి రూ.31వందల కోట్ల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాము. కానీ, ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యుత్తరం, స్పందన రాలేదు. కావున, దయచేసి ఆ విషయంలో మీ వలుకుబడి, చొరవను ఉపయోగించండి. కేంద్ర ప్రభుత్వంచే ఆ డబ్బుని మంజూరు చేయించినట్లైతే, శాసనసభ వేదికగా ఇది కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులు అని చెబుతానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

హడ్కో, ప్రపంచ బ్యాంక్ రుణాలు ఇస్తే వాటిని మరల మనం తిరిగి వాటికి కట్టాలి. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో పెట్టుబడులు పెడుతున్నందున మనం ఆయా సంస్థల నుంచి రుణాలను తీసుకుంటున్నాము. కావున ఆ విషయాన్ని గుర్తుకు ఉంచుకోవాలని సభ్యుల్ని కోరుతున్నాను. బంజారాహిల్స్‌లోని శ్రీరాం నగర్‌లో ఐదు రోజులకొకసారి నీళ్లు వస్తున్నాయని తెలియజేసిన విషయాన్ని తప్పకుండా పరిశీలించాలని మా ఎమ్.డి. గారికి సూచిస్తాను. వేసవి కాలంలో మంచినీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు ప్లాన్ కూడా చేసుకున్నాము. ఎక్కడైనా అన్ సర్వ్డ్ ప్రాంతాల్లో ఇబ్బందులు వుంటే తప్పకుండా వాటికి వాటర్ ట్యాంకర్లను పెట్టి నీటిని నరఫరా చేస్తాము. పార్లమెంటరీ వరిధి వారీగా మల్కాజ్‌గిరి మరొక పార్లమెంట్ వరిధి వారీగా కొన్ని సమావేశాలను

ఏర్పాటు చేసుకున్నాము. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో కూడా సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని త్రాగునీటి ఇబ్బందులు ఉన్నట్లైతే తప్పకుండా పరిశీలించుకుందామని విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب صاحب نے کہا کہ ان کو extra water کا الاٹمنٹ چاہئے۔ اس کے علاوہ آپ نے 900 کروڑ روپئے کے پروگرام میں gap works کی بھی بات کی۔ JNNURM کی امداد سے پچیس کروڑ روپئے کے کام ابھی بھی جاری ہیں۔ اگر کمیں اور gaps ہیں تو ضرور ان کے حل کی کوشش کریں گے۔ اس کے علاوہ جہاں پانی کے ٹینکرس کی ضرورت ہے وہاں بھیجنے کی بھی کوشش کریں گے۔ اگر کشن بھگیر تا جلد سے جلد کمپلیشن ہو جائے تو آئندہ والی نوبت کبھی نہیں آئے گی۔

సభ్యులు శ్రీ సాయన్న గారు కంటోన్మెంట్ గురించి మాట్లాడారు. గతంలో నేను కంటోన్మెంట్ ప్రాంతాన్ని విజిట్ చేసిన తరువాత 5 ఎమ్.జి.డి.ల వాటర్ సప్లైని ఇంక్రీజ్ చేయడం జరిగింది. ఇంకా గ్యాప్ ఏరియాల గురించి, త్రాగునీటితో ఇబ్బంది పడుతున్న ప్రాంతాల గురించి తెలియజేయాలని సభ్యులను కోరుతున్నాను. పట్టణ ప్రాంతాల్లో 150 ఎల్.పి.సి.డిల ప్రకారం సరఫరా చేస్తున్న విధంగానే ఆయా ప్రాంతాలకు నాలుగైదు రోజులకొకసారి కాకుండా రోజు తప్పి రోజు నీటిని సరఫరా చేసేందుకు ప్రయత్నం చేస్తాము.

సభ్యులు ప్రభాకర్ గారు బల్క్ వాటర్ సప్లై గురించి అడిగారు. అపార్ట్‌మెంట్లు, గ్రేటర్ కమ్యూనిటీలకు ఒక పద్ధతి, ఇండిపెండెంట్ హోమ్స్‌కి ఒక పద్ధతి వుంది. అవకాశం ఉన్నట్లైతే తప్పకుండా రేషనలైజ్ చేస్తాము. అదేవిధంగా వాటర్ బోర్డ్ ఇంకా నష్టాల్లో వున్న విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

సభ్యులు కిషన్ రెడ్డిగారు చెప్పిన విధంగా ఇంట్రా విలేజ్ పనుల్ని తప్పకుండా స్పీడప్ చేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో హైదరాబాద్ మరియు ఓ.ఆర్.ఆర్‌తో సహా రాష్ట్రం మొత్తానికి, ఇంటింటికి నల్లా ద్వారా నీళ్లు అందించే బాధ్యత ఈ ప్రభుత్వానిదని మరొక మారు తెలియజేస్తున్నాను.

جناب ممتاز احمد خاں (Janab Mumtaz Ahmed Khan): صاحب! واٹر ورکس کے مسئلہ پر بھی ایم ایل اے کی ایک میٹنگ طلب کی جائے۔ اخبارات میں آرہا ہے کہ پانی کا shortage ہو رہا ہے۔

جناب کے۔ تارکا رامارا (Janab K.Taraka Rama Rao): ٹھیک ہے ضرور طلب کی جائے گی۔

MADAM DEPUTY SPEAKER: Q. No. 3356 is postponed. Now, Q. No. 3233. Minister for Information Technology and Industries.

దండు మల్కాపురంలో పారిశ్రామిక వాడ

ప్రశ్న నెం. 17 (3233)

శ్రీ కూనుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు):– గౌరవనీయులైన సమాచార సాంకేతిక విజ్ఞాన మరియు పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపురం గ్రామంలో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

(ఆ) అయితే, సదరు ప్రయోజనం నిమిత్తం ఏదేని భూమిని సేకరించడమయిందా ;

(ఇ) సదరు పార్కులో ఏ తరహా పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేయబోతున్నారు ;

ఈ) ఎప్పటిలోగా సదరు పనులను ప్రారంభించడమవుతుంది?

సాంకేతిక విజ్ఞాన, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ కె.తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) అవునండీ. సర్వే నెం. 682 మరియు 687లోని ప్రభుత్వ భూమి కోసం టిఎస్ఐఐసి విజ్ఞాపనను దాఖలు చేసింది. 343 ఎకరాల 10 గుంటల భూమిని రెవెన్యూ అధికారులు అప్పగించారు.

ఇ) గ్రీన్ కేటగిరిః ఎంఎస్ఎంఇ పరిశ్రమలు.

(ఈ) వెలుపలి వరొలిక సదుపాయాల పనులను ప్రారంభించడమయింది. చట్టబద్ధమైన అనుమతులు పొందిన వెంటనే ఇతర సివిల్ పనులను ప్రారంభించి, 18 నెలలలో పూర్తి చేయడమవుతుంది.

శ్రీ కూనుకుంట్ల ప్రభాకర్ రెడ్డి:– అధ్యక్షా, గత ప్రభుత్వాలు సూక్ష్మ పరిశ్రమల గురించి ఏ రోజు కూడా అలోచించలేదు, పట్టించుకోలేదు. కానీ, మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పరిశ్రమలకు పెద్దపీట వేయాలని టి.ఎస్.ఐ.పాస్ ద్వారా 15రోజుల్లోనే అవసరమైన అనుమతులను ఇస్తూ, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతూ, పెద్ద ఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నాము.

మా నియోజకవర్గంలో చౌటుప్పల్ మండలం, దండుమల్కాపురం నేషనల్ హైవే-65కి అడ్జస్ట్‌మెంట్‌లో వుండి, విమానాశ్రయానికి, ఓ.ఆర్.ఆర్‌కు కూడా దగ్గరలో వుంది. ఈ ప్రాంతంలో సూక్ష్మ పరిశ్రమలు మరియు ఇంకా అవసరమైన ఇతర పరిశ్రమల్ని నెలకొల్పితే బాగుంటుదని పరిశ్రమల శాఖ మంత్రి కె.టి.ఆర్ గారికి విజ్ఞప్తి చేసినప్పుడు, తప్పకుండా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. దీనికోసం 353 ఎకరాల భూమిని

సేకరించి, 18 నెలల్లో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు పూర్తి చేస్తామన్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నాను. గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. ఆ ఇండస్ట్రియల్ పార్క్‌లో టెక్నికల్‌గా అనుభవం లేని వారు ఎక్కువగా వున్నందున, ఒక ఐ.టి.ఐ కళాశాలను ఏర్పాటు చేసి, వారికి శిక్షణ ఇస్తే బాగుంటుదని మనవి చేస్తున్నాను. అదే విధంగా 8 నుంచి 10వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం వున్నందున, ఆ ప్రాంతం వారికే ఉద్యోగాలివ్వాలని కోరుతున్నాను. అదే విధంగా ఆ ప్రాంతంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి అధికమైన నిధులు కేటాయించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

హైదరాబాద్‌కి దక్షిణ, పడమర వైపున ఐ.టి పార్క్‌లను నెలకొల్పుతున్న విధంగానే, తూర్పు దిక్కున నేషనల్ హైవేకు దండుమల్కాపురం దగ్గర ఉన్నందున అక్కడ కూడా ఒక ఐ.టి పార్కును ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను, ఈ పనుల్ని వెంటనే ప్రారంభించాలని మంత్రిగారు నిర్ణయం తీసుకున్నందుకు మరొకమారు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల కోసం ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి పార్కు ఇది. ఇంతకు ముందు తమరికి విజ్ఞప్తి చేసినట్లు మూడు వందల నలభై మూడు ఎకరాల వది గుంటల భూమిని ఇప్పటికే స్వాధీనం చేసుకోవడం జరిగింది. అందులో ఇప్పటికే మౌలిక వసతుల నిర్మాణం కూడా చేస్తున్నాము. దీని పేరు కూడా తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్, ఎమ్.ఎస్.ఎమ్.ఇ. గ్రీన్‌పార్కు అని పెడుతున్నాము. ఇందులో ఇప్పటికే 363 యూనిట్లకు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి కూడా గుర్తించడం జరిగింది. దానిలో వారు ఇప్పటికే రూ.40కోట్లు డబ్బు కట్టడం జరిగింది. దానితోపాటు మరో 600 ఎకరాలను ఈ ప్రాంతంలోనే సేకరించే ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే గౌరవ శాసనసభ్యులు నివేదించినట్లు అక్కడ ఒక ఐ.టి.ఐ.ను ఏర్పాటు చేయడం, దానితో పాటు 120 ఎకరాల్లో అక్కడ వని చేసే ఉద్యోగుల కోసం అక్కడే ఇళ్లను ఏర్పాటు చేసే విధంగా సమగ్రమైన Live, work, learn, play అనే కాన్‌సెప్ట్‌లో ఒక టౌన్ షిప్‌ను ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. సభ్యులు చెప్పినట్లు, 12000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు, మరొక 24000 మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు, అంటే దాదాపుగా 35 వేల నుంచి 36వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు సృష్టించే ఒక కార్యక్రమం చేపడుతున్నాము.

ఈ కార్యక్రమంలో అత్యధికంగా మన స్థానిక పిల్లలకే ఉపాధి అవకాశాలు రావాలనే ఉద్దేశంతో వారికి ప్రత్యేకంగా తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా శిక్షణ ఇప్పిస్తాము. దానితోపాటు ఐ.టి.ఐను ఏర్పాటు చేయండి తద్వారా స్థానికపిల్లలకు మరింత ఊతం ఇచ్చినట్లు అవుతుందని సభ్యులు చెప్పారు. గౌరవ కార్మిక, ఉపాధి కల్పన శాఖా మంత్రిగారితో మాట్లాడి ఆ విషయంలో కూడా తగు నిర్ణయం తీసుకుంటాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద పారిశ్రామిక పార్కు ఇది. ఎందుకంటే చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలకు సాధారణంగా ఇంత పెద్ద పార్కు దేశంలో ఎక్కడా ఉన్నట్లు నా ఐడియాలో లేదు. కాబట్టి ఈ పార్కును గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదగా ప్రారంభించాలనే ఆలోచన కూడా చేస్తున్నాము. వారు సమయం ఇచ్చిన వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

గ్రామ పంచాయతీలు మరియు ఇతర స్థానిక సంస్థలకు ఎన్నికలు

ప్రశ్న నెం.18(3115)

సర్వశ్రీ సండ్ర వెంకట వీరయ్య, ర్యాగ కృష్ణయ్య:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గ్రామ పంచాయతీలు, ఇతర స్థానికసంస్థలకు ఎన్నికలను నిర్వహించడానికి అనుసరిస్తున్న విధానం ఏమిటి;

(ఆ) గ్రామ పంచాయతీలుగా మారనున్న తండాల సంఖ్య ఎంత, కొత్తగా ఏర్పడనున్న గ్రామ పంచాయతీల సంఖ్య ఎంత;

ఇ) పంచాయతీలతోపాటు కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా;

(ఈ) స్థానిక సంస్థల పునర్‌వ్యవస్థీకరణకు ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా, అయితే వాటి వివరాలు ఏమిటి;

(ఉ) స్థానికసంస్థలకు ఎప్పటిలోగా ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేయడమవుతుంది?

పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) పంచాయతీరాజ్ చట్టం ఈ విషయంలో ప్రభుత్వం రూపొందించిన నియమాల ప్రకారం ఎన్నికలను నిర్వహించడమవుతుంది.

(ఆ) ప్రతిపాదనలను సమర్పించాలని జిల్లా కలెక్టర్లను కోరడమయింది.

(ఇ) లేదండీ.

(ఈ) అవునండీ. నూతన గ్రామపంచాయితీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలను పంపాలని జిల్లా కలెక్టర్లను కోరడమయింది.

(ఉ) ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్రఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:– అధ్యక్షా, గ్రామపంచాయితీ సర్పంచ్‌ల పదవీకాలం జూలై,31తో ముగుస్తుంది. తండాలను, గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం జనవరి నెలలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అనుకున్నట్లుగా మాకు సమాచారం ఉన్నది. కానీ, పదేపదే మార్గదర్శకత్వాలు మారడం వల్ల ఈ ప్రక్రియలో ఆలస్యం జరుగుతున్నట్లుగా ఉన్నది. ఎప్పటిలోగా నూతన గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నది. పంచాయితీల ఎన్నికల విషయంలో నాకు తెలిసినంతవరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఒకతాత్కాలికషెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. మార్చి,15 లోపు ఓటర్ల జాబితా ప్రచురణ, ఏప్రిల్ 16న రిజర్వేషన్ల ఖరారు, 17న పోలింగ్ కేంద్రాల ప్రచురణ, మే నెలలో ఎన్నికలు నిర్వహిస్తామని మన రాష్ట్రఎన్నికల సంఘం ప్రకటించింది. కానీ ఆ సమయానికి ఎన్నికలు జరిగే పరిస్థితి కనపడడం లేదు. ఇది ప్రత్యక్షమూ, పరోక్షమూ అన్నది కూడా కొంత ఇబ్బందికరమైనపరిస్థితిలో ఉన్నది. అందుకనే, ప్రజాస్వామ్య పద్ధతిలో పాత పద్ధతిలోనే గ్రామపంచాయితీ ఎన్నికలు జరిపినట్లయితే గ్రామీణ ప్రాంతంలో బలహీన వర్గాలకు సంబంధించిన నాయకత్వం ఇంకా ఎదగడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా కాకుండా వార్డు సభ్యులే ఎన్నిక పెట్టినట్లయితే, వీళ్లను కాపాడుకోడానికి కోసమే గెలిచిన సర్పంచ్‌కు టైం సరిపోయే పరిస్థితి ఉంటుంది. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిన తర్వాత గ్రామపంచాయితీలకు నిధులు లేక చాలా గ్రామాల్లో ఇప్పటివరకు కూడా లైట్లు వేసే పరిస్థితి లేకుండా ఉన్నది.

అదే విధంగా పంచాయితీరాజ్ గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థలో కేంద్రప్రభుత్వం తీసుకున్న నియమ నిబంధనల వల్ల ఏవైతే సిపిడబ్ల్యూ స్కీమ్స్ ఉన్నాయో అందులో పని చేస్తున్న సుమారు 5వేల మంది కార్మికులకు గత 12నెలలు నుంచి జీతాలు రాని పరిస్థితి ఉన్నది. గతంలో జిల్లా పరిషత్తులకు నేరుగా నిధులు వచ్చినప్పుడు జిల్లా పరిషత్ నుంచి ఏదైతే గ్రామీణ ప్రాంతంలో తెలంగాణలో ఉన్న ఆర్‌డబ్ల్యూ స్కీమ్స్ ఉన్నాయో, ఆ స్కీమ్స్‌కు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా 55 స్కీమ్స్ ఉంటే 4500మంది కార్మికులు అందులో పనిచేస్తున్నారు. కానీ నేరుగా గ్రామపంచాయితీలకు రావడం వల్ల గ్రామ పంచాయితీల నుంచి వాటర్ స్కీమ్స్‌కు నిధులు సేకరించడం వల్ల జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన పిల్లలు అందులో పని చేస్తున్నారు. కాబట్టి, తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. 1997వ సంవత్సరం నుంచి, గత 20 సంవత్సరాలుగా గ్రామీణ నీటి సరఫరాలో పనిచేస్తున్న వీళ్లందర్నీ కూడా రెగ్యులర్ చేయకపోతే ఇబ్బంది జరిగే పరిస్థితి ఉంది. గ్రామ పంచాయితీ వ్యవస్థను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది. సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలు మాదిరిగా మారిపోయారు. గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేయనట్లయితే ఇబ్బందికరమైన వ్యవస్థ ఏర్పడుతుంది. నూతన పంచాయితీరాజ్ చట్టాన్ని ఎప్పటిలోగా తయారు చేసి సభలో పెడతారనే విషయాలకు స్పష్టంగా సమాధానం ఇచ్చి ఎప్పటిలోపు ఎన్నికలు పెడతారు. గ్రామపంచాయితీలను బలోపేతం చేయడానికిమీరు తీసుకుంటున్న చర్యలేమిటి? ఏ పద్ధతిలో ఎన్నికలు పెట్టాలని మీరు అనుకుంటున్నారనే విషయాలను చెప్పాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి క్రిష్ణారావు:– గ్రామపంచాయితీలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గౌరవముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మహాత్మగాంధీ గారు కలలు కన్న గ్రామస్వరాజ్యం రావాలని, గ్రామాలు పచ్చగా పరిశుభ్రంగా ఉండాలన్న ఆలోచనతో ఒక కొత్త చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో చెప్పిన ప్రకారం తాండాలను గ్రామపంచాయితీలుగా ఏర్పాటుచేసే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఆ ప్రపోజల్స్ అన్నీ కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. అలాగే 500 జనాభాపైన ఉన్న గ్రామాలను దూరాన్ని బట్టి కొత్త గ్రామపంచాయితీలుగా ఏర్పాటు చేసే కార్యక్రమం జరుగుతున్నది. ఇవన్నీ కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. గౌరవసభ్యులు ఎన్నికల గురించి మాట్లాడడం జరిగింది. ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఎన్యూమరేషన్ కూడా ప్రాసెస్‌లో ఉన్నది. కొత్త గ్రామపంచాయితీల ఏర్పాటు ప్రాసెస్‌లో ఉన్నది. కొత్త చట్టం కూడా శాసనసభలో ప్రవేశపెట్టి, దానిపైన గౌరవసభ్యుల ఆలోచనను పరిగణలోకి తీసుకొని, కొత్తచట్టం ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాము. ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు నిష్ణాతులైన, అధికారులను పిలిచి ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తీసుకొని ఏ విధంగా కొత్త చట్టం రూపొందిస్తే ప్రజల యొక్కసమస్యలు పరిష్కారం అవుతాయా అని గొప్ప కార్యక్రమాన్ని గతంలో ఎప్పుడూ లేని విధంగా చేస్తున్నారు. డైరెక్ట్ ఎలక్షనా, ఇన్‌డైరెక్ట్ ఎలక్షనా అని గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. ఇప్పటి వరకు ఆ విషయంలో ఎటువంటి నిర్ణయం జరగలేదు. గ్రామపంచాయితీలు బలోపేతం కావడం కోసం ఏది బెటర్‌గా ఉంటే దాని ప్రకారం చేస్తాము తప్ప ఇంత వరకు ఆ విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. నిధుల గురించి కూడా సభ్యులు మాట్లాడడం జరిగింది. సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నట్లుగా సభ్యులు మాట్లాడడం జరిగింది. గతంలో

ఎప్పుడూ లేని విధంగా ఈనాడు గ్రామపంచాయితీకి అధికంగా నిధులు వస్తున్నాయి. దానితోపాటుగా ఇప్పుడు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో కూడా గ్రామపంచాయితీలకు అధిక నిధులు ఇవ్వాలనే ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తున్నది. గతంలో గ్రామపంచాయితీలలో బేసిక్‌గా వాటర్, లైటింగ్ కోసం ఎక్కువగా ఖర్చు పెట్టారు. ఈనాడు గ్రామపంచాయితీల బరువు బాధ్యతలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని 24గంటల నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నది. దాని ద్వారా గ్రామపంచాయితీలకు భారం తగ్గుతుంది. నిధుల విషయంలో గతంలోకంటే ఇప్పుడు మెరుగ్గా ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నాము. శానిటేషన్, కార్మికుల జీతాలకు సంబంధించిన అంశాల గురించి సభ్యులు మాట్లాడడం జరిగింది. గ్రామపంచాయితీలలో పనిచేసే వాళ్లకు గ్రామపంచాయితీ నిధుల నుంచే జీతాలు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. నిధులు అదనంగా ఇస్తున్నాము కాబట్టి ఆ విషయంలో ఎటువంటి సమస్య ఉత్పన్నం కాదు.

11.30 ఉ. వాటర్ స్కీమ్‌ను రెండు, మూడు గ్రామాలకు కలిపి గ్రూప్ ఆఫ్ రిలిజ్ క్లస్టర్ల ద్వారా గతంలో మండల వ్యవస్థకు, జిల్లా వ్యవస్థకు కొంత ఏర్పాటు చేశాము. కేంద్ర ప్రభుత్వం ఆ నిధులు ఇవ్వని కారణంగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయి. కానీ, అంతిమంగా ఈనాడు మిషన్ భగీరథ ద్వారా చేస్తున్న కార్యక్రమాల వల్ల మంచినీటి సమస్య, వాటి యొక్క మెయింటెనెన్స్ సమస్యలు తొలగిపోతున్నాయి. అలాగేకొత్త చట్టాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాం. చట్టం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం చాలా అంశాలలో మొదటి స్థానంలో ఉన్నది. పవర్ సప్లై, వాటర్ సప్లైకి సంబంధించిన సమస్యలు తీరుతున్నాయి. దీనితోపాటు గ్రామాలు కూడా వంద శాతం పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలకు ఏ రకమైన సమస్యలు రాకూడదనే ఉద్దేశంతోనే పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపడుతున్నాం. గ్రామ పంచాయతీ నిధులకు సంబంధించి ప్రస్తావించిన అంశంలో సీసీ రోడ్లు కూడా పెద్ద ఎత్తున వేయడం జరిగింది. గడిచిన మూడు సంవత్సరాల్లో గ్రామాల పరిస్థితి గతంలో కంటే మంచిగా ఉంది. కొత్తగా తీసుకురాబోయే పంచాయతీరాజ్ చట్టం ద్వారా ఇవ్వబోయే నిధుల విషయంలో సభ్యులకు ఎటువంటి అనుమానం ఉండాల్సిన అవసరం లేదు.

MADAM DEPUTY SPEAEKR:- Remaining questions are postponed. Now adjornment motions

సభా కార్యక్రమము

వాయిదా తీర్మానాల అనుమతి గురించి

01. శ్రీ జి. కిషన్ రెడ్డి గారు "రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ గురించి చర్చించాలని కోరుతూ" ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

02. శ్రీ ఎస్. వెంకట వీరయ్య గారు మరియు ఇతరులు "రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న వలు సమస్యలను చర్చించాలని కోరుతూ" ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

03. శ్రీ నున్నం రాజయ్య గారు "మధ్యాహ్న భోజన వథకానికి సంబంధించిన వలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ" ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now Zero Hour.

జీరో అవర్

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, గతంలో హైదరాబాదు సంస్థానం నిజాం ప్రభుత్వంలో అనేక సంస్థలు, ఐడిపిఎల్, హైదరాబాద్ న్యూటర్స్, రిపబ్లిక్స్ ఫోర్జ్ వంటి సంస్థలుండేవి. అవన్నీ మూతవడిపోయాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత వచ్చిన కొన్ని ఇండస్ట్రీలు కేవలం హైదరాబాదుకే పరిమితమయ్యాయి. ఆ విధంగా హైదరాబాదు ప్రాంతానికే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో విస్తరింప చేయాలని ఐటి శాఖ మంత్రిగారు ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

రెండవ విషయమేమిటంటే, మహబూబ్‌నగర్ జిల్లాలో దివిటిపల్లి ప్రాంతంలో 500 ఎకరాల్లో ఐటి కమ్ ఇండస్ట్రీయల్ మల్టీ వర్పస్ కారిడార్‌ను నిర్మిస్తున్న విషయం వాస్తమేనా? అలాగే, ఐటి టవర్‌ను కూడా నిర్మిస్తున్నారనే విషయం వాస్తవమేనా? ఐటి ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ఎప్పుడు ప్రారంభిస్తారని అడుగుతున్నాను. మా జిల్లాలో ఇండస్ట్రీలు ఎక్కువగా లేవు. టౌన్‌లో ఉన్నటువంటి ఇండస్ట్రీలు కూడా ఈ మల్టీ వర్పస్ సంస్థల వారు పెట్టుబడులు పెట్టడానికి అడుగుతున్నారు. స్థానికంగా ఉండే వారికి ఇక్కడికి రావాలనే ఆలోచన ఉంది. వారికి కూడా ఏమైనా ప్రాధాన్యత ఇస్తారా అని అడుగుతున్నాను. మా జిల్లా నుండి దాదాపుగా 14 లక్షల మంది వలస పోయినవారున్నారు. అగ్రికల్చర్‌తోపాటు ఇండస్ట్రీలు వస్తేనే మా జిల్లా బాగుపడుతుంది. చాలా మంది యువకులు అమెరికాలో ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. వారు వచ్చి ఇక్కడ ఇండస్ట్రీలు పెట్టుకుంటే మా ఎన్.ఆర్.ఐలకు మా ప్రాంతం వారికి ఏమైనా ప్రాధాన్యత ఇస్తారా? మాకు విమనాశ్రయం కూడా చాలా దగ్గరగా ఉంది. 45 నిమిషాల్లో విమానాశ్రయానికి చేరుకోవడానికి అవకాశం ఉంది. కాబట్టి ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రావారావు:- అధ్యక్షా, జీరో అవర్ అయినప్పటికీ కూడా గౌరవ సభ్యులు శ్రీనివాస్ గౌడ్‌గారు లేవనెత్తిన అంశం యొక్క ప్రాముఖ్యత దృష్ట్యా, వారికి ప్రభుత్వ పక్షాన, మా శాఖ పక్షాన ఇచ్చే హామీ ఏమిటంటే, దివిటిపల్లి వద్ద ఒక పారిశ్రామిక మరియు ఐటి పార్కును నెలకొల్పడానికి ప్రభుత్వం సన్నాహాలు

చేస్తోంది. తప్పకుండా పెద్దఎత్తున స్థానికపిల్లలకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా హైదరాబాదు, బెంగళూరు హైవే మీద మంచి ప్రముఖమైన స్థలంలో దీనిని ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి):- అధ్యక్షా, 2004వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికి వర్తింపజేస్తున్న ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలో ఇష్టం ఉండి చేరినా, ఇష్టం లేకపోయి చేరినా మీ ఇష్టానికి వదిలేస్తున్నామని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం వదిలేసినప్పటికి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నది మా ప్రభుత్వమే కాబట్టి మేము ఇందులో చేరతామని చెప్పి చేరినప్పుడు వచ్చిన ఇబ్బందికర పరిస్థితి ఇది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి చేరినప్పటికి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేటువంటి అవకాశం ఉంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి పాత పెన్షన్ స్కీమ్‌ను కొనసాగించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందనే విషయాన్ని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకోచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కొన్ని కారణాల వల్ల ఉద్యోగులు మరణిస్తే వారికి రావలసిన లాభాలు రాకపోవడం వల్ల చాలా కుటుంబాలు రోడ్డున వడే పరిస్థితి కనబడుతోంది. కాబట్టి కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ క్రింద ఒక నిర్ణయాన్ని వెలిబుచ్చితే బాగుంటుందని తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

جناب ٹی۔راجا سنگھ (Janab T.Raja Singh): اسپیکر میڈم! میرے حلقہ اسمبلی میں مورم بستی ڈیڑھ سو مکانات پر مشتمل ایک مسلم علاقہ ہے۔ میں آپ کے ذریعہ بلدیہ کے منسٹر صاحب سے یہ کہنا چاہوں گا کہ پچھلے پچاس سال سے یہاں کے مکین 8x8 فٹ کی جگہ پر گذارہ کررہے ہیں، لیکن یہ واقعہ لیڈ ہے جہاں ڈبل بیڈروم اسکیم کی مکمل آموری مشکل ہے۔ میں ہمارے کے ٹی آر صاحب سے یہ گزارش کرنا چاہتا ہوں کہ اگر آپ حکومت کے ذریعہ کوشش کرتے ہوئے ڈبل بیڈروم اسکیم کے تحت مکانات بنا کر دیں گے تو ان غریب لوگوں کا بہت بڑا فائدہ ہوگا۔ علاوہ ازیں مرلیدھر باغ بھی ہاؤزنگ بورڈ لینڈ ہے جیسا کہ بی جے پی آفس کے پیچھے بھی ہاؤزنگ بورڈ لینڈ تھی جہاں حکومت نے فری زمین کے ساتھ ڈبل بیڈروم مکانات بنا رکھی ہے، ان ہی خطوط پر یہاں مرلیدھر باغ میں بھی سو خاندان رہتے ہیں، وہ مکمل مسلم علاقہ ہے وہاں کا بھی ہمارے کے ٹی آر صاحب ہاؤزنگ بورڈ کے عہدیداروں کے ساتھ اگر ایک دن دورہ مقرر کرتے ہیں تو وہاں پر بھی ہم غریب لوگوں کو زیادہ سے زیادہ مکانات بنا کر دے سکتے ہیں۔ میں یہی درخواست کرنا چاہتا ہوں۔

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని సంబంధిత మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ ఆర్. క్రిష్ణయ్య:- అధ్యక్షా, కడియం శ్రీహరి గారికి సంబంధించిన ప్రశ్న ఇది. ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాల్లో డిఎస్సీలో 1998, 2004, 2008, 2012వ సంవత్సరాల్లో ఎంపికైన అభ్యర్థులకు టీచర్ ఉద్యోగాలు ఇవ్వాలని స్పష్టంగా ప్రకటించారు. ఆ అభ్యర్థులు వడని బాధలు, కష్టాలు లేవు. రూల్స్ ప్రకారం క్వాలిఫై అయ్యారు. అధికారుల యొక్కఅవకతవకల మూలంగా అభ్యర్థులు బలి పశువులయ్యారు. రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్లు సక్రమంగా అమలు చేయకపోవడం మరియు 1998వ సంవత్సరం అభ్యర్థుల ఇంటర్వ్యూల విషయంలో కొన్ని అక్రమాలు జరిగినందున వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రిగారు స్వయంగా సమావేశం జరిపారు. కొన్ని సందర్భాల్లో వారికిగెస్ట్‌హౌజ్‌లో ఉండడానికి అవకాశం ఇచ్చి రెండ్రోజుల్లో వీరి యొక్క సమస్యను పరిష్కారం చేయాలని ఎంతో సానుభూతితో ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. 1998వ సంవత్సరం డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు 2500 మంది ఉండగా, 2004, 2008, 2012వ సంవత్సరాల్లో 4 వేల మంది అభ్యర్థులుంటారు. పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించాలనే మానవతా దృక్పథం లేకుండా ప్రభుత్వ పరంగా వారికి అన్యాయం, చాలా జాప్యం జరిగింది. వారు చాలా విలువైన సమయాన్ని, జ్ఞానాన్ని కోల్పోయారు. కొంతమంది అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వారికి ఉద్యోగాలు కల్పించడం వల్ల ప్రభుత్వానికి నష్టం జరిగేది ఏమిలేదు. వారికి ఉద్యోగాలు కల్పిస్తే పిల్లలకు మంచి విద్యను బోధించి పాఠశాలలకు మంచి పేరును తీసుకొస్తారు. డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు విద్యావాలంటీర్లకంటే ఘోరమైనవరిస్థితిలో లేరు. విద్యావాలంటీర్లనే కాకుండా వీరినీ అపాయింట్ చేస్తే బాగుంటుంది. కాబట్టి ఈ అంశాన్ని సానుభూతితో పరిశీలించి ఉద్యోగాలు కల్పించాలని తమరి ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, గౌరవసభ్యులు ఆర్. క్రిష్ణయ్య గారు లేవనెత్తిన అంశం డిఎస్సీ 1998 నుండి 2004వ సంవత్సరం వరకు మిగిలిపోయిన అభర్థులకు కూడా నియామకాలు ఇవ్వాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన విషయంలో పెద్ద మనుసుతో దీనిని పరిశీలించాలని విద్యాశాఖను ఆదేశించడం జరిగింది. అయితే సాంకేతికపరమైన కొన్ని సమస్యలు, న్యాయపరమైన చిక్కులు రావడంతో నిర్ణయం తీసుకోలేకపోయాము. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

11.40 ఉ. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు. మీ ద్వారా రోడ్లు, భవనాల శాఖామాత్యుల దృష్టికి

నా నియోజకవర్గంలో ఉన్న సమస్యను తీసుకొస్తున్నాను. గత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి గారిని కలసి, నా నియోజకవర్గంలో చాలా పెద్ద గ్రామాలలో రోడ్లు లేవని, వాటికి ఎన్నో తాండాలను కనెక్ట్ చేయవలసి ఉందని, అడిగినప్పుడు, మూడు రోడ్లను శాంక్షన్ చేయడం జరిగింది. అవి ఆర్ అండ్ బీ రోడ్లు అధ్యక్షా. వాటికి మొత్తం రూ. 14 కోట్లు శాంక్షన్ చేశారు. నిధులు మంజూరైనప్పటికీ నాలుగైదు నెలల వరకూ టెండర్లు పిలవ లేదు. అధికారుల చుట్టూ తిరిగి, మంత్రి గారికి చెప్పిన తరువాత టెండర్లు పిలిచి, అగ్రిమెంట్ చేసుకున్న తరువాత కూడా పనులు మొదలుపెట్ట లేదు. ఎన్నికలకు సంవత్సరం సమయం ఉంది. ఇంకా ముందే ఎన్నికలు వస్తాయని వదంతులు కూడా వస్తున్నాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లోనే ఎన్నికలు వస్తాయని అనుకుంటున్నారు. అక్కడ ఇప్పటికీ మట్టి రోడ్లే ఉన్నాయి. తారు రోడ్లు లేవు. ముఖ్యమంత్రి గారు, ప్రేమతో, దయతో రోడ్లు మంజూరు చేశారు. ఎస్.ఈ, ఈఎన్సీ, మంత్రి గార్లను కూడా కలిశాను. పనులు మాత్రం మొదలవ్వడం లేదు. వచ్చే సంవత్సరం లోపు పని అవుతుందా? ఓట్లు వేసిన జనాలకు ఏం సమాధానం చెప్పాలి? పనులు కానప్పుడు మళ్లీ వాళ్లని ఏ విధంగా ఓట్లు అడగాలి?

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర రెడ్డి (దేవరకద్ర):- అధ్యక్షా, మీ ద్వారా పరిశ్రమల శాఖా మంత్రి గారిని రిక్వస్ట్ చేస్తున్నాను. హైదరాబాద్ - బెంగళూరు హైవే మధ్యలో దాదాపు 70 కి.మీలలో నా నియోజకవర్గం ఉంది. నా నియోజకవర్గంలో నిరుద్యోగ యువత చాలా మంది ఉన్నారు. నా నియోజకవర్గంలో డ్రైపోర్ట్ పెట్టే విధంగా ఆలోచన చెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను. తద్వారా నిరుద్యోగ యువతకు మంచి చేసిన వారమవుతాము. మంత్రి గారు ఆలోచన చేసి పాజిటివ్‌గా స్పందించాలని రిక్వస్ట్ చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచనను పరిగణనలోకి తీసుకుంటాము.

శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూర్):- అధ్యక్షా, గత శాసనసభా సమావేశాల సందర్భంగా నేను ఒక అతి ముఖ్యమైన అంశాన్ని సభ దృష్టికి, మంత్రి గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. గ్రామాలలో వనిచేసే సఫాయిలు, కారోవార్ల విషయం మానవీయ కోణంలో చూడాలి. దళితులు, బడుగు, బలహీన వర్గాల వారు మాత్రమే ఊరికి సేవ చేస్తున్నారు. కాబట్టి వారి సేవను గుర్తుంచుకొని తప్పకుండా వారికి వేతనాలు పెంచాలని మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. పంచాయత్ రాజ్ చట్టాన్ని కొత్తగా తీసుకొస్తున్నారు కాబట్టి ఆ చట్టంలో వారి వేతనాలకు సంబంధించినటువంటి అంశాన్ని రూపొందించి, వేతనాలు పెంచి, ఆదుకోవాలని కోరుతున్నాను. ఉప ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. మధ్యాహ్న భోజనం వండే కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారికి వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. వీళ్లకు వండి పెట్టి వారు ఇంటికి వెళ్లిన తరువాత ఉపవాసం ఉంటున్న పరిస్థితులుంటున్నాయి కాబట్టి వారి వేతనాలను పెంచే విషయంలో ప్రభుత్వం దృష్టి సారించాలని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ జూవల్లి కృష్ణారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పకుండా మానవీయ కోణంలో సమస్యను పరిష్కరిస్తాము.

శ్రీ యం. సుధీర్ రెడ్డి (మేడ్చల్):- అధ్యక్షా, ఇది ఐటీ, మున్సిపల్ శాఖామాత్యులకు సంబంధించిన అంశం. బోడుప్పల్ గ్రామంలో ఎస్సీలకు సంబంధించి 360 ఎకరాల భూమిని పీఓటి క్రింద తీసుకున్నారు. ఆ భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉంది. అ భూమిని ల్యాండ్ పూలింగ్ కింద తీసుకొని డెవలప్ చేసినట్లయితే దళిత సోదరులకు లాభం చేసిన వారమవుతాము. హెచ్ఎండీఏ ద్వారా ఆ భూమిని డెవలప్ చేయాలి. దళితులకు కూడా కొంత భూమి వస్తుంది. వారు కూడా లాభం పొందుతారు. కాబట్టి 300 కుటుంబాలకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. తారకరామా రావు:- అధ్యక్షా, గౌరవ పెద్దలు సుధీర్ రెడ్డి గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. ఆ విషయాన్ని పరిశీలిస్తాము.

శ్రీ టి. రాజయ్య (స్టేషన్ ఘన్‌పూర్):- అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం విద్యా శాఖామాత్యులకి సంబంధించినది. దాదాపు రెండు దశాబ్దాల నుండి ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజి కావాలని డిమాండ్ ఉంది. ఏడు మండలాలకుగాను నాలుగు మండలాలలో జూనియర్ కాలేజీలు లేవు. ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు పేపర్ ద్వారా ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చూశాము. ప్రతి మండల కేంద్రంలో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కడియం శ్రీహరి గారు రెండు దశాబ్దాల నుండి సుపరిచితులు. మా నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. దూర ప్రాంతాల నుండి ఆడపిల్లలు పట్టణ ప్రాంతాలలోని జూనియర్ కాలేజీలకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. వేలేరు, లింగాల ఘనపూర్, రఘునాథపల్లి, చిల్పూరు మండలాలలో జూనియర్ కాలేజీలు లేవు. కొత్తగా ప్రతిపాదనలు చేసేటప్పుడు, ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని స్పెషల్ కన్సిడరేషన్‌లోకి తీసుకొని, ఆ నియోజకవర్గ ప్రజల రుణాన్ని తీర్చుకోవాలని గౌరవ విద్యాశాఖా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్య మంత్రి (విద్య):- అధ్యక్షా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో 2018-19 అకడమిక్ ఇయర్ నుండి డిగ్రీ కాలేజీని ప్రారంభించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చి, వారి ఆమోదంతో ఈ సంవత్సరమే డిగ్రీ కాలేజీని ప్రారంభిస్తాము. కొత్తగా ఏర్పడిన మండల కేంద్రాలలో జూనియర్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకోవలసి ఉంది. దాని విషయంలో తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

جناب محمد معظم خان (Janab Mohd.Moazam Khan): اسپیکر میڈم! میں آپ کے ذریعہ Minister for Municipal Administration سے کہنا چاہ رہا ہوں کہ میری Constituency میں ہاشم آباد علاقہ ہے۔ وہاں پر ایک نالہ ہے جس کا کام مقرر کیا تین سال سے ہو رہا ہے۔ مجھے آپ کے ذریعہ منسٹر صاحب سے افسوس کے ساتھ کہنا پڑ رہا ہے کہ پچھلی برسات میں اس نالہ میں پانی کے بہاؤ میں آکر دو لوگوں کی موت ہوئی تھی، اس میں ایک بزرگ اور ایک بچہ تھا۔ اس کے بعد میں Municipal Commissioner کو وہاں لے جا کر spot inspection کروایا اور تمام آفیسرس کو بتایا۔ نالہ کا کام منظور ہونے کے باوجود آج تک وہ کام شروع نہیں ہوا ہے۔ وہاں پر مقرر کیا ساڑھے تین سو مکانات سڑک کی کشادگی میں لئے گئے ہیں جن میں سے سات یا آٹھ مکانات کے مالکین کورٹ گئے ہیں۔ کورٹ کا بہانہ بنا کر Municipal Corporation کام شروع نہیں کر رہا ہے۔ اس کی وجہ سے پچھلے سال جانی نقصان ہوا ہے۔ اب پھر برسات کا موسم آنے والا ہے۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے خواہش کرتا ہوں کہ یہ بہت important matter ہے ہاشم آباد، چندرائن گٹہ کے نالہ کا کام جلد سے جلد شروع کروایئے۔ اس کے علاوہ رحمت نگر علاقہ Constituency میں ہے اور ستیہ نگر علاقہ بہادر پورہ کشن باغ میں ہے، یہ دونوں علاقے low lying بہادر پورہ areas ہیں جو پانی کی وجہ سے over loaded ہو گئے تھے۔ ہم box drain منظور کروا چکے ہیں۔ آپ ان دونوں کاموں کے لئے Municipal Corporation کو ہدایت دے کر جلد از جلد مکمل کروائیں تا کہ مستقبل قریب کی برسات میں سہولت ہو۔ شکریہ۔

جناب کے۔ تارکا راما راؤ (Janab K.Taraka Rama Rao): اسپیکر میڈم! معظم خاں صاحب نے ہاشم آباد نالہ کے بارے میں جو بتایا، وہ میرے علم میں نہیں تھا۔ میں ضرور اس پر غور کروں گا اور آپ کے ساتھ ایک میٹنگ طلب کر کے جتنا جلد ممکن ہو سکے، کام شروع کرنے کی کوشش کروں گا۔

11.50 ఉ. శ్రీ చెన్నమనేని రమేష్ (వేములవాడ):- అధ్యక్షా, సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు కానివ్వండి, చేనేత రంగ సంక్షోభం కానివ్వండి, గత కొన్ని దశాబ్దాలుగా అక్కడ ఉన్నవాళ్లు చూడటం, ప్రత్యక్షంగా నేను కూడా చూడటం జరిగింది. గత కొంత కాలంగా జరుగుతున్న అభివృద్ధి పథంలో ముఖ్యంగా నిన్న రూ.100 కోట్లతో అపరెల్ సూపర్ హబ్‌ను గౌరవ మంత్రి కేటీఆర్ గారి నాయకత్వంలో ప్రారంభించడం చాలా గొప్ప పరిణామంగా నేను భావిస్తున్నాను. 30వేల మందికి, ముఖ్యంగా మహిళలకు అక్కడ ఉపాధి కల్పించే విధంగా అంటే వ్యాల్యూ అడిషన్ జరిగే కార్యక్రమం మొదటిసారిగా ఒక సంక్షోభం నుంచి చేనేత కార్మికులు బయటకు వచ్చే విధంగా పరిశ్రమలు వస్తున్నాయి. ఇది వ్యవసాయ రంగంలో కూడా జరుగుతున్నదనేది ఫుడ్ ప్రాసెసింగ్‌లో మనం చూస్తున్నాము. అక్కడే ఉద్యోగాలు వస్తాయి కాబట్టి ఈ విషయాన్ని నేను మనస్ఫూర్తిగా ఈ సభలో చెప్పాలనుకున్నాను. ఎందుకంటే, సంక్షోభంలో ఉన్న సిరిసిల్లకు ఒక అద్భుతమైన అవకాశం వచ్చినందున 30వేల మంది నేతన్నలకి ప్రత్యక్షంగా, పరోక్షంగా కలిగే ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగింది. అంతేకాకుండా అక్కడ దగ్గరలో ఉన్నటువంటి గ్రామాలలోని వారికి, ముంపుకు గురైన వారిలో ఉపాధి లేనివారికి కూడా ఉపాధి కల్పిస్తామని గౌరవ మంత్రివర్యులు ఇదివరకే మాట ఇచ్చారు. దానిని కూడా వారు పరిశీలించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, చెన్నమనేని రమేష్ గారు ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉండే వారికి కూడా ఉపాధి కల్పించాలని కోరారు. తప్పకుండా ఆ కార్యక్రమాన్ని వారితో కలిసి చేస్తాము.

శ్రీ బానోత్ శంకర్ నాయక్ (మహబూబాబాద్):- అధ్యక్షా, ఈ ప్రశ్న ఐ.టి శాఖ మంత్రి గారికి సంబంధించినది. గత పాలకుల చేత, గత ప్రభుత్వాల చేత మా మునిసిపాలిటీ చాలా అణచివేయబడింది. సైడ్ డ్రెయిన్స్ గానీ సి.సి రోడ్లు గానీ లేక స్లమ్ ఏరియాలలో చాలా ఇబ్బందికరంగా ఉన్నది. మాకు దయచేసి రూ.50 కోట్లు మంజూరు చేయవలసిందిగా ఐ.టి శాఖ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఎస్సారెస్పీ నుంచి మా నియోజకవర్గానికి త్రాగునీటిని విడుదల చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, శంకర్ నాయక్ గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన మొత్తంలో నిధులు విడుదల చేస్తాము.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. ఈ ప్రశ్న విద్యుత్ శాఖా మంత్రిగారికి సంబంధించినది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో 23,667 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరందరినీ పర్మినెంట్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్.పి.డి.సి.ఎల్ వంటి వాటిల్లో పనిచేస్తున్న వారు 2017లో 13 సంఘాలుగా ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయడంతోబాటు వేతనాలు పెంచాలనే విన్నపాన్ని ఆనాడు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. దీని గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా శాసనసభలోనే హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఏ ఒక్కరినీ పర్మినెంట్ చేయలేదు. వారికి ఉద్యోగ భద్రత గానీ రక్షణ గానీ లేకుండా చాలా అయోమయ పరిస్థితులలో గందరగోళంలో ఉన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు సభలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సున్నం రాజయ్య గారు లేవనెత్తిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాను.

MADAM DEPUTY SPEAKER:- Now, the House is adjourned Tea break for 15 minutes.

(The House then adjourned at 11-54 a.m. for Tea)

12.20 మ. (The House re-assembled at 12-26 P.M. of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair).

MR.SPEAKER:- Please resume your seats. Now, discussion on Motion of thanks on the Governor's Address.

గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై –చర్చ

శ్రీ జి. కిషన్ రెడ్డిః- అధ్యక్షా, 2018-19వ సంవత్సరపు బడ్జెట్ సమావేశాల సందర్భంగా గౌరవనీయులైన గవర్నరు గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, ఎన్నో బలిదానాల పునాదులపై మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ప్రజలు చేసిన బలిదానాలను, పోరాటాలను, అమరవీరులను నిరంతరం స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత మన తెలంగాణ ప్రభుత్వంపై, తెలంగాణ ప్రజలపై ఉంది. ఏ లక్ష్యాల కోసమైతే తెలంగాణను తెచ్చుకున్నామో, ఆ లక్ష్యాలను ఖచ్చితంగా చేరుకునే ప్రయత్నం మనందరం చేయాలి. ఏ ప్రజాస్వామ్య స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించామో, ఆ ప్రజాస్వామ్యాన్ని పదిలపరుచుకుని, వాటిని ప్రతి క్షణం జ్ఞప్తికి తెచ్చుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. నిరంతరమైన పోరాటంతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఆదర్శంగా పరిపాలన జరగాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. 2014వ సంవత్సరంలో టి.ఆర్.ఎస్. పార్టీకి మెజారిటి వచ్చినప్పటికీ – మేము మాత్రమే హీరోలము, తెలంగాణ పోరాటం చేసినప్పటికీ మిగతా వారందరూ జీరోలు – అనే విధంగా ఈ రోజు ప్రభుత్వ వ్యవహారం ఉంది. అది మంచిది కాదు. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ప్రతి వ్యక్తిని, తెలంగాణలోని ప్రతి వ్యక్తిని గౌరవించి, ఆ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరిని కలుపుకుని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మనవి చేస్తున్నాను. గవర్నరు గారు గత సంవత్సరం 29 పేజీల ప్రసంగాన్ని చేశారు. కానీ, ఈ సంవత్సరం ఆ ప్రసంగం 18 పేజీలకే కుదించుకుపోయింది. అనగా ఈ సంవత్సరం 11 పేజీల ప్రసంగం తగ్గింది. గవర్నరు ప్రసంగం సందర్భంగా ప్రశాంతత తగ్గింది. ఇప్పుడు సభలో సభ్యులు తగ్గారు. ప్రసంగంలో వాడి, వేడి, ఉత్సాహం తగ్గి, ఉద్రిక్తత మాత్రం పెరిగింది. ఈ ప్రసంగంలోని మొదటి పేజీలోని రెండవ లైనులో "బంగారు తెలంగాణ లక్ష్యాన్ని సాధించడానికి విధానాలను రూపొందించడం కోసం, బడ్జెటు సమావేశాల్లో గౌరవ సభ్యుల చర్చలు నిర్మాణాత్మకంగా, ఉపయుక్తంగా ఉంటాయని నేను విశ్వసిస్తున్నాను" అని గవర్నరు గారు ప్రసంగించారు.

12.30 మ. ఈ సభలో బంగారు తెలంగాణ సాధనలో మన చర్చలుండాలని మనందరికి గవర్నరు గారు ఆదేశించారు. బంగారు తెలంగాణ ద్వారా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం ఉండాల్సిన అవసరం ఉందనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు పదే పదే చెప్పిన విషయాన్ని మనవి చేస్తున్నాను. బంగారు తెలంగాణ అంటే నిర్వచనమేమిటి, బంగారు తెలంగాణ మతలబ్ ఏమిటి? పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం బంగారు తెలంగాణనా, ఈ విషయాన్ని పార్టీలకతీతంగా ఏ పార్టీకి ఆ పార్టీ ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వం దృష్టికి, సమాజం దృష్టికి తీసుకొచ్చే విధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేని పరిస్థితి తెలంగాణలో ఉందంటే, అది బంగారు తెలంగాణ ఏవిధంగా అవుతుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజలలో, ప్రజాస్వామ్యవాదులలో తీవ్రమైనటువంటి నిరాశ, నిస్పృహ, బాధ ఈరోజు ఉన్నది. ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు తమ తమ సమస్యల మీద ప్రభుత్వాన్ని విమర్శిస్తాయి. తమ కష్టాలు పరిష్కారం కావాలని కోరుకుంటాయి. అటువంటి దానిని ప్రభుత్వం సానుకూలంగా తీసుకోవాల్సిన బాధ్యత ఉంది. కానీ, ఈరోజు ఆ పరిస్థితి లేదు. అనేక సందర్భాలలో ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్న భాష రాజకీయాలకు అతీతంగా ఉంది. బంగారు తెలంగాణలో అటువంటి భాష ఎందుకు వాడుతున్నామని అందరు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాలంటే దిగజారే పరిస్థితిని తెలంగాణ రాష్ట్రంలో కల్పిస్తున్నాము. అది మంచి సాంప్రదాయం కాదు. ఎవరిని విమర్శించినా అంటే, ఒక ముఖ్యమంత్రిని విమర్శించినా, ఒక ఎమ్.ఎల్.ఎ.ని విమర్శించినా, ఒక ప్రధాన మంత్రిని విమర్శించినా, విమర్శించేటప్పుడు ఒక పద్ధతిగా ఉండాల్సిన అవసరం ఉంది. విమర్శించే అధికారం అందరికీ ఉంది. విమర్శించాలి. కానీ, వాడే భాష ఏ విధంగా ఉంది, ఆ పదాలు ఏ రకంగా ఉన్నాయి అనేది చూసుకోవాల్సిన అవసరం ఉంది. మనం తెలంగాణలో నేర్చుకున్నది ఇదా, బంగారు తెలంగాణలో ఇటువంటి భాష ఉపయోగించడం మంచిదా అని నాతో సహా అందరం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వము ప్రజలు ఎన్నుకున్నటువంటి ప్రభుత్వం. ముఖ్యమంత్రి గారు ప్రజలచే, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడ్డారు. కాబట్టి, మా ముఖ్యమంత్రి గారు ఇలా ఉండాలి, మా ముఖ్యమంత్రి గారు ఇలా పరిపాలన చేయాలి అనుకునే హక్కు తెలంగాణలో ఉన్న ప్రతి పౌరునికి ఉన్నది. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో,

ముఖ్యంగా ఈరోజు టి.ఆర్.ఎస్. పార్టీని కాదని ప్రతిపక్షాలైన మమ్మల్ని గెలిపించారు. కాబట్టి, ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులు విమర్శనాత్మకంగా ఉన్నా, తప్పుగా ఉన్నా, వాటిని ఎత్తి చూపాల్సిన బాధ్యత ప్రజల తరఫున మాపై కూడా ఉంది. ఈ చట్ట సభల్లో ప్రజల తరఫున మాట్లాడే అవకాశాన్ని డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ ప్రతిపక్షాలకు కల్పించారు. ఈ చట్ట సభలు పెట్టిందే అందుకు. ప్రపంచమంతా వేరే విధంగా ఉండొచ్చు కాని, చట్టసభల్లో ప్రతిపక్షాలకు రూపకల్పన చేసి తప్పులను ఎదుర్కొనే అవకాశం బాబా సాహెబ్ అంబేడ్కర్ మనకు కల్పించారు. కాని ఈరోజు కొంత మంది రాజకీయ నాయకులు దిగజారి మాట్లాడుతున్నారు. దిగజారి మాట్లాడడమే హీరోఇజం అని అనుకుంటున్నారు. కానీ, ఎవరైనా సరే, హీరోఇజమ్ అనుకోవడం మంచిది కాదు. ఈ విధమైన ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారు. కొంత మంది యువత పత్రికల్లో తిట్టినప్పుడు హెడ్ లైన్లలో రావచ్చు. ప్రజలు దీనికి అనుకూలంగా లేరనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

(గవర్నరు గారి ప్రసంగం మీద మాట్లాడండని శ్రీ టి. హరీష్ రావు అన్నారు.)

నేను మీ పేరు తీయలేదు. గుమ్మడి కాయ దొంగలంటే భుజాల వెనుక చూసుకుంటున్నారు. నేను ఎవరిని గురించి మాట్లాడలేదు, ఎవరి పేరు చెప్పలేదు, ప్రజలు మిమ్ములను కూడా తిడుతున్నారని నేను చెప్తున్నాను. ప్రతిపక్షాలది కూడా తప్పు. వారిని కూడా తిడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- సమయాన్ని సద్వినియోగ పరుచుకోండి.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి:- మాట్లాడద్దంటే వెళ్లిపోతాను, కొంత మందిని పంపించేశారు. మమ్మల్ని కూడా పంపించేయండి పోతాము. ఇది ఏం పద్ధతి సార్, శాసన సభా వ్యవహారాల మంత్రి ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:- కిషన్ రెడ్డి గారు, మీ సమయాన్ని మీరు సద్వినియోగపరచుకోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, బంగారు తెలంగాణ విషయంలో.....

(అధికార పార్టీ నుండి కొంత మంది సభ్యులు అంతరాయం చేశారు.)

(బి.జె.పి. పార్టీ తరఫు నుండి శ్రీ చింతల రామచంద్రా రెడ్డి నిలబడి అధికార పార్టీ సభ్యుల తీరు వల్ల అభ్యంతరం తెలిపారు.)

మిస్టర్ స్పీకర్:- రామచంద్రా రెడ్డిగారు కూర్చోండి. Please silence.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, బంగారు తెలంగాణ విషయంలో ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి వైఖరి ఏ మాత్రం ప్రజాస్వామ్య బద్ధంగా లేదనే విషయం చాలా స్పష్టంగా నేను మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. గతంలో ఎమర్జెన్సీ ఉన్న సమయంలో నేను ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్నాను. నేనైతే చూడలేదు. విన్నాను, తరువాత ఎమర్జెన్సీ గురించి చదువుకున్నాను. కానీ, ఈ రోజు ఎమర్జెన్సీ విషయాలు చూస్తున్నాను. ఈరోజు చూస్తున్న విషయాలు ఎమర్జెన్సీని తలపించే విధంగా ఉన్నాయి. ఉదాహరణకు పార్టీ ఫిరాయింపులు కావచ్చు, అక్రమ కేసులు కావచ్చు, ప్రసార సాధనాల నిర్బంధం కావచ్చు, ధర్నా చౌక్ ఎత్తివేయడం కావచ్చు. చివరకు నిరుద్యోగులు ధర్నా చేయడానికి కూడా అవకాశం లేదు. ఇదే శాసన సభా సమావేశాల్లో మా పార్టీ యువజన విభాగం హైదరాబాదులో నిరుద్యోగ సమస్య విషయమై ధర్నా చేస్తామంటే, అదిలాబాదులో, ఆసిఫాబాదులో ఉన్నటువంటి వారిని గృహ నిర్బంధం చేశారు. ఇదెక్కడి సాంప్రదాయం? నిన్న కాకమొన్న బి.జె.పి. సిటి పార్టీ పిలుపునిస్తే మా ఇంటి ముందు 50మంది పోలీసులను పెట్టి, మమ్మల్ని గృహ నిర్బంధం చేశారు. ఆ కార్యక్రమానికి మేము పోవాల్సింది కూడా కాదు. సిటి పార్టీ వాళ్లు తీసుకున్న నిర్ణయానికి మమ్మల్ని ఎందుకు గృహ నిర్బంధం చేయాలి? గౌరవ స్పీకరు గారూ, మా హక్కులను కాపాడే బాధ్యత మీ మీద ఉంది. మంద కృష్ణమాదిగ గారిని అరెస్ట్ చేసి, రెండు సార్లు కేసు పెట్టి జైల్లో పెట్టారు. రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపడం .....

(అధికార పార్టీ నుండి కొంత మంది సభ్యులు అంతరాయం చేశారు.)

నిన్న ఎమ్.ఎల్.ఏల బర్తరఫ్‌లు, సస్పెన్షన్స్ కూడా జరిగాయి. తప్పకుండా ఆ మాట మాట్లాడకపోతే అది నాకు న్యాయం కాదు. ఇంకా కొంత ఆలోచించి, ఇంకొంత సమయం తీసుకుని చర్చించి, మరింత చర్చించి వీడియోలు చూసిన తరువాత ఈ విధంగా చేశాము, ఈ విధంగా నిర్ణయం తీసుకుంటామని మా అందరికీ చెప్పి ఉంటే ఇంకా బాగుండేదనే విషయాన్ని చెప్పాల్సిన బాధ్యత మాపై ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తెలంగాణ రాక ముందు తెలంగాణ ప్రజలకు ఇనుప సంకెళ్లు ఉండేవి. మన బంగారు తెలంగాణ వచ్చిన తరువాత బంగారు సంకెళ్లను వేస్తున్నారు. గతంలో తెలంగాణ రాకముందు కాళ్లకు మాత్రమే ఇనుప సంకెళ్లు వేసేవారు. కానీ, ఈరోజు బంగారు తెలంగాణ వచ్చిన తరువాత కాళ్లకే కాకుండా చేతులకు కూడా సంకెళ్లు వేస్తున్నారు. పిడికిలి బిగించి తమ సమస్యల మీద నినదించే వాళ్లకు, రైతులతో సహా బంగారు సంకెళ్లు వేస్తున్నారు. బంగారు సంకెళ్లు వచ్చాయని మురిసిపోవాలో, ఇనుప సంకెళ్లు పోయాయని సంతోషపడాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. తమ

సమస్యలను నివదించే గొంతులకు సంకెళ్లు వేస్తున్నారు. రాసే కలాలకు, కూకారులకు, వార్తలు వ్రాసే వార్తా పత్రికలకు, వార్తలు ప్రసారం చేసే ప్రసార మాధ్యమాలకు సంకెళ్లు వేస్తున్నారు.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, దేశంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో అమలౌతున్న నిర్బంధం గురించి గౌరవ బి.జె.పి.ఫ్లోర్ లీడర్ గారు ప్రస్తుతం ఇక్కడ మాట్లాడుతున్నట్లుగా నాకు అనిపిస్తున్నది. "దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య విలువలను, రాజకీయ విలువలను కాల రాసి, ఏ రకమైన స్వాతంత్ర్యం లేని పరిస్థితుల్లో ఎక్కడికక్కడ విద్యార్థుల పైన, దళితుల పైన, మైనారిటీల పైన పెద్ద ఎత్తున దాడులు చేస్తూ, కనీసం ఎవరికీ చెప్పుకోవడానికి కూడా అవకాశాలు ఇవ్వకుండా, సభలు, సమావేశాలు పెట్టుకోవడానికి ఎవ్వరికీ అవకాశాలు ఇవ్వకుండా, గవర్నర్ ప్రసంగం మీద మాట్లాడే సమయంలో, నరేంద్ర మోదీ గారు చేస్తున్న పరిపాలన గురించి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతున్నారు". కిషన్ రెడ్డి గారు, బహుశా అక్కడ మాట్లాడాల్సింది ఇక్కడ మాట్లాడుతున్నారా, లేక పొరపాటుగా మాట్లాడుతున్నారా అనేది సరి చేసుకుని మాట్లాడితే బాగుంటుందని చెప్పదలచుకున్నాను.

(ఉప ముఖ్యమంత్రి గారు మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలని చింతల రామచంద్రా రెడ్డి గారు అన్నారు.)

12.40 మ. తెలంగాణ రాష్ట్రం కేసిఆర్ గారి నాయకత్వంలో అత్యంత ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగిస్తున్నది. ప్రభుత్వ పరంగా, ప్రజలందరూ సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు అనుభవిస్తున్నారు, కనుకనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన ప్రతి ఎన్నికల్లో కూడా టి.ఆర్.ఎస్. పార్టీకి, కేసీఆర్ నాయకత్వానికి ప్రజలు పట్టం కట్టారన్న విషయాన్ని మర్చిపోవద్దు. హైదరాబాద్ మహానగరంలో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, బిజేపి పార్టీకి కాస్తో కూస్తో పలుకుబడి వుందని చెప్పుకునే ఈ మహానగరంలో, ఎన్నికల విషయంలో ఏమి జరిగిందనే విషయాలు కిషన్ రెడ్డిగారికి తెలుసు. కిషన్‌రెడ్డి గారు భ్రమలో వుండి మాట్లాడితే ఎలా, ప్రజలు అన్నిటినీ గమనిస్తున్నారు. మీ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టినదేమిటో, కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకువచ్చిన నిధులు ఏమిటో, మంజూరు చేయించిన పథకాలు ఏమిటో, తద్వారా తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా మారడానికి, మీరు అందించిన సహకారమేమిటో అందరికీ తెలుసు. కేంద్ర ప్రభుత్వ తీరును ప్రతిబింబించే విధంగా ఇక్కడ మాట్లాడితే, వినడానికి అందరూ సిద్ధంగా లేరని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- పది నిమిషాల్లో ముగించండి. మీకు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకుని చెప్పదలచుకున్న విషయాలను చెప్పండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడేందుకు అవకాశాన్ని మరల కల్పించండి లేదా మంత్రి గారు మాట్లాడిన మాటల్ని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం గురించి, సభలో లేని సభ్యుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారి ప్రభుత్వ పరిపాలన గురించి, ఉప ముఖ్యమంత్రి గారు అవాస్తవాలు మాట్లాడారు. మాట్లాడిన అవాస్తవాలను సరిచేసి చెప్పుకునేందుకు అదనంగా సమయాన్ని కోయించాల్సిన బాధ్యత మీపై వున్నది, లేకపోతే ఉపముఖ్యమంత్రి గారు మాట్లాడిన మాటల్ని రికార్డుల నుంచి తొలగించండి. బాంబేలో 50వేల మంది రైతులు పాదయాత్ర చేస్తే గౌరవ ప్రదంగా సిటీ సెంటర్ వరకు వారిని తీసుకువచ్చి.....

(కొంతమంది టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, మహారాష్ట్రలో రైతుల పాదయాత్ర ఎవరికి వ్యతిరేకంగా చేశారని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా .....

(బిజేపి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి:- సభలో మేమెందుకు, మీరే మాట్లాడుకోండి..... ఇదేమి ప్రజాస్వామ్యం. సభలో నరేంద్ర మోడి గారు లేరు. దేశంలో నరేంద్ర మోడి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడైనా మైనారిటీలపై దాడులు జరిగినా, కర్ఫ్యూలు పెట్టిన సందర్భాలను నిరూపించాలని కోరుతున్నాను. ఎక్కడ కూడా మైనారిటీలపై దాడులు లేవు, కర్ఫ్యూలు లేవు, వంద శాతం మైనారిటీలు వున్న ప్రాంతమైన ఉత్తర ప్రదేశ్‌లో ఎమ్.ఎల్.ఎ సీట్లు గెలిచింది. 80శాతం క్రిస్టియన్‌లు వున్న ప్రాంతంలో కూడా బిజేపి పార్టీ గెలిచింది. కానీ, ఈ విధంగా దాడులు జరుగుతున్నాయని మాట్లాడటం ఏమిటని అడుగుతున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ సైలెన్స్. సమయాన్ని సద్వినియోగం చేసుకోండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి విరుద్ధంగా పని చేస్తున్నదని ఏ కుల సంఘాన్ని అడిగినా, ఏ ఒక్కవిద్యార్థి సంఘాన్ని అడిగినా, ఏ కార్మిక సంఘాన్ని అడిగినా చెబుతారు. ఈ ప్రభుత్వం ఎందుకు ధర్నా చౌక్‌ను ఎత్తి వేసిందో, మీ గుండెలపై చేయి వేసుకుని చెప్పండి. రైతులకు బేడీలు వేసి జైళ్లకు పంపిన విషయాలు వాస్తవాలు కాదా? సంకెళ్లు వేసిన సంఘటనలు అందరూ చూశారు. వాస్తవ పరిస్థితుల్ని నేను వ్యక్తం చేస్తున్నాను. బంగారు తెలంగాణ సాధనకు అనుగుణంగా చర్చలు జరగాలని గవర్నరు గారు చెప్పారు. బంగారు తెలంగాణకు

విరుద్ధంగా మీ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నది. నేను చెబుతున్న విషయాలు మీరు కావాలంటే సానుకూలంగా తీసుకోండి, లేదంటే ప్రజలే నిర్ణయిస్తారు. నరేంద్ర మోడీ గారి గురించి ఈ సభలో మాట్లాడితే ఎలా? కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ గారి గురించి మాట్లాడానికి చర్చను పెట్టండి, మేము మాట్లాడడానికి సిద్ధంగా వున్నాము. మీరు విమర్శించదలచుకుంటే విమర్శించండి. మేము విమర్శిస్తాము.

మిస్టర్ స్పీకర్:- మీకు కేటాయించిన సమయాన్ని సద్వినియోగం చేసుకోండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఏ ఎమ్.ఎల్.ఏ గట్టిగా మాట్లాడితే, మరల ఎన్నికల్లో ఎలా గెలుస్తామనే విధంగా మాట్లాడడం, ఇదేమి వద్దని అడుగుతున్నాను. ప్రభుత్వ వైఫల్యాలను, అవకతవకలను ప్రజాస్వామ్య వద్ధతిలో ఎత్తిచూపాల్సిన బాధ్యత మాపై వున్నది. ప్రజలు మీకు అధికారం ఇచ్చినందుకు ఎదురుదాడులతో మాట్లాడుతున్నారు. ప్రతిపక్షాలు ఏ విషయాలు మాట్లాడినా అందులోని మంచిని తీసుకోండి, తప్ప ఎదురుదాడులు చేస్తే సమస్యలు పరిష్కారం కావు. దేశంలో, రాష్ట్రంలో అనేకమంది ఎదురు దాడులు చేసి కనుమరుగయ్యారో మనం చూశాము. ఇది మంచి సాంప్రదాయం కాదు.

రుణ మాఫీ ఇప్పటికీ వూర్తి కాలేదు. రెండు పడక గదుల ఇళ్లు గులాబీ రంగు యొక్కగ్రాఫిక్స్‌లోనే ప్రజలు సంతోషపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. రైతు సమన్వయ సమితుల్ని టి.ఆర్.ఎస్ పార్టీ యొక్క కార్యకర్తలతో నింపారు. బిజేపి కార్యకర్తైన దళిత గ్రామ సర్పంచ్ టి.ఆర్.ఎస్ పార్టీలో చేరనందుకు వేధింపులకు గురి చేస్తున్నారు. వార్డు మెంబర్లుగా గెలిచిన 10మందిలో, ఇప్పటికే 8 మందిని బలవంతంగా ఒత్తిడి చేసి పార్టీ మార్పించారు. ఆ గ్రామంలో 2013-17 వరకు తొమ్మిది మంది గ్రామ సెక్రటరీలను మార్చారు. గతకొన్ని రోజులుగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సుమారు 32లక్షల రూపాయలు బ్యాంకులో వున్నప్పటికీ, ఖర్చు పెట్టనివ్వడం లేదు. వంచాయతీ సెక్రటరీ సంతకం పెట్టడం లేదు. పార్టీ మారకపోతే మీ సంగతి ఇంతే అని తెలిపే తీర్మానం ప్రతులు ఇవి (కాగితాలను చూపుతూ) అధ్యక్షా. ఇదా ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఇదా బంగారు తెలంగాణ? ఎమ్.పిలు, ఎమ్.ఎల్.ఏలు, సర్పంచ్‌లు, మున్సిపల్ ఛైర్మన్‌ల వరకు ఈ రకంగా పార్టీ ఫిరాయింపులు ఏకైక లక్ష్యంగా ఈ రోజు ప్రభుత్వం పరిపాలన చేయడం దేనికి ఆదర్శం? ఏ రకంగా బంగారు తెలంగాణ అవుతుందో చెప్పాల్సిన అవసరం వుంది. మాపార్టీకి చెందినవారు గ్రామ సర్పంచ్‌లుగా వుంటే సహించలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం వుంది. బిజేపి పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్‌లు, "పనుల్ని చేస్తాము మీదే బాధ్యత" అని ఎమ్.ఎల్.ఏలమైన మాతో మొర పెట్టుకున్నారంటే, వారిని ఏ విధంగా వేధింపులకు గురి చేస్తున్నారో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వ వని తీరు ఏ విధంగా వుందో తెలియజేసేందుకు ఈ సంఘటన ఒక ఉదాహరణ అని తెలియజేస్తున్నాను. అదేవిధంగా మహారాష్ట్రలో రైతులు ధర్నా చేసినప్పుడు, ఆ ప్రభుత్వం మంచినీళ్లతో సహా అన్నిటినీ ఏర్పాటు చేసి, ఆరుగురు మంత్రులు, రైతులకు గల సమస్యలను పరిష్కారం చేసి, గౌరవ ప్రదంగా బస్సుల్లో ఎక్కించి వారి వారి గ్రామాలకు పంపిన చరిత్ర బి.జే.పి పార్టీ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను.

(కొంతమంది టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఈ రోజు రాష్ట్రానికి 65సంవత్సరాల పాటు 16 ముఖ్యమంత్రులు పరిపాలన చేసిన సందర్భాల్లో, వారు చేసిన అప్పు దాదాపు 62వేలకోట్ల రూపాయలు అని తెలియజేస్తున్నాను. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాల్లో 12వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో వున్న రాష్ట్రం, ఈ రోజు సుమారు రెండు లక్షల కోట్ల రూపాయల వరకు అప్పుల్లోకివెళ్లిందంటే అందరూ ఆలోచన చేయాలి. ఇంకా మాటలతో కోటలు కట్టి, అడ్వటైజ్‌మెంట్లను ఆయుధాలుగా చేసుకుని వబ్బం గడుపుకుంటే, ప్రజలు చూస్తూ వుండరనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రైతాంగ సమస్యలు కావచ్చు, కరవు గురించి కానీ, త్రాగునీటి ఎద్దడి గురించి కానీ, రైతుల ఆత్మహత్యల గురించి కానీ, రైతులు వండించిన పంటకు గిట్టుబాటు ధరకు సంబంధించిన విషయాలు గానీ గవర్నరుగారి ప్రసంగంలో లేకపోవడం చాలా దురదృష్టకరం.

(కొంతమంది టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

12.50 మ. మిగతా రాష్ట్రాల వాళ్లు అనేకమైన రైతు ఉత్పత్తులకు బోనస్ ఇస్తున్నారు. మీరు ఒక్క రూపాయి అయినా బోనస్ ఇచ్చారా? ఎందుకు బోనస్ ఇవ్వరు? కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇస్తున్నది. మధ్యప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వం కూడా బోనస్ ఇస్తున్నది. ఈ రోజు గిట్టుబాటు ధర రాకపోతే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏడవడం, దెప్పిపొడవడం, కేంద్రాన్ని ఆడిపోసుకోవడం వంటివి చేస్తున్నది. మనది మిగులు బడ్జెట్‌తో ధనిక రాష్ట్రమైనప్పటికీ రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు దొరక్క ఆందోళనలు, ఉద్యమాలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులకు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవల్సినటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉన్నది. నిరుద్యోగ సమస్య గురించి ఇంతకు ముందే చెప్పాను. మా పార్టీ యువజన విభాగం ధర్నా చేయడానికి ప్రయత్నిస్తే ధర్నా చేయనివ్వరు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆందోళన చేస్తే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తారు. కాబట్టి నిరుద్యోగ సమస్య మీద

ఈ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది? ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను ఎందుకు భర్తీ చేయడం లేదు? కొత్త ఉద్యోగాల గురించి కాకుండా ఉన్న ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేసేటువంటి వరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదు. నోటిఫికేషన్ ఇవ్వడం, క్యాన్సల్ చేయడం వంటి పద్ధతి ప్రభుత్వానికి ఒక తతంగంలా మారిపోయింది. నిరుద్యోగ సమస్య విషయంలో తీవ్రమైనటువంటి అసంతృప్తి యువకుల్లో ఉంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు ప్రభుత్వం ఇవ్వలేకపోతున్నది. ఈ రాష్ట్రంలో అనేకమంది పేదలు గృహాలు లేకుండా ఇబ్బందులకు గురౌతుంటే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లవధకం అందని ద్రాక్షపండులాగ ఈ తెలంగాణలో మారిపోయిందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వం వాళ్లవాటా ప్రకారం రెండు లక్షల గృహాలకు నిధులను ఇచ్చింది, ఆ ఇళ్లను కూడా ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయం గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోవడం వలన తెలంగాణ పేద ప్రజలు తీవ్రమైనటువంటి అసంతృప్తిలో ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.

విశ్వవిద్యాలయాలు, విద్యారంగం సమస్యలు కేజీ టు పీజీ వంటి అంశాలు కూడా గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోవడం బాధాకరం. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సారాల్లో ఒక్క టీచర్ పోస్టుకు కూడా నియామకాలు జరగలేదు. ఒక్క లెక్చరర్, ప్రొఫెసర్ పోస్టును కూడా భర్తీ చేయలేదు, విశ్వవిద్యాలయాల్లో 70శాతం ఖాళీలు ఉన్నాయి. నేను ఇటీవల కొన్ని విశ్వవిద్యాలయాలను విజిట్ చేసి వచ్చాను. పాలమూరు విశ్వవిద్యాలయంలో 23 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. మిగతా వారంతా కాంట్రాక్టు పద్ధతి ద్వారా పని చేస్తున్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌లో ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. యూనివర్సిటీలకు న్యాక్ గుర్తింపు రావాలంటే 80శాతం పర్మినెంట్ పోస్టులు ఉండాలి. అవి కూడా లేవు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అనేక డిపార్ట్‌మెంట్లను క్లోజ్ చేశారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ మహాసభలు హైదరాబాదులో జరగాలి. అత్యంత ప్రతిష్టాత్మకమైనటువంటి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సభలు వాయిదా వేసుకోవాల్సిన వరిస్థితి వచ్చింది. హైదరాబాద్‌లో జరగాల్సినటువంటి సభలు మణిపూర్‌లో ఈ నెల 16వ తేదిన జరగబోతున్నాయి. గౌరవ ప్రధానమంత్రిగారు ఆ సభలను ప్రారంభించబోతున్నారు. ఇది తెలంగాణకు అవమానం కాదా? ఇలాంటి మంచి కార్యక్రమానికి 5000మంది సైంటిస్టులు వస్తున్నారు. అటువంటి హైదరాబాద్‌ను విజిట్ చేసేటువంటి కార్యక్రమం క్యాన్సల్ అయిపోతే వున ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, మన తెలంగాణకు అవమానం కాదా? బంగారు తెలంగాణ అంటున్నటువంటి ప్రాంతంలో ఎందుకు ఈ విధంగా జరిగిందని ఆత్మ పరిశీలనను ఈ ప్రభుత్వం చేసుకుందా అనే విషయాన్ని ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ఈ సంవత్సరం ఇంకా 2107.2కోట్ల రూపాయలు ఇవ్వాల్సినటువంటి అవసరం ఉన్నది. ఒక లక్ష పదకొండు వేల మంది విద్యార్థులకు పాత బకాయిలు చెల్లించాల్సి ఉన్నది. రెండు నెలలు అయితే విద్యా సంవత్సరం పూర్తి అయిపోతున్నప్పటికీ ఇంకా వారికి పాత బకాయిలను ఈ ప్రభుత్వం చెల్లించలేదు.

ప్రభుత్వోద్యోగులు, విలేకరులకు సంబంధించిన హెల్త్ స్కీమ్స్ సరిగ్గా అమలు జరగనటువంటి వరిస్థితి ఉన్నది. అదే విధంగా ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రిస్తామని ఈ ప్రభుత్వం చెప్పినప్పటికీ ఎక్కడ కూడా అమలు కాలేదు. విచ్చలవిడిగా కార్పోరేట్ విద్యాసంస్థలు ప్రజలను దోపిడి చేస్తున్నాయి. ప్రజల ఆదాయాలను ఈ విద్యావ్యవస్థలు కొల్లగొడుతూ ఉంటే మనం కళ్లు అప్పగించి చూస్తున్నాము. ఉద్యమాలప్పుడు ఏమి చెప్పారు అధ్యక్షా, మీరు కూడా ఉద్యమాల్లో పాల్గొన్నారు. కార్పోరేట్ విద్యా వ్యవస్థలకు కళ్లెం వేస్తామని చెప్పినటువంటి వాళ్లము మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంకా విచ్చలవిడిగా ప్రజల మీదకు ఆ యొక్క కార్పోరేట్ విద్యాసంస్థలను మనం తోలామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కిషన్‌రెడ్డి గారు, సమయాన్ని దృష్టిలో పెట్టుకొని కంక్లూడ్ చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- గవర్నర్ గారి ప్రసంగంలో ఈ అంశాలు లేవు. ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీల గురించే మాట్లాడుతున్నాను. దళితులకు మూడెకరాల భూపంపిణీ గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో లేదు. రీడిజైనింగ్, రీటెండరింగ్, రీకాంట్రాక్టింగ్ పేరుతో సాగునీటి ప్రాజెక్టులు ఏ రకంగా పనులు జరుగుతున్నాయో ఒకసారి ఆలోచించాలి. మొత్తం రెండు ప్రాజెక్టులకు మాత్రమే పరిమితమై అనేకమైనటువంటి సాగునీటి ప్రాజెక్టులను నాలుగు సంవత్సరాల నుంచి ఎందుకు ఈ ప్రభుత్వం పూర్తి చేయలేకపోతున్నది? రీడిజైన్ పేరుతో అంచనాలు ఎందుకు పెంచారో చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, డ్రగ్ మాఫియాలు ఇప్పుడు ప్రధానమైన అంశాలుగా ఉన్నాయి. ఈ విషయం నేను చెప్పడం లేదు. డ్రగ్స్ దొరికాయని ప్రభుత్వం 15రోజులు హడావిడి చేసి ఆ విషయాన్ని వక్కు పెట్టేశారు. కొంత మంది మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ యాక్సిడెంట్‌లు చేస్తున్నందున పిల్లలు చనిపోతే 15రోజులు ఆ ఇష్యూ గురించి చర్చలు జరుగుతాయి. నెల రోజుల పాటు టీవీల్లో, పత్రికల్లో మంత్రుల స్టేట్‌మెంట్లు, అధికారులు స్టేట్‌మెంట్లు ఇస్తారు. ఆ తర్వాత

ఆ మద్యం మాఫియా మళ్లీ యధావిధిగా ఉంటుంది. ల్యాండ్ మాఫియాకు సంబంధించి భూమికిసంబంధించి అనేక ప్రాంతాలల్లో ఆక్రమాలు జరుగుతున్నాయి. దాని మీద చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. దానికి సంబంధించి హడావిడి చేసి, ఆ తరువాత మళ్లీ అది యధావిధిగానే జరుగుతుంది. ఇసుక మాఫియాకు సంబంధించి ప్రభుత్వాధికారులు చనిపోతున్నారు. ఇసుకమాఫియా విచ్చలవిడిగా తెలంగాణలో జరుగుతుంటే దానికి సంబంధించి పట్టించుకునే పరిస్థితి లేదు.....

మిస్టర్ స్పీకర్:- క్రిష్ణయ్య గారు మీరు మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- కంక్లూడ్ చేస్తున్నాను సార్.

మిస్టర్ స్పీకర్:- నాలుగు సార్లు రిక్వెస్ట్ చేసి, కంక్లూడ్ చేయమని చెబితే మళ్లీ కొత్త కొత్త అంశాల గురించి మాట్లాడుతున్నారు. ఒక్కనిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, ఐదు నిమిషాలు మాట్లాడుతాను. రైతుల రుణమాఫీ ఎందుకు ఆలస్యం అవుతుందో ఈ ప్రభుత్వం చెప్పాల్సినటువంటి అవసరం ఉంది. రైతుల రుణమాఫీ ఇంకా పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. రీషెడ్యూల్‌చేసినరైతులకు గత సమావేశాల్లో ఇదే సభలో ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. రీషెడ్యూల్ చేసుకున్నటువంటి రైతులందరికీ కూడా రుణమాఫీ చేస్తామని చెప్పారు. మెదక్, అదిలాబాద్ , రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలలో ఆ రుణమాఫీ జరగలేదు.

మిస్టర్ స్పీకర్:- కిషన్‌రెడ్డి గారు, ఒక అంశం గురించి మాట్లాడటానికి అనుమతిస్తే ఇంకా కాగితాలు తీసుకుంటూ.....

శ్రీ జి.కిషన్ రెడ్డి:- అధ్యక్షా, నేను ప్రభుత్వానికి సంబంధంలేని విషయాలు మాట్లాడుతున్నానా?

మిస్టర్ స్పీకర్:- కిషన్‌రెడ్డి గారూ ఒక్క నిమిషంలో పూర్తి చేయండి.

శ్రీ జి.కిషన్ రెడ్డిః- తెలంగాణ విమోచన ఉత్సవాలు జరుపుకోవడం గురించి ముఖ్యమంత్రిగారు, హరీష్‌రావుగారు చాలా గొప్పగా మాట్లాడుతూ మన తెలంగాణ వస్తే మేము తెలంగాణ విమోచన ఉత్సవాలు జరుపుతామని ప్రకటించారు. " ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే లారా మనం తెలంగాణ ఉత్సవాలు జరుపుకోవడానికి అధికారం లేదా, ఈ కాంగ్రెస్ పార్టీనీ కూల్చి మీరు బయటకు రండి " అని చెప్పి రోశయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు నేను చెబుతున్న దానిని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు తెలంగాణ విమోచన ఉత్సవాలు జరపడం లేదు కాబట్టి మీరందరూ బయటకు రండి అని టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను నేను అనాలా, అది పద్ధతా.....

మిస్టర్ స్పీకర్:- క్రిష్ణయ్యగారు మీరు మాట్లాడండి.

(కొంత మంది బిజెపి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

పద్ధతిగా చాలా సార్లు మీకు అప్పీల్ చేశాను. ప్రతిసారి మీకు గుర్తు చేస్తూ ముగించండి అని విన్నవించుకున్నాను. 30, 40 నిమిషాల దాక మాట్లాడిన తర్వాత మళ్లీ ఇదేం వద్ధతి అనే మాట మాట్లాడితే సభను నడపడం ఎట్లా సాధ్యమవుతుంది. క్రిష్ణయ్యగారు మీరు మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి:- ఇన్ని సార్లు మైక్ కట్ చేస్తే ఎలా సార్?

మిస్టర్ స్పీకర్:- మీకు ప్రతిసారి రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు మాట్లాడే అంశంతో ముగిస్తారని ఆశించాను, మళ్లీ ఫైల్ తీసుకొని మాట్లాడటం మొదలుపెడుతున్నారు. సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి. మాట్లాడ్డం కోసమే కదా మీకు అవకాశం ఇచ్చింది.

(కొంత మంది బిజెపి పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

రామచంద్రారెడ్డి గారూ, ఇవ్వాల్సినటువంటి సమయం కంటే ఎక్కువ సమయం ఇచ్చిన తర్వాత మాత్రమే మీకు మధ్యలో గుర్తు చేస్తూ ఆ అంశంతో ముగిస్తారనుకుంటున్నప్పటికీ కూడా మళ్లీ మాట్లాడుతున్నారు. ఒక్కఅంశం మాట్లాడి ముగించండి.

1.00 మ. శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, రైతులకు పావల వడ్డీ ఇవ్వాల్సిన అవసరముంది. అది రైతులకు సకాలంలో చేరిందో లేదో తెలుసుకొని, వడ్డీ మాఫీకి అర్హులున్న రైతులకు వడ్డీ చెల్లించాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా, పాడుపు సంఘాలకు కూడా వడ్డీ మాఫీ రావడం లేదు. వారికి కూడా సకాలంలో వడ్డీ ఇవ్వాల్సిన అవసరముంది. రైతులకు రాష్ట్రప్రభుత్వం నాలుగు శాతం, కేంద్ర ప్రభుత్వం మూడు శాతం చెల్లించాలి. ఆ విధంగా సకాలంలో చెల్లించని కారణంగా వడ్డీ 11 శాతమై రైతుల మీద భారం పడుతోంది. కాబట్టి వడ్డీ మాఫీని రైతుల అకౌంట్‌లో జమ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎస్.సి., బి.సి., మైనారిటీ కార్పోరేషన్లకు గత నాలుగు సంవత్సరాలుగా, అన్ని జిల్లాల్లో ఉపాధి కార్యక్రమాలు కొనసాగించడం జరుగుతున్నది. కాని, కొన్ని కారణాల మూలంగా ఈ కార్పోరేషన్లకు నిధులు అందకపోవడం వల్ల అరకొర నిధులతో ఎస్.సి., బి.సి., మైనారిటీ వర్గాల వారు చాలా ఇబ్బందులకు గరవుతున్నారు. అలాగే ఫసల్ బీమా యోజన పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదు. ఈ అంశాలన్నీ గవర్నర్ గారి ప్రసంగంలో చోటు చేసుకుంటాయని ఆశించడం జరిగింది. కానీ, అవేవి ప్రస్తావనకు

రాలేదు. కాబట్టి రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న అంశాలను ప్రభుత్వం సానుకూలంగా తీసుకొని, సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఎందుకంటే, వచ్చే బడ్జెట్ vote on account budgetగా ఉంటుంది. ఇదే చివరి పూర్తి బడ్జెట్ సమావేశం కాబట్టి, మండల కేంద్రంలో ముప్పై పడకల ఆసుపత్రి, అసెంబ్లీ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను ఎన్ని మండలాల్లో, ఎన్ని అసెంబ్లీ కేంద్రాల్లో కట్టామో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకొని వీటన్నింటిని ఈ సంవత్సరం.....

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ ఆర్. కృష్ణయ్య:- అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. గవర్నర్ గారి యొక్క పదవి రాజ్యాంగబద్ధమైన హోదా కలిగినటువంటి పదవి. కాబట్టి ఒకవైపు అధికార పక్షాలకు, మరోవైపు ప్రతిపక్షాలకు మధ్య వారధిగా ఉంటూ, రెండు వర్గాల ప్రయోజనాలు రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో కాపాడాల్సిన అత్యుత్తమమైన పదవి గవర్నర్ పదవి. అందుకే ఆ పదవిని ఏకపక్షంగా, ఏ రాజకీయ పార్టీ నాయకులు కూడా పోవద్దనే ఉద్దేశ్యంతో సృష్టించారు. కానీ, గవర్నర్ గారి ప్రసంగం చూసినట్లైతే, మూస, సాంప్రదాయ పద్ధతిలో ఉందే తప్ప, ఎలాంటి నూతనత్వంగానీ వినూత్నమైన ఆలోచనలు గానీ ఉన్న విధానం ఆయన ప్రసంగం కనిపించలేదు.

అభివృద్ధి, సంక్షేమం, పరిశోధన అంశాల గురించి గవర్నర్‌గారు మార్గదర్శకాలివ్వాలి. రాష్ట్రపారిశ్రామిక ప్రగతి, వ్యవసాయాభివృద్ధి, విద్యా, ఉద్యోగ మరియు వైద్య రంగం వంటి, వివిధ రంగాల్లో ప్రభుత్వం యొక్కపోకడలు ఎలా ఉంటే బాగుంటాయో సూచించాలి. నూతనత్వం ఒకవైపు గ్లోబల్ కాంపిటీషన్‌కు ధీటుగా, ప్రపంచం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. దీనిపై మన రాష్ట్రాన్ని సమన్వయం చేస్తూ, ఏ విధంగా పోతే బాగుంటుందనే రీతిలో గవర్నర్‌గారు సూచనలు, సలహాలు ఇవ్వాలి. ఇదే సందర్భంలో ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా కాపాడాలి, వ్యక్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యం, భావ ప్రకటన వీటన్నింటిని కాపాడే విధంగా వారి ప్రసంగంలో ఎక్కడ కూడా చోటుచేసుకోలేదు. రాష్ట్రప్రభుత్వం చేస్తున్న పథకాల అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు. అందులో ఎటువంటి వివాదం లేదు. ముఖ్యమంత్రిగారు కొన్ని వినూత్న ఆలోచనలతో కొత్త పథకాలను ప్రవేశ పెట్టే ఆలోచన చేస్తున్నారు.

అలాగే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగున్నాయని చెప్పారు. ఇందిరా పార్క్‌వద్ద గానీ, మరే ఇతర చోట ధర్నాలు చేయనీయకుండా శాంతి భద్రతలు బాగున్నాయంటే దానికి అర్థం ఉందా? ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారు కూడా పాజిటివ్‌గా తీసుకోవాలి. ఎందుకంటే మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్నాము. తల్లి పిల్లకు పాలివ్వలేదని పిల్ల అరుస్తుంది. అంత మాత్రాన పిల్లను తల్లి కోపగించుకోదు, కొట్టదు పాలిచ్చి సంతోష పరుస్తుంది. అలాగే, ముఖ్యమంత్రిగారు రాష్ట్రానికి తండ్రి లాంటివాడు. అంటువంటప్పుడు ప్రజల యొక్క ఆవేదన, అసంతృప్తిని పరిగణనలోకి తీసుకొని వాళ్లను సంతృప్తి పరచాలి కానీ, వారు కొత్త, కొత్త పనులు చేసి, అభివృద్ధి పరుస్తున్నామనే విషయంలో మేము ఎటువంటి వివాదం చేయటం లేదు. మీ యొక్క అంకిత భావాన్ని, అభివృద్ధి ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని 24 గంటలపాటు కష్టపడేతత్వానికి ప్రజల నుండి మన్ననలు పొందినప్పుడే దానికి సార్థకత ఏర్పడి చరిత్రలో నిలుస్తుంది. మీరు ఒకవైపు చరిత్రాత్మకంగా తెలంగాణను సాధించారు. అది ఒక పెద్ద చరిత్ర. మీరు చరిత్ర పురుషులు కానీ, చరిత్రలో చంద్రునికి మచ్చలు ఉండకూడదు. అలా మచ్చలు లేకుండా పరిపాలించినప్పుడే చరిత్రలో నిలుస్తారు. తెలంగాణను సాధించడం ఎంత గొప్ప చరిత్రో అంతకంటే పెద్ద స్టెప్స్ ఉంటే మీ చరిత్ర ఇంకా పెరుగుతుంది. కాని మచ్చలు తెచ్చేటువంటి చరిత్ర సరైనదికాదు. అలాంటివి కొన్ని సందర్భాల్లో వస్తాయి. ఒకవేళ వచ్చినా వాటిని రివ్యూ చేసుకోవాలి. కానీ, గవర్నర్ గారి ప్రసంగంలో రైతులకు రుణమాఫీ చేస్తామనే విషయం ఎక్కడా ప్రస్థావనకు రాలేదు.

అలాగే వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికీకరణ, యంత్రాల వల్ల కూడా దృష్టిసారించాలి. ఒకవైపు ఇరిగేషన్ ప్రాజెక్టులు మరోవైపు మిషన్ కాకతీయ వంటి వాటిని వినూత్నమైన ఆలోచనలతో చేస్తున్న మంచి ప్రాజెక్టులు. అదే సందర్భంలో యాంత్రీకరణ జరుగుతున్నటువంటి వ్యవసాయ రంగాన్ని విదేశాల్లో ఇజ్రాయిల్, చైనా వంటి దేశాల్లో వస్తున్న మార్పులను మన రాష్ట్రానికి కూడా సమన్వయం చేసేటువంటి సూచనలను రాష్ట్రప్రభుత్వం అవలంభిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికిసూచిస్తున్నాను.

అలాగే, పారిశ్రామిక రంగంలో యువ మంత్రిగారు బాగా చొరవ చూపిస్తున్నారు. అయితే మన దగ్గర ఉన్న వనరులను సద్వినియోగపరచుకునే విధంగా పరిశ్రమలు తీసుకొస్తే, మన రాష్ట్రం శీఘ్రగతిన అభివృద్ధి చెందుతుంది కాబట్టి, ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ప్రపంచంలో వ్యవసాయ భూములు లేనటువంటి జపాన్, జర్మనీ వంటి ఇతర దేశాలు అభివృద్ధి చెంది ముందుకు వెళుతున్నాయి. కానీ, అన్ని జల వనరులు, వ్యవసాయ భూమి ఉండి, పారిశ్రామిక, ఖనిజ వనరులు ఉన్న మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే, ఏ పరిశ్రమలు పెడితే బాగుంటుంది, ఎటువంటి స్టెప్స్ తీసుకోవాలి

అనే దాని మీద ఒక రీసర్చ్ వింగ్‌ని పెట్టి ఇక్కడ వనరులను, అభివృద్ధి నిధులను ఇన్వెస్టర్లను తీసుకువచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే విధానం గవర్నర్ ప్రసంగంలో లోపించింది.

రెండవ అంశం ఏమిటంటే, ఎస్సీ, ఎస్టీలకు కొన్ని లోనులు ఇచ్చారు బి.సి.లకు మాత్రం గత నాలుగు సంవత్సరాల్లో ఒకసంవత్సరం మాత్రమే నామ మాత్రంగా ఇచ్చారు. స్కీమును ప్రవేశపెట్టిన వద్ధతి బాగుంది. 80 శాతం సబ్సిడీ ఇస్తామని యం.ఇ.సి. కార్పొరేషన్‌కు 1000 కోట్లు కేటాయించారు. కానీ మార్చి నెల పూర్తి కావస్తున్నా ఇంతవరకు రిలీజ్ చేయలేదు. ఎస్సీ, ఎస్టీ మరియు బి.సి. వర్గాల యొక్క అభివృద్ధి చాలా ముఖ్యమైనది. కాబట్టి, గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమీక్షను ప్రస్తావించవలసిన అవసరం ఉండేది.

1.10 మ. గవర్నర్ ప్రసంగంలో అది లోపించింది. ఎస్‌టి రిజర్వేషన్ గురించి చెప్పాలి. టీఆర్ఎస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్‌లో రిజర్వేషన్ పెంపుదల గురించి పోరాటం చేస్తున్నారు. దానిని అభినందిస్తున్నాను. దానికి మద్ధతు తెలుపుతున్నాను. ఎస్టీ రిజర్వేషన్‌ను మనం ఇక్కడ పెంచుకోవచ్చు. ఒక జీఓ ద్వారా మనం పెంచుకోవచ్చు. బీసీల రిజర్వేషన్ విషయానికి వస్తే పార్లమెంట్‌లో చర్చించాలి. ఎస్టీ రిజర్వేషన్‌ను జీఓ ద్వారా పెంచుకునే అవకాశం ఉంది. ఆరు శాతం నుండి వది శాతం వరకూ ఆ రిజర్వేషన్‌ని పెంచుకునే అవకాశాన్ని రాజ్యాంగం మనకు కల్పించింది. జనాభా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసి రిజర్వేషన్‌ను పెంచుకునే అవకాశం ఉంది. అధికారులతో చర్చించి అది చేయాలి. బీసి రిజర్వేషన్‌ను ఇరవై అయిదు శాతం నుండి యాభై శాతం వరకూ పెంచడానికి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. ఈ రిజర్వేషన్ పెంపుదల విషయాన్ని గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా చూపలేదు. కాబట్టి ఆ విషయమై ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. నిరుద్యోగసమస్య గురించి గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. వది జిల్లాలను 31 జిల్లాలు చేశారు. రాష్ట్రంలో మొత్తం 125 మండలాలు, 25 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి సంస్కరణలు తీసుకొచ్చారు. క్లెరికల్ ఉద్యోగులు లేరు. కంప్యూటర్ ఆపరేటర్లు, సూపరింటెండెంట్లు లేరు. అటువంటప్పుడు ప్రజల వద్దకు పరిపాలన ఎలా వెళ్తుంది. ఫలితాలు ప్రజలకు చేరవు. ఆఫీసులను కొత్తగా ఏర్పాటు చేశారు కానీ, ఆఫీసులలో సరైన సిబ్బంది లేరు. క్లరికల్ కేటగిరీకి సంబంధించిన ఉద్యోగులు లేరు. గత ప్రభుత్వాలు రిక్రూట్‌మెంట్ చేయలేదు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రూప్ 4 ఉద్యోగులను భర్తీ చేస్తుందని అనుకున్నాము. ఏ ఫైల్‌ను పుటప్ చేయాలన్నా క్లరికల్ ఉద్యోగులు అవసరం. కొత్త ఆఫీసులలో, పాత ఆఫీసులలో క్లరికల్ ఉద్యోగుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మూడు రోజులు బీసీల గురించి చర్చ చేయడం జరిగింది. అనేక తీర్మానాలు చేశాము. అది చారిత్రాత్మకమైన విషయం. గతంలో ఎప్పుడూ ఆ విధంగా జరగలేదు. ఆ చర్చల ఫలితాలు గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా కనిపించలేదు. చర్చల సందర్భంగా చట్టసభలో బీసీల రిజర్వేషన్ గురించి మాట్లాడడం జరిగింది. బీసీల ప్రాతినిధ్యం చట్టసభల్లో చాలా తక్కువగా ఉంది. 31 జిల్లాలను తీసుకుంటే, 20 జిల్లాలలో కనీసం ఒక్కబీసి ఎంఎల్ఏ లేరు. ఆ విషయాలు గవర్నర్ ప్రసంగంలో లేవు. గవర్నర్ పోస్టు చాలా కీలకమైనది. గవర్నర్ గారు, రాసి ఇచ్చింది చదవడమే కాకుండా ప్రభుత్వాన్ని గైడ్ చెయ్యాలి. ఆయన రాజ్యంగబద్ధమైన హోదాలో ఉన్నారు. కాంగ్రెస్, బీజేపి, టీఆర్ఎస్ పార్టీలలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రభుత్వం బుల్‌డోజ్ చెయ్యడానికి ప్రయత్నిస్తారు. ఆధిపత్యం కొనసాగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంటుంది. మనకు రాజ్యాంగం ఉంది, ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉంది, ఆ ప్రకారం గైడెన్స్ ఇవ్వవలసిన బాధ్యత గవర్నర్ గారి పైన ఉంది. ఆయన ఉపన్యాసంలో ఆ స్ఫూర్తి లోపించిందని మీ ద్వారా సభాముఖంగా మనవిచేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసి సామాజిక న్యాయం లోపించిన విషయమై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య:- అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించడానికి అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నందుకు వారికి కూడా ధన్యవాదాలు. గవర్నర్ ప్రసంగం రాష్ట్రదశ, దిశను మార్చే ఒక విధాన పత్రం. రాష్ట్ర జనాభాలో 93 శాతంగా ఉన్న సామాజిక, శ్రామిక వర్గాల అభివృద్ధికి ఈ విధాన పత్రం ఉపయోగంగా లేదని నేను భావిస్తున్నాను. తెలంగాణలో గడచిన మూడున్నర, నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు వమ్ము అయ్యాయి. గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పిన విధంగా సమ్మిళిత అభివృద్ధి జరగలేదు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే అత్యధిక సంఖ్యలో ఉన్న సామాజిక వర్గాలకు సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి జరగాలి. అందుకే ఈ రాష్ట్రానికి ఒక ప్రత్యామ్నాయం అవసరం. ఆ ప్రత్యామ్నాయ విధానాల వల్లే రాష్ట్ర ప్రజలకు సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి జరగగలదని మా నమ్మకం. మీరు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేకపోయారు. ప్రతి ఏటా బడ్జెట్‌లో చేసిన కేటాయింపులను పూర్తిగా ఖర్చు చేయలేకపోయారు. వాగ్దానాలను అమలు చేయాలని కోరుతున్నాను. రాష్ట్రంలో 1 లక్ష 30 వేల మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరిని

రెగ్యులరైజ్ చేస్తామని, రాష్ట్రంలో ఆ పదమే వినపడకూడదని చెప్పారు. కానీ అమలు చేయలేకపోయారు. కనీస వేతనాలు అమలు చేయాలని, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, వారికి పీఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా చట్టబద్ధహక్కులు కల్పించాలని కోరుతున్నాను. సింగరేణిలో ఎనిమిది వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరి శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. గతంలో ముఖ్యమంత్రి గారు, వీరు సంస్థలో లేనేలేరని అన్నారు. అది సరైనది కాదు. వీరికి కోల్ ఇండియా సంస్థ వేతనాలను వర్తింప చేయాలని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో కాంట్రాక్టు కార్మికులకు ఇస్తున్న బోనస్‌ను వీరికి కూడా ఇవ్వాలని కోరుతున్నాను. విద్యుత్ స్టోర్‌లలో లోడింగ్, అన్‌లోడింగ్ బరువులు మోసే 200 మంది వర్కర్లు 20-30 ఏళ్ల నుండి పనిచేస్తున్నారు. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, ట్రాన్స్‌కో కార్మికుల మాదిరిగా జీతాలు ఇవ్వాలి, వాళ్లను రెగ్యులరైజ్ చెయ్యాలి. మొత్తం 63 స్కీమ్‌లలో మూడు లక్షల మంది పనిచేస్తున్నారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, ఐకేపి, విఓఏ, సర్వశిక్ష అభియాన్, ఉపాధి హామీ, 104,108 కస్తూరిబా విద్యాలయాలు, యుహెచ్‌సి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టు, బ్యాంక్ మిత్ర, గోపాల మిత్ర, ఆరోగ్య మిత్ర, స్వచ్ఛ కార్మికులకు సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం రూ. 18,000/- వేతనం ఇవ్వాలి. పీఎఫ్, ఈఎస్ఐలను వర్తింపచేయాలి. నాలుగవ తరగతి ఉద్యోగులుగా వారికి గుర్తింపు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలి. కాలపరిమితి పూర్తి అయిన జీఓలను సవరించి, కొత్త జీఓలు ఇచ్చి, వారికి కనీస వేతనాలు అమలు జరిగేలా చూడాలి. దీనితో ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి. వారికి కనీస వేతనాలు ఇవ్వాలి. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 3200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారికి ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్నారు. అది అమలు జరగడం లేదు. ఆత్మహత్యలను నివారించాలి. రుణమాఫీ సమగ్రంగా జరగాలి. వడ్డీ మాఫీ చెయ్యాలి. ప్రభుత్వం రైతులకు పెట్టుబడిగా ఎకరానికి ఇస్తున్న ఎనిమిది వేల రూపాయలను కౌలు రైతులకు వర్తింపచేయాలి.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషంలో ముగించండి.

1.20 మ. | శ్రీ సున్నం రాజయ్య:- ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌ను సక్రమంగా అమలు జరపాలి. ఎందుకంటే ఆ నిధులు డైవర్ట్ కాకుండా ఎస్.సి, ఎస్.టిలకే ఖర్చు చేయాలి. అట్లాగే దళితులకు మూడెకరాల భూపంపిణీకి సంబంధించిన ప్రస్తావన గవర్నర్ గారి ప్రసంగంలో లేదు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని కోరుతున్నాను. అట్లాగే జనాభాలో 51 శాతంగా ఉన్న బి.సిలకు సబ్‌ప్లాన్ గానీ, వారి హక్కులు గానీ అమలు జరపాలని కోరుతున్నాను.

MR.SPEAKER:- Reply by the Hon'ble Chief Minister.

గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై – ముఖ్యమంత్రి గారి ప్రత్యుత్తరము

శ్రీ కె. చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి):- అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం యొక్కచర్చలో గౌరవ సభ్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు, శ్రీ కె.పి.వివేకానంద గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, శ్రీ ఆర్.కృష్ణయ్య గారు, సున్నం రాజయ్య గారు పాల్గొని కొన్ని సూచనలు చేశారు, కొందరు విమర్శలు కూడా చేశారు. ఏది ఏమైనప్పటికీ వారందరూ చర్చలో పాల్గొన్నందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం విషయంలో రకరకాల వ్యాఖ్యానాలు చేశారు. సభ్యులు కృష్ణయ్య గారు కూడా వారికి తెలిసిందేదో వారు చెప్పారు. కృష్ణయ్య గారు గానీ ఇతర మిత్రులు గానీ తెలుసుకోవలసిందేమిటంటే Governor is one who represents the State Government. He is the Head of the State Government. ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి అతీతంగా ఉండే వ్యక్తి కాదు. రాష్ట్రప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగం చదివారనడం కాదు. రాష్ట్రప్రభుత్వం రాసిచ్చిందే చదవాలి తప్ప వేరే చదవడానికి లేదు. గవర్నర్ గారి ప్రసంగాన్ని రాష్ట్రకేబినేట్ ఆమోదించాలి. లేదంటే వారు మాట్లాడటానికి వీలులేదు. ఈ విషయం తెలుసుకోకుండా చిన్న పిల్లల మాదిరిగా మాట్లాడటం మంచి పద్ధతి కాదు. కాబట్టి దానిని సవరించుకోవాలని సభ్యులకు సూచన చేస్తున్నాను.

గవర్నర్ గారి ప్రసంగాన్ని గురించి రకరకాల పార్టీల సభ్యులు మాట్లాడుతూ పేజీలు తగ్గాయన్నారు, పెరిగాయన్నారు అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. రెండవది శాసనసభ బయట కావచ్చు, శాసనసభలోపల కావచ్చు కొన్ని సత్యదూరమైన విషయాలను ప్రచారం చేస్తున్నారు. గవర్నర్ గారి ప్రసంగం అక్షర సత్యం. ఉన్నది ఉన్నట్లుగా ఈ రాష్ట్రంలో ఏం జరిగిందో దానిని రిఫ్లెక్ట్ చేసే విధంగా చెప్పారే తప్ప ఇందులో ఏ ఒక్కఅంశం కూడా అసత్యమైనది, అసంఘటితమైనది లేదు. గవర్నర్ గారి ప్రసంగంలో ఉన్నది ఉన్నట్లుగా రాష్ట్రం సాధించిన విజయాలు, నిర్దేశించుకున్న లక్ష్యాల గురించి చెప్పారు. నేను ఈరోజు కొంత, ఫైనల్‌గా అప్రాప్రియేషన్ బిల్లు సమయంలో పూర్తి వివరాలు

మీద్వారా రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియజేస్తాను. ఈ మధ్య కాలంలో కొంతమంది మిత్రులు పనిగట్టుకొని కొన్ని దుష్ప్రచారాలు చేస్తున్నారు. అది వారియొక్క పరిమిత జ్ఞానం. బాధ కలిగించేదేమిటంటే, కిషన్‌రెడ్డి గారు కూడా ఇప్పుడు అదే మాట చెప్పారు, అది కొంత బాధ కలిగిస్తోంది. ఎప్పుడైనా ఎవరైనా మాట్లాడేటప్పుడు ఫిగర్స్, ఫ్యాక్ట్స్ తీసుకొని మాట్లాడాలి. ఆ విధంగా కాకుండా అడ్డగోలుగా ఏదైనా మాట్లాడతామంటే అది కరెక్ట్ కాదు. అది వారి గౌరవానికే భంగం కలుగుతుంది. వారియొక్క అజ్ఞానాన్ని ప్రజలు గమనిస్తారు. కేసీఆర్ గారి కంటే ముందు 16 మంది ముఖ్యమంత్రులు పనిచేశారు. వాళ్ల టైంలో మొత్తం కలిపి తీసుకున్న రుణాలు రూ.60వేల కోట్లు. ఇప్పుడు మాత్రం ఈ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలలో రూ.2లక్షల కోట్ల రుణం తీసుకున్నదని చెప్పారు. నేను వారి ప్రసంగాన్ని మొత్తం నా ఛేంబర్‌లో ఉండి విన్నాను. ఇది పూర్తిగా సత్యదూరమైన విషయం. ఇది ఆ పార్టీ యొక్క, వారి యొక్క అజ్ఞానానికి నిదర్శనమని చెబుతున్నాను. ఎందుకంటే లెక్కలకు సంబంధించి అబద్ధాలు చెప్పడానికి అవకాశముండదు. బ్రాడ్ ఫిస్కల్ పాలసీ ఈ దేశంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేతిలో ఉంటుంది తప్ప మన చేతిలో ఉండదు. The broad fiscal policy lies with the Government of India. అందుకేమనకు FRBM చట్టాలు కూడా ఉన్నాయి. మనకు రుణ పరిమితులు కూడా ఉన్నాయి.

రుణ పరిమితికిసంబంధించి ఒకచిన్న ఉదాహరణ చెబుతాను. మేము రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పాము. ఏ ప్రభుత్వమైనా ఇచ్చిన వాగ్దానాన్ని తొందరగా అమలు చేయాలని కోరుకుంటుంది. అప్పటి రిజర్వ్ బ్యాంకు గవర్నర్ రఘురాం రాజన్ గారు, అప్పుడున్న మన ముఖ్య కార్యదర్శి రాజీవ్ శర్మ గారు, మన ఆర్థిక శాఖ సెక్రటరీ గారు ఆర్‌బిఐకి 20 సార్లు చెక్కర్లు కొట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ గారి దగ్గరికి కూడా వెళ్లారు. ప్రధానమంత్రి గారిని నేను కూడా పర్సనల్‌గా రిక్వెస్ట్ చేశాను. ఆ తదనంతరం 20 ట్రిప్పులు ముంబయికి వెళ్లి ఆర్‌బిఐ గవర్నర్ గారిని కలిశారు. నేను కూడా ప్రధానమంత్రి గారికి, ఆరుణ్‌జైట్లీ గారికి, ఆర్‌బిఐ గవర్నర్ గారికి 20 ఉత్తరాలు రాసినప్పటికీ వాళ్లు ఇవ్వలేదు. కాబట్టే రైతులకు ఇచ్చే లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు సార్లుగా విభజించి ఇవ్వాల్సి వచ్చింది. అంటే రాష్ట్రప్రభుత్వానికి ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసే వెసులుబాటు ఉండదు.

ఇప్పుడు కూడా కొన్ని పార్టీల సభ్యులు వారికి ఇష్టం వచ్చినట్లుగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెబుతున్నారు. కానీ వారి జీవిత కాలంలో ఆ ప్రకారంగా చేయలేరు. ఎందుకంటే ఈ రాష్ట్రప్రభుత్వానికి వచ్చే ఆదాయమే అన్ని రకాలు కలిపి, సెంట్రల్ డెవల్యూషన్‌తో సహా కలిపి ఒకనెలకి వచ్చే ఆదాయం పదిన్నర కోట్ల రూపాయలు. మార్చి మాసంలో కొంచెం ఎక్కువ వస్తుంది. దాంట్లో కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ డెట్‌సర్వీస్ ఉంటుంది. పాతదో, కొత్తదో అప్పు తీర్చాల్సిందే, తప్పదు. FRBM యాక్టు నిబంధనల ప్రకారం మనం అప్పు కట్టడమనేది ఉండదు. వాళ్లే ఆటోమేటిక్‌గా కట్ చేస్తారు. నెలవారీ కట్ కూడా కాదు, డేట్‌వైజ్ కట్ చేస్తారు. రాష్ట్రప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం చెల్లించే అప్పు రిజర్వ్ బ్యాంకు at source కట్ చేసుకుంటుంది. మనం ఎవరెవరికి ఎంత అప్పు ఉన్నామనేది ప్రతి నయా పైసా లెక్క ఆర్‌బిఐ దగ్గర ఉంటుంది. మనం ఇచ్చిన కమిట్‌మెంట్ ప్రకారం ప్రిన్సిపల్ అమౌంట్ ఎప్పటివరకు, ఇంట్రస్ట్ అమౌంట్ ఎప్పటి వరకు అనేది ప్రతి నయాపైసా లెక్క కాగ్ నుంచి ఆర్‌బిఐకి వస్తుంది. అందువల్ల దీని గురించి మాట్లాడేటప్పుడు జ్ఞానంతో మాట్లాడాలి. ఆ ప్రకారంగా ఆర్‌బిఐ ఆటోమేటిక్‌గా కట్ చేస్తుంది. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం చేసిన అప్పులు రూ.48వేల కోట్లు ప్రతి సంవత్సరం ఆర్‌బిఐకి చెల్లిస్తున్నామని వారి బాధను శాసనసభలో వ్యక్తం చేశారు. Government is Government. ఒకపార్టీ మారి ఇంకొకపార్టీ అధికారంలోకి వచ్చినా ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరించడానికి లేదు. Government is a continuous process కాబట్టి డెట్ సర్వీస్ ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది.

ఉద్యోగుల జీతభత్యాల గురించి తమరికి తెలియనిది కాదు. ఉద్యోగులకు కచ్చితంగా 1వ తారీఖునాడు జీతాలు చెల్లించాల్సి ఉంటుంది. డిఏలు టైం టు టైం పెంచాల్సి ఉంటుంది. అదే మాదిరిగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా పెంచాల్సి ఉంటుంది. ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ ఉంటుంది. సుమారు రూ.5 నుంచి రూ.6వేల కోట్ల వరకు విధిగా చేయాల్సిన చెల్లింపులు ఉంటాయి. మిగిలినవి కూడా చాలా సీరియస్ కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ ఉంటుంది. వైద్యానికి సంబంధించిన మందులు గానీ ఇంజక్షన్‌లు గానీ ఆపలేము. హాస్టళ్లలో విద్యార్థులకు తిండి ఆపలేము. రైతులకు రూ.2 లక్షల రుణాన్ని ఒకేసారి మాఫీ చేయాలంటే 8 నెలలపాటు ఈ రాష్ట్రంలో అన్నీ స్థంభించాలి. ఒక్క రూపాయి కూడా ఎవరికీ చెల్లించొద్దు. ఇది సాధ్యం కాదు. నేను ఎందుకు చెబుతున్నానంటే, అనవసరమైన ఒక ఊహలో ఒక దుష్ప్రచారాన్ని ఒక బాధ్యత కలిగిన రాష్ట్రప్రభుత్వం మీద చెప్పడం కరెక్ట్ కాదు.

మేం తీసుకున్న రుణమేంటి, ఈ రాష్ట్రంలో జరిగిందేమిటి స్పష్టంగా కుండ బద్దలు కొట్టినట్లుగా మీ ముందు పెడతాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి మనకు వంచి ఇవ్వబడ్డ అప్పు రూ.72వేల కోట్లు మనకు ఆంధ్రప్రదేశ్ నుంచి వారసత్వంగా వచ్చింది.

1.30 మ. పాతవి, కొత్తవి మొత్తం కలుపుకుని ఈ రోజు వరకు మనము చెల్లించాల్సిన అప్పు మొత్తం 1.42 లక్షల కోట్ల రూపాయలు. అంటే మనం 70 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకున్నాము. కానీ, దానికి మసాలా, మిర్చి పూసి, 2 లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నామని ఇష్టం వచ్చినట్లుగా కొంత మంది బయట మాట్లాడ్డం పూర్తిగా సత్యదూరం. ఈ విధంగా సత్యదూర విషయాలను మాట్లాడ్డాన్ని విరమించుకోవాలనీ ఆవిధంగా మాట్లాడే పెద్దలను కోరుతున్నాను. ఈ ఫిగర్స్ "కాగ్", "ఆర్.బి.ఐ" దగ్గర, మన ప్రభుత్వ ఆర్థిక శాఖ వెబ్‌సైట్‌లో కూడా ఉంటాయి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– ముఖ్యమంత్రి గారూ, మీరు కార్పొరేషన్స్ గురించి చెప్పండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:– సభ్యులు కిషన్ రెడ్డి గారూ, ఈ వివరాల్లో అన్ని అంశాలు, గవర్నమెంట్ గ్యారెంటీ ఇచ్చే అంశాలు కూడా ఉంటాయనే విషయాన్ని కూడా మీరు తెలుసుకోవాలి. ఇంతకు ముందు సభ్యులు తెలియజేసిన మహారాష్ట్ర, రాజస్థాన్ మరియు దేశంలో అనేక రాష్ట్రాల కంటే వరిమితికి తక్కువగానే మనం అప్పులు తీసుకున్నాము. అవసరమైతే ఇంకా కూడా మనం అప్పులు తీసుకోవచ్చు. కానీ, ఎలా పడితే అలా అప్పులు తీసుకోకుండా అవసరమున్నంత వరకే అప్పులు తీసుకుంటాము. అప్పులు తీసుకోవడం ఒక ఎత్తైతే, ఆ అప్పులు తీసుకున్న తరువాత ఏమి జరుగుతుందనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి. మిత్రులు ఈ విషయాలను రాసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వంలో నిధుల కూర్పు, నిధుల ఖర్చు గురించి అనగా డబ్బులు ఎందుకోసం ఖర్చు చేస్తాము, ఎంత ఖర్చు చేస్తాము, ఎంత అర్థవంతంగా ఖర్చు చేస్తామనేదే ఇక్కడ విషయం.

2004 నుంచి 2014 సంవత్సరం వరకు అనగా 10 సంవత్సరాల్లో 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో చేసిన క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ 1,29,683 కోట్ల రూపాయలు. ఇందులో జనాభా నిష్పత్తి 42 శాతం ప్రకారం మనకు 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలి. ఏ సంవత్సరంలో కూడా జనాభా ప్రాతిపదికన వారు మనకు ఖర్చు చేయలేనందు వల్లే ఉద్యమం వచ్చింది, అందుకనే మనం పోరాటం చేయడం జరిగింది. అధ్యక్షా, ఈ విషయం తమరికి కూడా తెలుసు, తమరు కూడా ఉద్యమకారులే. ఏ సంవత్సరంలోనూ మనకు వచ్చే డబ్బులో 50 శాతం కూడా వారు ఖర్చు చేయలేదు. మైనర్ ఇరిగేషన్‌కి రూపాయి కూడా రాని సంవత్సరాలను చూసి మనం బాధపడ్డాము. తెలంగాణలో మనకు జనాభా నిష్పత్తి ప్రకారం వచ్చే డబ్బుల్లో చాలా చాలా తక్కువగా ఇరవై అయిదు, ముప్పై వేల కోట్ల రూపాయలు కూడా ఖర్చు పెట్టలేదు. నేనే చెప్పే వివరాలు ఆడిట్‌లో, ఫైనాన్స్ మినిట్స్ వెబ్‌సైట్‌లో ఉంటాయి. ప్రతి సంవత్సరం కేంద్ర ఆర్థిక శాఖ ఈ వివరాలను లెక్క కడుతుంది. ఆ వివరాల ఆధారంగానే మనకు ఎఫ్.ఆర్.బి.ఎమ్. రుణ వరిమితి ఉంటుంది. ఇది కవిత్వం కాదు. These are the official figures declared by the Government of India and not by me. తెలంగాణలో గత 4 సంవత్సరాల నుంచి ఈ సంవత్సరం మార్చి వరకు 1,24,966 కోట్ల రూపాయలు అనగా 1.25 లక్షల కోట్ల రూపాయల క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఖర్చు వరకు మనము వెళ్తాము. అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంగా మాట్లాడే సమయంలో ఖచ్చితమైన ఫిగర్‌ని ఇచ్చే ప్రయత్నం చేస్తాను. ఇది నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌లో సాధించిన ప్రగతి. గతానికి ప్రస్తుతానికి చాలా తేడా ఉంది. నమైక్య రాష్ట్ర.ఉక్కు.సంకెళ్ల నుంచి బయటపడి మనం 375 శాతం అధికంగా క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌ని ఖర్చు చేశాము. This is what Telangana has achieved. గవర్నమెంటు చాలా సమర్థవంతంగా, ప్రుడెంట్‌గా, పారదర్శకంగా, అవినీతి రహితంగా పని చేస్తేనే సాధ్యం అవుతుంది. కానీ, అల్లాటప్పాగా మాట్లాడి, బాధ్యతా రహితంగా పని చేస్తే ఇది సాధ్యం కాదనడానికి ఇది ఒక్కటే సంకేతం.

10 సంవత్సరాలల్లో కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో జరిగిన క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్, కేవలం 4 సంవత్సరాల్లో తెలంగాణప్రభుత్వం చేసిన క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ ఎంత అనేదానికి ఈ ఖర్చు ప్రత్యక్ష నిదర్శనం, సంకేతం. గ్రామాల్లో గతంలో పంచాయతీ రాజ్ రహదారులు ఏవిధంగా ఉండేవి, ప్రస్తుతం రహదారులు ఏవిధంగా ఉన్నాయనే విషయం మనకు కనబడుతోంది. ఈ రాష్ట్రంలో 4,500 కిలోమీటర్ల డబుల్ లైన్ రోడ్లు ఏవిధంగా వేశారని, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు బి.టి. రహదారులు ఏవిధంగా వచ్చాయనేది బయట ప్రజలకు కనబడుతోంది. ఇక్కడ మాట్లాడే సభ్యులు ఏదో మనసులో పెట్టుకుని విమర్శించాలని విమర్శిస్తున్నారే కానీ, గ్రామాల్లో ప్రజలు సంతోషంగా ఉన్నారు. సభ్యులు కిషన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఆలోచనలో అలజడి, ఆందోళన, అప్రజాస్వామికం, ఉంది. కానీ, ప్రజలెవరికీ ఆ అలజడి లేదు, ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. 90 నుంచి 95 మంది మా శాసనసభ్యులు, మా పార్లమెంటు సభ్యులు, మా ప్రజాప్రతినిధులు, మేమంతా అనునిత్యం ప్రజల్లోనే ఉంటున్నాము. మేము బహిరంగ సభలకు వెళ్తున్నాము, అందరితో మాట్లాడుతున్నాము, మేము ఎక్కడికి పోతున్నాము? మేము ప్రజలను విడిచిపెట్టి ఎక్కడికైనా వెళ్లామా? ఇది పూర్తిగా సత్యదూరమైనది. ఈ అప్పుల విషయంలో అందరూ కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉన్నది. కొన్ని కొన్ని అప్పులు చాలా తమాషాగా రివాల్వింగ్ లాగా ఉంటాయి.

కార్పొరేషన్స్ గురించి చెప్పాలని సభ్యులు కిషన్ రెడ్డి గారు అడిగారు. అవి రొటీన్‌గా జరిగే వ్యవహారం. మీ అవగాహన కోసం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ గురించి చెబుతాను. మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే డబ్బులు ఉంటాయి. కానీ, కేంద్రం నుంచి ఆ డబ్బులు మనకు వచ్చే వరకు, మన దగ్గర డబ్బులు ఉండవు. కావున, అప్పుడు పని జరగాలని తాత్కాలికంగా రెండు, మూడు వేల కోట్ల రూపాయలకు మనం బ్యాంకు గ్యారంటీ ఇస్తాము. ఉదాహరణకు, ఈ మధ్య కాలంలో ఒకసారి నేను ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నప్పుడు మార్కెటింగ్ శాఖా మంత్రి గారు ఫోన్ చేసి కందులు మరియు నిజామాబాద్‌లో ఎర్రజొన్నలు కొనుగోలు చేసేందుకు 300 కోట్ల రూపాయల బ్యాంకు గ్యారంటీ కావాలని అడగ్గా, వెనువెంటనే ఫైనాన్స్ సెక్రటరి గారికి చెప్పి, మార్క్‌ఫెడ్‌కి గ్యారంటీ ఇప్పించడం జరిగింది. అది పర్మినెంట్ కాదు. ఆ నిమిషానికి వారి దగ్గర డబ్బులు లేనందున వారం, పది రోజుల గడువుకి బ్యాంకు గ్యారంటీ ఇస్తాము. మార్క్‌ఫెడ్‌కి డబ్బులు వచ్చిన తరువాత వాళ్లు ఆ మొత్తాన్ని బ్యాంకుకు తిరిగి చెల్లిస్తారు, అక్కడితో అది వ్యూహాత్మకంగా పోతుంది. అలాంటి గ్యారంటీలు ఉంటాయి. మెనులుబాటు కోసం అప్పటికప్పుడు ఇస్తాము. ప్రభుత్వ గ్యారంటీ ఉంటేనే ఇచ్చే వాళ్లు డబ్బులు ఇస్తారు. ప్రభుత్వ గ్యారంటీ లేకపోతే వాళ్లు డబ్బులు ఇవ్వరు. మార్క్‌ఫెడ్‌కి కానీ, కరువు కాటకాలు, వరదలు వచ్చినప్పుడు చేయాల్సిన ఇంటర్‌వెన్షన్స్ కోసం బ్యాంకు గ్యారెంటీలు ఇస్తాము. అవి శాశ్వత గుదిబండగా మనపై ఉండే అప్పులు కాదు. వీటిలో Day to day administrative intricacies ఉంటాయి.

ఎవరో గిట్టని వాళ్లు కథలు, కూనీలు అల్లి బయట చెబితే దానిని బట్టి గౌరవ ప్రదమైన శాసనసభా వేదికపై మాట్లాడి, తమను తామే చిన్నతనంగా చేసుకోవద్దని సభ్యులు కిషన్ రెడ్డి గారికి మరియు ఈ విధంగా మాట్లాడే ఇతర మిత్రులకు సలహా ఇస్తున్నాను. కిషన్ రెడ్డి గారు కూడా జీవితంలో పైకి రావాలని, వారు మంచి బాధ్యతలు స్వీకరించాలని కోరుకుంటున్నాను. నేను విమర్శ కోసం చెప్పడం లేదు, నేను చెప్పేది వారికి ఉపయోగపడుతుంది. మీరు కూడా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాను. మీరు కష్టపడి పని చేస్తున్నారు, మీకు అపారమైన అనుభవం ఉంది. ఒక స్నేహితుడిగా మీరు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాను. కానీ, మీరు ముఖ్యమంత్రి అవడానికి ముందే నిర్మాణాత్మకంగా అన్ని విషయాలు తెలుసుకుంటే మంచిదని చెబుతున్నాను. వీటిలో day to day administrative intricacies ఉంటాయి. బయట ఏదో చెబుతారు, మనం కూడా ప్లాట్‌ఫామ్ స్పీచ్‌లాగా ఏదో చెప్పొచ్చు, అది కరెక్టు కాదు. ఇవ్వన్నీ కూడా ఒక ఫ్రేమ్ వర్క్, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు, ఖర్చులు చేయడానికి వీల్లేదు రాష్ట్రాలకు ఆ అధికారం లేదు.

కేంద్ర ప్రభుత్వం దగ్గర బ్రాడ్ ఫిస్కల్ పాలసీ ఉంటుంది. ఆ పాలసీ నియంత్రణలోనే అప్పులు, ఖర్చులు చేయడం జరుగుతుందే కానీ విచ్చలవిడిగా ఖర్చు చేయడానికి రాష్ట్రాలకి వీలు లేదు. దేశంలోని 29 రాష్ట్రాల పరిస్థితి ఈవిధంగానే ఉంటుందనే విషయాన్ని సభ్యులు గమనంలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అసలు ఏమీ జరిగిందనే విషయాన్ని మనం ఆలోచిస్తే, తెలంగాణ రాష్ట్రం గురించిన చరిత్ర చెప్పాల్సిన అవసరం ఉంటుంది. తమ ద్వారా సభ్యుల బెనిఫిట్ కోసం కానీ, సభ ద్వారా గౌరవ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని చెబుతున్నాను. ఇది వాస్తవం అధ్యక్షా, నిన్న మేము కాంగ్రెస్ పార్టీ సభ్యులను సస్పెండ్ చేశాము. ఇద్దరు సభ్యులను ఎక్స్‌పెల్ కూడా చేశాము. ఫుటేజీలో మరో ఇద్దరు సభ్యులు కూడా అదే వరిస్థితిలో ఉన్నట్లు కనబడుతోంది. ఆవిషయంలో రాజీ లేదు, కఠినంగానే ఉంటాము, శిక్ష తప్పదు.

(ట్రెజరీ బెంచీల సభ్యులు బల్లలు చరిచారు)

Definitely I am not a worried man. ట్యాంక్‌బండ్ మీద మీరు ధర్నాలను నిషేధించారని ఇంతకు ముందు సభ్యులు కిషన్ రెడ్డి, ఆర్. కృష్ణయ్య గార్లు అన్నారు. అవును, ఖచ్చితంగా అక్కడ ధర్నాలను నిషేధిస్తాము. నరూర్ నగర్‌లో ధర్నాలు చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నాము. లైవ్ టి.వి. ప్రసారాలు అందుబాటులో ఉన్న సమయంలో సరూర్ నగర్ లేదా మరో ప్రాంతమైనా సమస్య ఏమి ఉంటుంది. రక్కను క్రియేట్ చేయడమనేది ధర్నా యొక్క ఉద్దేశం కాదు. సమస్య తీవ్రతను, సమస్యను ప్రభుత్వానికి తెలియజేయడమే ధర్నా ఉద్దేశము. అది ఏ ప్రాంతంలో, ఏ రూపంలో చేస్తే ఏమిటి? కొన్ని సందర్భాల్లో ధర్నాకు పోలీసులు పర్మిషన్స్ ఇవ్వనప్పటికీ అక్కడే ధర్నా నిర్వహిస్తాము, ధర్నా చేయకుండా ఆపితే అప్రజాస్వామికమని అంటారు. అధ్యక్షా, శాసనసభ సమావేశాలు జరిగే సమయంలో వది వేల మంది కార్యకర్తలు వచ్చి శాసనసభలో చొరబడుతామంటే పర్మిషన్ ఇస్తారా? ఈవిధంగా చేయడం ప్రజాస్వామికమా. ఆ నిషేధాజ్ఞలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పెట్టారు. పరిమితికి లోబడి నిరసనలు తెలియజేస్తే సంతోషంగా ఎవరైనా వాటిని స్వీకరిస్తారు.

1.40 మ. పరిమితికి లోబడి చెప్పాల్సిన పద్ధతిలో చెప్తే ఇబ్బంది లేదు. మేము పర్మిషన్ లేకున్నా చేస్తాము, కోర్టు వద్దన్నా చేస్తాము, ఎక్కడ వద్దంటే అక్కడే చేస్తాము అంటే వాటన్నింటినీ మేము అనుమతించము. ధర్నాలు, ర్యాలీలు చేయండి. ఎవరు వద్దని అంటారు? పాద యాత్రలు చేస్తుంటే మేమేమైనా ఆపామా? సి.పి.యమ్, కాంగ్రెస్ పార్టీల వాళ్లు పోరాటాలు చేయలేదా? నిన్న మొన్న బస్సు యాత్రలు చేసి తుస్సు మన్నారు. ఏ యాత్రలు ఆపామండీ, ఎవ్వరినీ ఆపలేదు. లేని వాటిని ఊహించుకుని,

ప్రజాస్వామ్యం లేనట్లు చెప్పడం తప్పు. మేము పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నాము. అది ప్రజలు గుర్తిస్తున్నారు. దానిని రాటిపై చేసి చేస్తున్నారు.

అధ్యక్షా, ఒక్క విషయం మాత్రం నేను చెప్పక తప్పదు. తెలంగాణలో ఏం జరిగింది, తెలంగాణ చరిత్ర ఏమిటని గౌరవ సభ్యులకు తెలియాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రం ఎంతో గొప్పగా ఉండాల్సిన రాష్ట్రం. 58 సంవత్సరాలు సమైక్యాంధ్ర కుంద హస్తాలలో చిక్కినలిగిపోయి నాశనమైపోయింది. ఇది చాలా దుర దృష్టకరమైన విషయం. నేను ఈరోజు ఈ మాట ఊరకనే బాధ్యత లేకుండా చెప్పడం లేదు. 2001 సంవత్సరంలో తమరు కూడా నాతో పాటు స్టేజ్ మీద ఉన్నారు. స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు జల దృశ్యం ఇస్తే, అక్కడే మనం ఉద్యమం ప్రారంభించాము. ప్రారంభానికి ముందు చాలా మందికి తెలియదు. కానీ, మీకు, నాకు తెలుసు. 2001 సంవత్సరంలో ఉద్యమం మొదలైందని అందరూ అనుకుంటారు. వాస్తవానికి 1999లోనే ఉద్యమం ప్రారంభమైంది. మనం ఇద్దరం కలిసి ఎన్నో రైటింగ్ ప్యాడ్‌లు వ్రాసాము. తమరి వద్ద ఇంకా అవన్నీ ఉన్నాయి. చర్చ జరుగుతూ ఉంటే తమరే వ్రాశారు. భీమా నర్శింహా రెడ్డి గారు ఇప్పుడు లేరు. చనిపోయారు, అది మన దురదృష్టం. ఆరోజు ఐదు నుండి పది మంది వ్యక్తులం తార్నాకలో ఉండే నివాసంలో కూర్చుని వ్రాశాము. ఒక్కొక్కసారి రాత్రి 2, 3 గంటలు కూడా అయ్యేది. ఎన్ని వేల గంటలు చర్చ చేశామో మనకు తెలుసు.

1999 సంవత్సరంలోనే ప్రారంభమైన ఉద్యమం అయినప్పటికీ 2001 సంవత్సరం ఏప్రిల్ 27 తేదీ నాడు కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఇంట్లో అవకాశం ఇస్తే, అక్కడ ప్రారంభించాము. I am on record. తెలంగాణ ఉద్యమాన్ని మళ్లీ ప్రారంభిస్తున్నామని ఆ రోజు నేను చెప్పాను. తెలంగాణ ఈ విధంగా నాశనం కావడానికి, ఈరోజు మళ్లీ ఉద్యమం ప్రారంభం కావడానికి, తెలంగాణకు సంక్రమించిన సర్వ అరిష్టాలకు, సర్వ బాధలకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ పార్టీ అని జలదృశ్యంలో కూడా నేను ఆనాడు చెప్పాను. I am on record. ఆరోజు మొదటి పేజీలో అన్ని పేపర్లలో వ్రాశారు. ఉన్న ఒకటో రెండో టీవీలు చూపించాయి. నా వద్ద కూడా ఆ వీడియో టేప్ ఉంది. అవసరమైనప్పుడు టెలికాస్ట్ చేస్తాను. సుమారు 17 సంవత్సరాల క్రితం ఉద్యమాన్ని ప్రారంభించిన నాడే ఈ తెలంగాణకు విలన్ నెంబర్ వన్ కాంగ్రెస్ అని చెప్పాను. నేను ఊరకనే బాధ్యత లేకుండా చెప్పలేదు. నాటి నుండి నిన్న ఈ సభ నుండి బహిష్కరింపబడే వరకు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రవర్తన, వారి మనస్తత్వం అదే విధంగా ఉంది.

బస్సు యాత్ర చేయాలంటే ఢిల్లీ నుండి పర్మిషన్ రావాలి. రాజీనామాలు చేస్తే కూడా ఢిల్లీ నుండి పర్మిషన్ రావాలని అంటారు. అంటే తుమ్మితే ఢిల్లీ, దగ్గితే ఢిల్లీ అని నాటి నుండే అంటున్నారు. ఆరోజు చర్చల్లో మనం క్రోడీకరించుకున్న తరువాతనే 2001, ఏప్రిల్ 27వ తేదీ నాడు నేను మాట్లాడాను. ఉన్నటువంటి తెలంగాణ నాశనమై, మునిగిపోయి, ఆంధ్రలో కలవడానికి కారకులు ఈ కాంగ్రెస్ వారు. కలిపిన వాడేమో ఆనాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. తెలంగాణ ప్రజల మనోభావాలను కాలరాసి, దానికి వ్యతిరేకంగా కలిపిందే జవహర్‌లాల్ నెహ్రూ, దానికి తోకలూపి ఒప్పుకున్నదే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం. ఢిల్లీకి పోయి వచ్చారు, విమానం దిగారు, కొంత మంది ఏమైందని అడిగితే, ఏముందయా నెహ్రూ సాహెబ్ చెప్పారు, ఇంకేం చేస్తాం అని నాడు తెలంగాణలో మాట్లాడిన మాటలివి. తెలంగాణ మునిగిపోయింది. తెలంగాణ మునిగిపోవడానికి కారణం కాంగ్రెస్ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ నెంబర్ వన్ అయితే, దానికి తోకాడించి, తలకాయలు ఊపి వచ్చిన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వం. ఆ తరువాత ఉద్యమం వస్తే 400 మందిని కాల్చి చంపారు. కాంగ్రెసే ఉద్యమం పెడుతుంది, 400 మంది చావులకు కాంగ్రెసే కారణమౌతుంది.

1969 సంవత్సరంలో ఉద్యమాన్ని ఆగం పట్టించి, కతం చేసింది కాంగ్రెస్సే. ఇప్పుడు నేను చపుతున్నది కథో లేకనా సొంత కవిత్వమో కాదు. ఇదంతా చరిత్ర. 1969 సంవత్సరంలో కాంగ్రెసే విలన్. ఇప్పుడు కూడా కాంగ్రెసే విలన్. అదే విధంగా తక్కళ్లపల్లి వురుషోత్తమ రావు గారు సంపూర్ణ తెలంగాణ ఉద్యమం అని మొదలు పెట్టి కొంత కాలం నడిపాడు. దాని తరువాత జానా రెడ్డి గారు తెలంగాణ ఫోరం పెట్టారు. విజయ భాస్కర రెడ్డి గారు భుజం మీద చెయ్యి వేసి మంత్రి పదవి ఇవ్వగానే అది అటు పోయింది. ఇది ఇటు పోయింది. ఇదే అసెంబ్లీలో ఇదంతా జరిగింది. చిన్నా రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కో-ఆర్డినేషన్ కమిటి (టి.ఆర్.సి.సి.) ద్వారా మీటింగులు పెట్టారు. రాజ శేఖర రెడ్డి గారు పిలిచి చెవిలో ఊది, భుజం మీద చెయ్యి వేసి, మంత్రి పదవి ఇవ్వగానే చల్లబడిపోయారు. తెలంగాణ ఏటో పోయింది. చిన్నారెడ్డి గారు మాత్రం మంత్రి అయిపోయారు. మంత్రి పదవి వచ్చాక మళ్లా ఉద్యమం ఎక్కడ ఉంది, తరువాత రాజశేఖర రెడ్డికి డబ్బా కొట్టుడే అయ్యింది.

తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మాట్లాడే మాటలు చాలా ఉన్నాయి. "అభివృద్ధి మొదలైంది, తెలంగాణ వద్దు" అని రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో సోనియాకు యువ కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లు లేఖ వ్రాసారు. నా వద్ద పేపర్ కటింగ్స్ కూడా ఉన్నాయి. ఎవరైనా సభ్యులు కోరితే పంపిస్తాను. "తెలంగాణ వెనుకబడి లేదు, ప్రత్యేక రాష్ట్రం వచ్చినా ఇంత అభివృద్ధి జరగదు" అని కాంగ్రెస్ మంత్రి జీవన్

రెడ్డి వ్రాసారు. "తెలంగాణ అభివృద్ధికి 10వేల కోట్ల రూపాయలు కావాలి, రాష్ట్రం అవసరం లేదు" అని టి.ఆర్.సి.సి. అధ్యక్షుడు చిన్నారెడ్డి గారి నాయకత్వంలో జరిగింది. "కాంగ్రెస్ పార్టీది జాతీయ వాదం, మాది ఉప ప్రాంతీయ వాదం కాదు" అని అప్పటి కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి గారు అన్నారు. "తెలంగాణ ఇచ్చేయడానికి ఇన్స్టాంట్ కాఫీనా" అని ఆనాటి ఎమ్.పి. రేణుకా చౌదరి అన్నారు. "హైదరాబాదులో తెలంగాణ వాదం లేదు, తెలంగాణ అవసరమే లేదు" అని ఆనాటి కాగ్రెస్ ఎమ్.పి. అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. "హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని ఆనాటి కాంగ్రెస్ మంత్రి దానం నాగేందర్ అన్నారు.

మేము ఉద్యమం చేస్తూ ఉంటే, జైళ్లకు పోతూ ఉంటే, మూకుమ్మడి రాజీనామాలు చేస్తూ ఉంటే, "ప్రాంతీయ వాదాన్ని రెచ్చగొడుతున్న కేసీఆర్‌ను, రాజ్‌ద్రోహం కేసు ఉరి తీయాలి," అని కాంగ్రెస్ పార్టీ ఎమ్.ఎల్.ఎ. సుధీర్ రెడ్డి అన్నారు. వాళ్లు ఎవరెవరు ఏమి మాట్లాడారో వాటికి సంబంధించిన ఎలక్ట్రానిక్ బైట్స్ అన్నీ నావద్ద ఉన్నాయి. వీటికి సంబంధించిన ప్రజెంటేషన్ ఇచ్చినట్లు చూపించమంటే రేపో, ఎల్లుండో ఇక్కడ చూపిస్తాను. "తెలంగాణ విడిపోడానికి వీల్లేదు" అని ఆనాటి ఎమ్.ఎల్.ఏ. జైపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత వరంగల్ బైఎలక్షన్లు జరుగుతుంటే, ఇప్పుడు రాజ్య సభ బరిలో నిలబడ్డాడు ఒక పెద్ద మనిషి, "కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే మరల ఆంధ్రలో కలిపేస్తామని" ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, షబ్బీర్ అలి, జీవన్ రెడ్డి గార్ల సమక్షంలో మాట్లాడిన మాజీ నాయకుడు బలరామ్ నాయక్ గారు. ఇప్పుడు ఆయన రాజ్య సభ బరిలో కూడా ఉన్నారు. ఇది కాంగ్రెస్ నాయకుల యొక్క చరిత్ర. దీనిని ఏం మనస్తత్వమని అంటారు? ఇది వారి నిజ స్వరూపం. వీళ్లు తెలంగాణను ఉద్ధరించారట. తెలంగాణ గురించి మేమే ఉద్యమం చేశాము అంటున్నారు. వీళ్లు చేసిన ఉద్యమం ఇది.

ఇంకా కొన్ని విషయాలు చాలా బాధ కలిగేవి ఉన్నాయి. ఎటువంటివి అంటే, వీళ్ల యొక్క అసమర్థమైన, చేతకానటువంటి, పరాధీన స్థితి, బానిసలంటే మళ్లీ కష్టం, అన్ పార్లమెంటరీ పదమని అంటారు. పరాధీన స్థితిలో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు, 1956 సంవత్సరం నుండి, ఈరోజు వరకు కూడా అదే పరిస్థితుల్లో మొత్తం తెలంగాణ వినాశనానికి కారకులయ్యారు. ఇది చరిత్ర. తుడిచేస్తే మాసిపోయేది కాదు. 1969 సంవత్సరంలో ఉద్యమం జరిగిందే ముల్కి రూల్స్ మీద. సుప్రీం కోర్టు మనకు అండగా వచ్చి yes, Mulki Rules shall continue in Telangana అని జడ్జిమెంటు ఇస్తే, రాజ్యాంగ సవరణ చేసి సుప్రీం కోర్టు తీర్పును కర్కషంగా కాల రాస్తుంటే కూడా మౌన, ప్రేక్షక పాత్ర వహించింది తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కాదా! Is it not the Telangana Congress people? మౌనంగా ప్రేక్షక పాత్ర ఎవరు మోంచారు? సుప్రీం కోర్టు తీర్పును ఇందిరాగాంధి రాజ్యాంగాన్ని సవరణ చేసి కాల రాసిన మాట వాస్తవం కాదా? దీనికి ఎవరు సమాధానం చెప్తారు. ఇన్ని పాపాలు మూట కట్టుకుని, ఇవన్ని జరిగిన తరువాత, రకరకాలుగా ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నాలు చేసి అధికారం కోసం, పదవుల కోసం, చిల్లర మల్లర పైరవీల కోసం, ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, తెలంగాణ ప్రజల ఘోష పోసుకుని తెలగాణతో ఆడుకున్నారు, తెలంగాణను వాడుకున్నారే తప్ప ఎన్నడూ ఈ కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు మేలు చేయలేదు.

1.50 మ. నీళ్ల విషయంలో ఏమి చేశారు, ఇప్పుడు వీళ్లు మాట్లాడుతున్నారు. తెలంగాణ రైతాంగం మీద ఏ ఒక్కరోజైనా ప్రేమ ఉందా! మీరు కార్చేది ముసలి కన్నీరు కాదా! కాకతీయ రాజులు 11వ శతాబ్దంలో వాటర్ షెడ్ అంటే ఏమిటనే విషయాలను తెలిపి ప్రపంచానికినేర్పి, పుణ్యం కట్టుకున్న వంశం కాకతీయ రాజ వంశమని తెలియజేస్తున్నాను. అంత గొప్ప ఉజ్వలమైన చరిత్ర కల్గిన వంశం యొక్క వారసత్వాన్ని కులీకుతుబ్‌షా నవాబులు, నిజాం నవాబులు కొనసాగించారు. కాకతీయులు నిర్మించిన అతిపెద్ద సరస్సు పాకాల సరస్సు. తమరి జిల్లాలో గల సరస్సు, ఎక్కువ ఆయకట్టు కలిగి దాదాపు 20 నుంచి 25 ఎకరాలు పారేది, అతి పెద్దది. దాని తదనంతరం కులీకుతుబ్‌షా నవాబులు కావచ్చు, నిజాం నవాబులు కావచ్చు బ్రిటిష్, ఫ్రెంచ్ ఇంజనీర్ల సహకారంతో కట్టిన ప్రాజెక్టులు, మహబూబ్‌నగర్ కోయిల్ సాగర్ కావచ్చు, ఖమ్మంలో పాలేరు, వైరా కావచ్చు, అదేవిధంగా కరీంనగర్‌లో అప్పర్‌మానేరు కావచ్చు మరియు మెదక్ జిల్లాలో ఘన్‌పూర్ ఆనకట్ట కావచ్చు, మూసీనది మీద కట్టల్ కావచ్చు ఇవన్నీ కూడా ఇప్పుడు సజీవంగా ఉన్నాయి. 80 కి.మీల ఆసీఫ్ నగర్, మూసీ నీళ్లని తీసుకుపోయి పక్కనున్న నల్గొండ ఉదయసముద్రాన్ని నింపిన ఘనత. కాకతీయ రాజులు ముందు త్రవ్వితే మరల నిజాంలు దాన్ని పునరుద్ధరించి, బ్రిడ్జీలు కట్టి పెద్దగా చేసి దానికి ఆసీఫ్ నగర్ అని పేరు పేట్టారు.

ఆ తదనంతరం బ్రిటిష్ వాళ్ల సహకారంతో చిన్న చిన్న ప్రాజెక్టుల నుంచి పెద్ద ప్రాజెక్టులు నిర్మించాలని టి.బి డ్యాం కట్టినారు. ఆ రోజు మద్రాస్‌లో అంతర్భాగంగా వున్న ఆంధ్రప్రదేశ్‌కు టి.బి డ్యాం సగం, తెలంగాణకు సగంగా విభజించారు. ప్రాజెక్టును నేను స్వయంగా వెళ్లి చూసినప్పుడు, సగం నిజాంలు నిర్మించినట్లు, బ్రిటిష్ వాళ్లు సగం నిర్మించినట్లు ఉర్దూలో (గుర్తులు) కూడా వుంటుంది. దాని తరువాత మంజీరా ఉపనది మీద నిజాం కట్టిన అతి పెద్ద ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టు. ఆ తరువాత ఆయన వేసుకున్న ప్రణాళిక నందికొండ ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాదు. కృష్ణా జిల్లాలో, నల్లగొండ జిల్లాలో ఏలేశ్వరం అనే ఊరి వద్ద నందికొండ ప్రాజెక్టు ఇక్కడ

మొదలుపెట్టినాడు. బహుళార్ధక సాధక పోచంపాడు ప్రాజెక్టు గోదావరినది మీద అక్కడ మొదలుపెట్టినాడు. ఆయన సర్వేలకు ఆర్డర్ ఇచ్చినప్పుడు, సర్వేలు వచ్చాయి. ఫ్రెంచ్ బ్రిటిష్ ఇంజనీర్లు పోయి సర్వే చేశారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కూడా ఎమండాఫ్ ఆధ్వర్యంలో అక్కడ కూడా సర్వే చేశారు. సర్వేలు అన్నీ జరిగాయి. నిజాం కాలంలో ప్రతిపాదించిన నందికొండ ప్రాజెక్టు ఏలేశ్వరం గ్రామం దగ్గర ఇప్పుడున్న నాగార్జున సాగర్‌కి 19 కి.మి. పైన, ఒకవేళ అక్కడనే కట్టివుంటే నల్లగొండ జిల్లాలో ఒక ఇంచు కూడా మిగలదు. కాంగ్రెస్ పార్టీలో చాలా విచిత్రాలు కూడా జరిగాయి. వీళ్లు వీరి చరిత్ర..... మొట్టమొదలు నిజాం ప్రతిపాదించినప్పుడు 180 టి.యం.సిలు తెలంగాణకు, 60 టి.యం.సిలు ఆనాడు మద్రాస్ అంతర్భాగంలో వున్నా ఆంధ్రకు, తరువాత నిజాం రాజ్యం పోయింది. గోదావరి మీద పోచంపాడుకి 330 టి.యం.సిలు ప్రతిపాదించారు. ఇటు నందికొండ పోయి, నాగార్జున సాగర్ అయిపోయింది, అటు పోచంపాడు పోయి శ్రీరాం సాగర్ అయిపోయింది. 180 టి.యం.సిలు ప్రతిపాదించుకున్నవి పోయి, 132 టి.యం.సిలు అన్నారు. నా దగ్గర వీటికి సంబంధించిన ఫోటోలు కూడా వున్నాయి, వాటి కాపీలు రేపు కావాలంటే ప్రింట్ ఇమ్మంటే, ప్రింట్స్ కూడా సభ్యులకు పంపుతాను. కాంగ్రెస్ నాయకులు ఎంత విచిత్రాలకు, దారుణానికి ఒడిగట్టారంటే సైట్ మార్చుతుంటే ఒప్పుకుని, "డూడు బసవన్నలాగా" తల ఊపారు. ఆనాటి హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు, ఆంధ్ర ముఖ్యమంత్రి బెజవాడ గోపాల్‌రెడ్డి మధ్యలో జవహర్‌లాల్ నెహ్రూ 1954లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఫౌండేషన్ వేస్తుంటే, హైదరాబాద్ స్టేట్ ఉండగానే, మళ్లీ నెహ్రూ గారి, కె.ఎల్.రావు గారి ఒత్తిడులకు, కుట్రలకు తలొగ్గి 132 టి.యం.సిలని ఒప్పుకున్న 132 టి.యం.సిల్లో కూడా 25 టి.యం.సిలు ఆంధ్రకు, 107 టి.యం.సిలు తెలంగాణకు. కాంగ్రెస్ నాయకులు ఫైనల్‌గా 157 టి.యం.సిలు ఆంధ్రాకు, 107 టి.యం.సిలు తెలంగాణకు ఒప్పుకొన్నది వీళ్లు చేసిన నిర్వాకం కాదా! ఈ చరిత్ర, పాపం ఎవరిది, దీనికి వడిగట్టింది ఎవరు. ఆనాడు ఆంధ్రలో అంతర్భాగంగా మనం లేమే! స్వతంత్ర రాష్ట్రంగానే ఉన్నమే! ఆనాడు ఎందుకు ఒప్పుకున్నారు? నెహ్రూని చూడగానే గడగడ ఎందకు వణుకుతారు. ప్రజలు లేరు, హైకమాండ్ డిల్లీనే, మాట్లాడితే డిల్లీ సిట్ అంటే సిట్, స్టాండ్ అంటే స్టాండ్. ఇలాంటి చారిత్రకమైనటువంటి తప్పు, అన్యాయం తరతరాలు తెలంగాణ నాశనం అయ్యే విధంగా ప్రవర్తించిందే కాంగ్రెస్ పార్టీ. I want to place it on record. నందికొండ పోయి నాగార్జున సాగర్ అయ్యింది. 180 టి.యం.సిల నుంచి 107 టి.యం.సిలకు మన గతి వచ్చింది. దీన్ని చేసిన కర్తలు, దర్తలు ఆనాటి కాంగ్రెస్ నాయకులు. ఆ తదనంతరం పోచంపాడు పోయింది. దాన్ని ముట్టుకున్న పాపాన పోలేదు. నాగార్జున సాగర్‌ని హైదరాబాద్‌దని ఒప్పుకున్నారు. 1956లో పోచంపాడుని ఆంధ్ర రాష్ట్రానికి కాంగ్రెస్ నాయకత్వంలోనే అప్పగించారు. ఇక్కడ కాంగ్రెస్ ముఖ్యమంత్రి, అక్కడ కాంగ్రెస్ ప్రధానమంత్రి ఒప్పుకుని కలిపేశారు. ఒప్పుకుని కలిపిన తరువాత 1964 దాకా పోచంపాడు ఊసులేదు. 1964లోనే చెన్నారెడ్డిగారి నాయకత్వంలో కొంతమంది మిత్రులు మాకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ మర్మరింగ్ మొదలైంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని 330టి.యం.సిలు ఉన్న ఒరిజినల్ ప్రతిపాదనను కాలరాసి, 191 టి.యం.సిలకు ఒప్పుకొని దాన్ని పోచంపాడుగా కాకుండా, శ్రీరాం సాగర్ అని కట్టారు. అప్పటిదాకా వేచి చూసారు. దాని తరువాత ఏవైతే అనేక ప్రాజెక్టులు తలపెట్టారో వాటిలో అప్పర్ కృష్ణా ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రాంతానిది కావడంతో మన నోట్లో మన్ను పడ్డది. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు అంటే చాలా మందికి తెలియదు, అదేదో ప్రాజెక్టు అనుకుంటారు. ఈనాడు నిర్మించిన ఆల్మట్టి ప్రాజెక్టే అప్పర్‌కృష్ణా ప్రాజెక్టు, అది కూడా కర్ణాటకాకు వెళ్లిపోయింది. మనకు ఇవాళ అదే శాపంగా మారే పరిస్థితి వస్తోంది. 90టి.యం.సిలతో పెట్టిన భీమా ఎగిరిపోయింది. 58టి.యం.సిలతో పెట్టిన దేవనూరు ప్రాజెక్టు అదిపోయి, దాని స్థానంలో వచ్చిన సింగూరు ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకత్వంలో హైదరాబాద్‌కి అంకితం చేశారు. మొదటిసారి చరిత్రలో, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత సింగూరు ప్రాజెక్టు నీళ్లతో మెదక్, నిజామాబాద్, మరియు కరీంనగర్ ప్రాంతాలకు గోదావరి, కృష్ణా నీళ్లు హైదరాబాద్‌కు తెస్తూ, సింగూరు ప్రాజెక్టు నీళ్లను తెలంగాణ ప్రజల వంటలకోసం వాడుతున్నాము. నేను చెప్పే మాటలు అందోళ నియోజకవర్గంలోని ప్రజలు, డిప్యూటి స్పీకర్ గారి మెదక్ నియోజకవర్గంలోని ప్రజలు, పోచారంగారి నిజామాబాద్ నియోజకవర్గంలోని బాన్సువాడ ప్రజలు వింటున్నారు. చరిత్రలో మొట్టమొదటిసారిగా నీళ్లు ఇస్తున్నాం.

స్వతంత్రం కోల్పోయి తెలంగాణ 58 సంవత్సరాలలో ప్రతిసారి పోచారం గారు మంత్రిగా ఉన్నా, ఎం.ఎల్.ఎగా ఉన్నా నిజామాబాద్ కలెక్టరెట్ ముందు ధర్నాలు చేయడం. డిప్యూటి స్పీకర్‌గారు మెదక్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నాలు చేశారు. గతంలో ఇది మన బ్రతుకు. ఇవాళ మొట్టమొదటిసారి ధర్నాలు లేవు. ధర్నాలు బంద్‌లై నీళ్లు పొలాలకు పోతున్నాయి. పొలాలు పండించేందుకు నీళ్లిస్తామంటే, కాంగ్రెస్ జహీరాబాద్ ఎం.ఎల్.ఎలు జహీరాబాద్‌లో ధర్నాలు చేస్తారు. మేము నీళ్లు తీసుకుపోయి ఏదో పాకిస్థాన్‌కి ఇస్తున్నట్లు, ఇవి వాళ్ల తేలివితేటలు. రాష్ట్రంలో ప్రజలు, ఇతురులు ఏమనుకుంటున్నారని కూడా తెలియదా! ఇంత అన్యాయంగా, ఇంత అసంబద్ధంగా మాట్లాడతారా అధ్యక్షా. చెరువుల్ని పునరుద్ధరించుకునేందుకు ఎం.ఎల్.ఎ నిధులు, ఎం.పి. నిధులు పెట్టారా అధ్యక్షా. ముఖ్యమంత్రితో కోట్లాడేందుకు, మాట్లాడేందుకు

చాతకాదు. ప్రభుత్వంలో మంత్రి పదవులు లేవా ఉన్నాయి, అయినా పనిచేయరు, మాట్లాడరు. వీళ్లసాక్షిగా 75వేల అద్భుతమైన చెరువులు పళ్లాలు, తంబాల్లాలాగా తయారై నాశనమైపోతూంటే మౌన ప్రేక్షక పాత్ర పోషించారు తప్ప ఏ రోజు వాళ్లు ఏమి చేయలేదు.

ముల్కీ రూల్స్ నాశనమైతే పట్టించుకోలేదు, చెరువులు నాశనమైతే పట్టించుకోలేదు మరియు ప్రాజెక్టుల్లో నీళ్లుపోతుంటే పట్టించుకోకుండా, ఏ ఒక్కవిషయాన్ని పట్టించుకోకుండా మౌన, ద్రోహి పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమం జరిగే సమయంలో ఇదే శాసన సభలో తెలంగాణ ఎం.ఎల్.ఎలు పేగులు తెగెటట్లు కోట్లాడుతుంటే, ముఖ్యమంత్రి ఛాంబర్ దగ్గర ముఖ్యమంత్రి గారు పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా కోట్లాడితే దాన్ని బలవరుస్తారా! ఆనాడు ఉన్న పొన్నాల లక్ష్మయ్యగారు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు న్యాయమైనదన్నారు అధ్యక్షా. హంద్రీనీవా నుంచి నీళ్లు కేటాయించలేదు, అన్యాయమైన కాలువ, శ్రీశైలం గండికొట్టే కాలువ, తెలంగాణ రైతుల బ్రతుకులు, నోట్లో మన్నుపోసే కాలువకి సంబంధించి ఇప్పుడున్న ఎం.ఎల్.ఎ డి.కె.అరుణ గారు, చాలా గొప్ప పని చేశారని రఘువీరారెడ్డి గారికి మంగళ హారతి ఇచ్చిన టి.వి ఫుటేజ్ మా దగ్గర ఉంది. వీళ్లా శాసనసభలో మాట్లాడుతున్నారు. ఇటువంటి చాలా చిత్రమైన సంఘటన ఇప్పుడు మనందరం చూశాము. ఆర్డీఎక్స్ బాంబులు బద్దలు కొడుతుంటే, మౌన ప్రేక్షక పాత్ర మహించింది ఎవరు? ఒక్క టి.ఆర్.ఎస్ తప్ప ఎవరైనా మాట్లాడారా. ఆర్డిఎస్ అన్యాయాన్ని లేవనెత్తి జోగులాంబ అలంపూర్ నుంచి గద్వాల్ వరకు పాదయాత్ర చేసి, మాట్లాడిన మొట్టమొదటి వ్యక్తి నేను.

2.00 మ. ఒక్కరు కూడా మాట్లాడలేదు. రాజీనామాలు చేస్తామని చెప్పి కూడా రాజీనామాలు చేయలేదు. అనేక రకాలుగా చేసి చివరకు కాంగ్రెస్ నాయకుల ద్రోహ చరిత్రకు పరాకాష్టగా మారారు. ఇదే శాసనసభలో ఇప్పుడు నేను నిల్చున్న స్థానంలో అనాటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోండి" అన్నప్పుడు ఒక్కకాంగ్రెస్ నాయకుడు కూడా అనాడు రాజీనామా చేయలేదు. కనీసం లేచి మాట్లాడలేదు. ఏమయ్యా ఆ విధంగా నువ్వు ఎట్లా మాట్లాడుతావు, తెలంగాణ ప్రాంతానికి నయా పైసా ఇవ్వనంటావా అని అడగలేదు. రాజీనామా సంగతి వక్కన పెట్టండి కనీసం, ఒక్కవ్యక్తి కూడా నోరు ఎత్తలేదు. ఇప్పుడేమో, మా అంత గొప్ప వాళ్లు లేరు, ఇప్పుడు రాష్ట్రం నాశనం అవుతుందంట, ఇప్పుడొచ్చి వాళ్లు ఉద్ధరిస్తామంటున్నట్లు మాట్లాడుతున్నారు. ఒకవేళ 2014వ సంవత్సరంలో వాళ్లే అధికారంలోకి వచ్చి ఉంటే, ఈ పాటికి రాష్ట్రం సగం నాశనం అయి ఉండేది. ఈ విషయాన్ని ప్రజలు అనుకుంటున్నారు తప్ప మేము అనుకోవడం లేదు. ఇవాళ రాష్ట్రం మా చేతుల్లో ఉంది కాబట్టే భద్రంగా ఉన్నది. ఇవన్నీ జరిగిన తర్వాత అక్కడితో ఆగారా, ఉద్యమాల్లో ఎక్కడికి రాలేదు. తెలంగాణ రాష్ట్రం వద్దని ఒకరు, హైదరాబాద్ కేంద్ర ప్రాంతం కావాలని ఒకరు, డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి తెలంగాణ ప్రాంతంలో పుట్టి ఉంటే బాగుండేదని మరొకరు ఈ విధంగా మాట్లాడారు. అధ్యక్షా, కారణాలు ఏమైనప్పటికి టిఆర్ఎస్ పార్టీ వారిని ఎన్ని రకాలుగా కొట్టినా, తిట్టినా మా పార్టీ ఎంఎల్ఎలను ఫిరాయించేలా చేసినా, ఇంకోటి చేసినా తట్టుకొని మొండిగా పోరాటం చేశాము. కాబట్టి చివరకు అంతిమ దశలో తెలంగాణ వచ్చే సమయం వచ్చింది. అప్పుడు వీళ్లంతా మళ్లీ ఢిల్లీకి చేరారు. ఢిల్లీకి చేరుకొని

خون لگا کر شہیدوں میں شامل ہو گیا

అన్నట్లు అక్కడకు వచ్చారు. వచ్చి ఏమి చేశారంటే రెండు విషయాల్లో నేను ఎన్నడూ రాజీపడలేదు. ఆ సంగతి ఈ ప్రపంచానికి తెలుసు. హైదరాబాదు విషయంలో కాంప్రమైజ్ కమ్మంటే నేను కాలేదు. లేకపోతే ఇంకో నాలుగేళ్ల ముందే తెలంగాణ వచ్చి ఉండేది. నేను రాజీపడలేదు. క్యాపిటల్ సిటీని వాళ్లు వెంటనే కట్టుకోలేరంటే 5 సంవత్సరాలు ప్రాబ్లమ్ లేదని చెప్పాను. ఈ పుణ్యాత్ములు పోయి వది సంవత్సరాలకు రాసిచ్చి వచ్చారు. ఇటువంటివన్నీ కూడా వాళ్లే చేశారు. ఇంత ద్రోహచరిత్ర జరిగిన తర్వాత, ఇంత దుర్మార్గమైన నీచ చరిత్ర వారి మెడకు పెట్టుకొని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ రోజు వాళ్లు ఎటువడితే అటు మాట్లాడుతూ, అసత్యమైన మాటలు మాట్లాడుతూ ముందుకు పోతున్నారు.

నిన్న చివరికి అసహనమైఖరి అని అంటున్నారు, ఎందుకు వీళ్లకు అసహనమైఖరి అధ్యక్షా, ఇంత అసహనం ఎందుకండీ? తమరు, కిషన్‌రెడ్డిగారు, ఇతర పార్టీల సభ్యులు ఈ విషయంలో స్వయంగా సాక్షులు. ఏ టైమ్ కావాలో చెప్పండి, ఎన్ని రోజులైనా సభ నిర్వహించడానికిసిద్ధంగా ఉన్నాము. ఏ చర్చ గురించి మాట్లాడమంటే దాని గురించి మాట్లాడుతాము. We don't reject anything. We are ready to discuss any issue. ఇక అసహనం ఎందుకు అధ్యక్షా, ఇక గొడవ ఎందుకు, మీరు మాట్లాడుదామన్న అంశాన్ని మేము నిరాకరిస్తే మీరు కొంత అసహనం వ్యక్తం చేయవచ్చు. మూడు రోజులే సభను పెడతాము, నాలుగో రోజులు పెట్టము అని మేమంటే, అప్పుడు మీరు గొడవ చేయవచ్చు. అంతా ఒప్పుకున్న తర్వాత కూడా, కావాలని ఒక రాజకీయపరమైన దురుద్దేశం పెట్టుకొని చేశారే తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ సభ్యులు చాలా అహంకారపూరితంగా మాట్లాడారు. చివరకు ఏమైంది అధ్యక్షా, ఇక్కడి నాయకులే కాదు, డిల్లీ నాయకులు కూడా ఈ విధంగా మాట్లాడారు. ఆయన సభలో లేరు నేను వారి పేరు తీసుకోకూడదు

లేదు. అప్పుడున్న కాంగ్రెస్ ఇన్‌చార్జ్, తెలంగాణ వచ్చిన తర్వాత మీ టి.ఆర్.ఎస్.పార్టీకి ఏమైనా రెలవెన్స్ ఉంటుందా అని నాతోనే మాట్లాడారు. ఇక్కడున్న చాలా మంది, తెలంగాణ వచ్చిన తర్వాత కెసిఆర్ ఇంటి ముందుకు కుక్కకూడా పోదయ్యా అని మాట్లాడారు. ఆ విధంగా అహంభావపూరితంగా మాట్లాడారు. ఆ టైములో కొంత మంది మా పార్టీల వారిని ఫిరాయింప చేశారు. విజయశాంతి అనే మహిళ ఎంపీగా ఉండేది. ఆమెను వారి పార్టీలోకి పిలచి అమెను ఎటూ కాకుండా అడవిపాలు చేశారు. ఆమెను తీసుకెళ్లి సోనియాగాంధీగారితో కండువా కప్పించి, గందరగోళం చేస్తే అప్పుడు మా ప్రజలు, ఉద్యోగులంతా ఒత్తిడి చేస్తే మేము ఇండిపెండెంట్‌గా పోటీ చేశాము. మాకు 63 సీట్లు వచ్చాయి, వాళ్లకు 21 సీట్లు వచ్చాయి. మాకు వచ్చిన దాంట్లో వాళ్లకు 1/3 వంతు సీట్లు మాత్రమే వచ్చాయి. ఇంత పెద్దమాటలు మాట్లాడిన వాళ్లకు అప్పుడు వాళ్ల అహం దెబ్బతిన్నది. ఒక రాష్ట్రంగా తెలంగాణ మనుగడ సాగించలేదని కూడా అన్నారు. వీళ్లు ఎంత దూరము పోయారంటే, అప్పుడు అవసరమని తెలుగు దేశంతో కూడా మంతనాలు జరిపారు. వీళ్లు ఎక్కడదాకపోయారు ఎటువంటి ప్రయత్నాలు చేశారో వాటికి సంబంధించిన రిపోర్టులు మా దగ్గర కూడా ఉన్నాయి. ఇంతకుముందే కిషన్ రెడ్డిగారు పార్టీ ఫిరాయింపులని అన్నారు ఆ విషయం కూడా నేను చెబుతాను. తెలంగాణ తేవడం ఎంత ముఖ్యమో తెచ్చిన తెలంగాణలో రాజకీయ సుస్థిరత కూడా అంతే ముఖ్యం. ఉద్యమకారుడుగా అది నా కర్తవ్యం. తెలంగాణను నిలబెట్టి, గెలిపించి ఈ ప్రపంచం ముందు చూపెట్టాము. ఇది విఫల ప్రయోగం కాదు, సఫల ప్రయోగమని చెప్పే కర్తవ్యం కూడా ఒక ఉద్యమకారునిగా నా మీద ఉంటుంది. మేము ఇతర పార్టీల్లో ఉన్న వాళ్లను రాజ్యాంగబద్ధంగా మూడింట రెండు వంతులు రమ్మని చెప్పాము. మూడు పార్టీల వాళ్లు వచ్చారు. టిడిపివాళ్లు రాజ్యాంగబద్ధంగా మూడింట రెండు వంతుల కంటే ఎక్కువగా వచ్చారు. వాళ్లు మర్జ్ అయిపోయారు. వైఎస్ఆర్‌సిపి పార్టీ వాళ్లు టిఆర్ఎస్‌లో మర్జ్ అయిపోయారు. అదే విధంగా బహుజన్ సమాజ్ పార్టీ వాళ్లు మర్జ్ అయ్యారు. రెండు సీట్లు మేము గెలిచాము. సిపిఐలో ఒక మెంబర్ ఉన్నారు కాబట్టి వారు మనలో మర్జ్ అయ్యారు. ఇవన్నీ కలిపే తమరు బులెటిన్‌ను కూడా అధికారికంగా డిక్లేర్ చేశారు. మేము 63సీట్లు గెలిచాము. తర్వాత రెండు సీట్లు గెలిచాము మొత్తం 65. మిగిలినవన్నీ కలిపి అఫిషియల్ ఫిగర్‌ను తమరు చెబుతున్నారు. బాజప్తా తెలంగాణ కోసం కలువుకున్నామే తప్ప మా స్వార్థం కోసం కాదు. ఢిల్లీ నుంచి మా మీద కుట్ర జరిగింది. ఇక్కడ నుంచి కూడా కుట్ర జరిగింది. ఈ ప్రభుత్వం పడిపోవాలని అనేక మంది కుట్రలు చేశారు. ముఖ్యమంత్రిగా ప్రభుత్వం హెడ్‌గా నాకు నిమిష, నిమిషానికి సంబంధించిన రిపోర్టులు ఉంటాయి. తెలంగాణను ఏ విధంగా కాపాడుకోవాలో కత్తి వినురుతుంటే, ఏ గాలం అడ్డం పెట్టాలో ఆ విధంగా తప్పకుండా పెట్టాము. తెలంగాణను కాపాడడమే కేసీఆర్ నీతి అని మనవి చేస్తున్నాను. తెలంగాణను తెచ్చుడు ఎంత నీతో, తెలంగాణను రాజకీయంగా నిలబెట్టడంలో కూడా మా నీతి అంతే అని మనవి చేస్తున్నాను. దీన్ని ప్రజలు ప్రజా కోర్టులో రాబోయే ఎన్నికల్లో నిర్ణయిస్తారని మనవి చేస్తున్నాను. విద్యుత్‌కు సంబంధించిధర్నాలు, వీరంగాలను తమరి సమక్షంలోనే చేశారు. నిరాధారమైన విమర్శలు చేశారు. ఇంతకు ముందు మిత్రులు కిషన్‌రెడ్డిగారు మాట్లాడారు. నేను ఒక్కటే మాటను మనవి చేస్తున్నాను. నేను మొన్న కూడా చెప్పాను. వంద శాతం మీకు నచ్చినా నచ్చకున్నా, ఎవరికి నచ్చినా, నచ్చకున్నా, మేము నిస్వార్థంగా పని చేస్తున్నామని బయట జనమే చెబుతున్నారు. నేను చెప్పడం లేదు. పైరవీలను మేము తగ్గించాము. సెక్రటేరియట్‌లో ఒకప్పుడు గుంపులు గుంపులుగా, మందలు, మందలుగా పైరవీకారులు ఉండేవారు. ఈ రోజు తుపాకీతో కొడతామంటే కూడా ఎవరూ లేరు. గతంలో ప్రమోషన్లకోసం, ట్రాన్సఫర్లకోసం విచ్చలవిడిగా అవినీతి జరిగేది. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అవినీతిని తగ్గించగల్గాము.

6300 పరిశ్రమలకు 15రోజుల లోపే పర్మిషన్లు ఇచ్చాము. it's on record దానికి కేంద్రప్రభుత్వమే మాకు సర్టిఫికేట్ ఇచ్చింది. ఇ.ఓ.డి.బి.లో ఈ రాష్ట్రం నెంబర్.1 అని ఫైనాన్స్ మినిస్ట్రీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, కామర్స్ మినిస్ట్రీ డిక్లేర్ చేసింది. ఇది అనత్యమా, ఇది తప్పా, వాస్తవం కాదా, ఏమి జరగడం లేదో ముందు ముందు చెబుతాను. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉండాలి. టెండర్లలో ఏమి జరిగింది, టెండర్లలో ఏమి జరుగుతోందీ, టెండర్లను ఓపెన్‌గా పిలుస్తారు, anybody can participate, it is an open tender. ఎవరైతే చట్టపరంగా టెండర్ ప్రాసెస్ చేస్తారో వారిది ఫైనల్ అవుతుంది. ఆన్‌లైన్ టెండర్లను పిలుస్తున్నాము. ఆన్‌లైన్‌లో అవినీతి ఎక్కడుంటుంది. Where is the scope? కాంగ్రెస్ నాయకుల కంపెనీలకు కూడా వర్క్స్ వచ్చాయి. కోమటిరెడ్డివారి కంపెనీకి కూడా టెండర్లు వచ్చాయి. ఆన్‌లైన్ టెండర్లు అన్న తర్వాత అక్కడ అవినీతికి ఆస్కారం ఉండదు. టెండర్లలో ఎవరైనా పాల్గొనవచ్చు. క్వాలిఫికేషన్ ఉన్న దాన్ని బట్టి అందరూ పాల్గొంటారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయలో కొన్ని వేల మంది పని చేస్తున్నారు. మిషన్ భగీరథ, ఇరిగేషన్ వర్క్స్, ఆర్ అండ్ బి వర్క్స్‌లో సుమారు 52, 53 కంపెనీలు పని చేస్తున్నాయి. అందులో కొన్ని బాంబే బేస్డ్ కంపెనీలు, డిల్లీ బేస్డ్ కంపెనీలు, హైదరాబాద్ బేస్డ్ కంపెనీలు, చెన్నై బేస్డ్ కంపెనీలు, ఎల్ అండ్ టి లాంటి కంపెనీలు, షాపూర్‌జీ, పాలాంజీలాంటి ఇంటర్నేషన్ స్థాయిలో పనిచేసే కంపెనీలు కూడా ఉన్నాయి. చట్టం ప్రకారం ఒకసారి ఆన్‌లైన్ టెండర్లు పెట్టిన

తర్వాత ఎవరైనా పాల్గొనవచ్చు. మాట్లాడితే దాంట్లో అవినీతి జరిగిందంటారు. రుజువు చేయాలి కదా? ఇప్పటికి మా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు వూర్తయినా ఒక్క అవినీతి అయినా నిరూపించారా? ఒక రూపాయి అయినా రుజువు చేశారా, గాలి మాటలు, గాలి ఆరోపణలు, నిరాధారమైన ఆరోపణలు తప్ప ఈ రోజుకు ఒక్క అవినీతి గురించి రుజువు చేశారా, నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా ఇష్టం వచ్చినట్లు మాటలు మాట్లాడుతున్నారు. మేము ఏమి చేయలేదని మీరు మాట్లాడితే ఎలా, పది జిల్లాలను 31జిల్లాలుగా, 125 కొత్త మండలాలను ఏర్పాటు చేసింది నిజం కాదా, అవి కూడా కనపడడం లేదా, ఇది ఎక్కడి అన్యాయం అధ్యక్షా, 17వేల చెరువులు మిషన్ కాకతీయ వల్ల బాగుపడలేదా?

2.10 మ. అధ్యక్షా, ఇంకొక ఆరేడు వేల చెరువులకు పనులు జరుగుతున్న విషయం వాస్తవం కాదా? మమ్మల్ని పక్షపాతం వహిస్తున్నారని అంటున్నారు. కానీ, మేము పక్షపాతం మోస్తలేము. ఇంతకు ముందే కిషన్ రెడ్డిగారు కూడా అన్నారు. మేము అసలు పక్షపాతం వహిస్తలేము కిషన్ రెడ్డి గారూ. ఈ దేశంలో మొట్టమొదటిసారిగా శాసనసభలో ఉన్న సభ్యులకు గౌరవం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు లక్ష్మణ్‌గారు గత సభలో ఫ్లోర్ లీడర్‌గా ఉన్నప్పుడు ఒక మాట అడిగారు. ఎం.ఎల్.ఏలకు ఇచ్చే మూడు కోట్ల రూపాయలకు మీరు కోత పెట్టకండి. అధికార పార్టీ ఎం.ఎల్.ఏలకు ఇచ్చిన విధంగానే మాకు కూడా ఇవ్వండని అడిగితే, వారికి మేము ఇచ్చిన విషయం వాస్తవం కాదా అధ్యక్షా? చరిత్రలో ఏ ప్రభుత్వమైన ఈ విధంగా ఇచ్చిందా? మిషన్ కాకతీయ కింద ప్రతి మండలానికీ , ప్రతి నియోజకవర్గానికి అక్కడ ఏ పార్టీ వారున్నారని చూడకుండా సాగునీటిని అందించాము. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నరిపడ త్రాగునీటిని అందిస్తున్నాం. కాంగ్రెస్, బి.జె.పి. పార్టీల వారు ప్రాతినిధ్యం వహిస్తున్న చోటుకు మంచినీటి సరఫరా ఉండదని మేము చెప్పలేదని తెలియజేస్తున్నాను.

మిషన్ కాకతీయ గానీ, మిషన్ భగీరథ గానీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధాప్య పించన్లు, రేషన్ బియ్యం వంటివి రాష్ట్రంలో ఏ మూల చూసినా అన్ని పథకాలు తెలంగాణ ప్రభుత్వమే ప్రవేశపెట్టింది. మన రాష్ట్రం వెనుకబడితే బాగుండదనే ఉద్దేశంతో బ్రాడ్‌బేస్డ్‌గా వ్యవహారం చేస్తున్నామే తప్ప ప్రతిపక్షాల మాదిరిగా మేము కుచ్చిత బుద్ధి పెట్టుకోలేదు. డబుల్ బెడ్‌రూం ఇండ్లనిర్మాణం విషయంలో ఎంత పెద్ద కుంభకోణం జరిగిందో అందరికీ తెలుసు, గౌరవ సభ్యులకు కూడా తెలుసు. మంథని నియోజకవర్గంలో వందశాతం వరకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించినట్లు మా దగ్గర రికార్డ్ ఉంది. డబుల్ బెడ్‌రూం నిర్మాణాల విషయంలో ఎంత పెద్ద అవినీతికి ఆస్కారం ఏర్పడిందో మీకు తెలుసు. అంతకుముందు లబ్ధిదారుల జాబితాలు శాసనసభ సభ్యులే ఎంపిక చేశారు. ఆ విషయంలో దయచేసి మీరందరు ఇన్‌వాల్వ్ కాకండి. పేదవారికిగూడు కావాలి. ఒక డబుల్ బెడ్‌రూం ప్లాట్‌కి ఐదు లక్షల నాలుగు వేల రూపాయల వరకు ఖర్చు అవుతోంది. అర్బన్ ప్రాంతాల్లో అయితే ఇంకా ఎక్కువ ఖర్చు అవుతోంది. హైదరాబాదులో మల్టీ స్టోరీడ్ ప్రాంతంలో అయితే 8,9 లక్షల వరకు ఖర్చు అవుతోంది. కాబట్టి లబ్ధిదారులకు ఆశలు చూపించి అక్రమాలు చేసే ఆస్కారం ఉంటుంది. అధికారులకు మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఇద్దాము. ఈ విషయంలో మీరు మాత్రం కలుగచేసుకోకండి. మీ నియోజకవర్గంలో మాత్రమే మీరు అధికారం పెట్టుకొండి. మీ నియోజకవర్గంలో ఏరియాను కూడా మీరే సెలెక్ట్ చేసుకోండి. లబ్ధిదారుల ఎంపిక కలెక్టర్లకు వదిలేయండని అడిగితే మా శాసనసభ్యులందరూ ఒప్పుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక మేము పట్టించుకోవడం లేదు. వారి పేరు మీద లాటరీ తీసి ఇస్తున్నాం. విద్యుత్‌శాఖ మంత్రిగారి నియోజకవర్గం సుర్యాపేటలో మూడొందల ఇండ్ల నిర్మాణాల ప్రారంభోత్సవానికి వెళితే, బార్యభర్తలిద్దరూ నా కాళ్లమీద వడి నా జీవితంలో ఇటువంటి ఇంట్లో ఉంటామని అనుకోలేదు. ఎటువంటి పైరవీలు చేయకుండా, ఎవరికి రూపాయి కూడా ఇవ్వకుండా లాటరీ ద్వారా ఇల్లు వచ్చిందని చెప్పి ఏడ్చారు.

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో శ్రీనివాస్‌గౌడ్ గారి ఆధ్యర్యంలో దాదాపుగా వెయ్యి, వదిహేను వందల ఇండ్లనిర్మాణాలు పూర్తవుతున్నాయి. ఇంకో రెండు వేల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అక్కడ లబ్ధిదారులు గానీ, ఎం.ఎల్.ఏ.లు గానీ ఎంపిక చేయలేదు. జిల్లాకలెక్టర్ గారే ఎంపిక చేస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎవరెవరికి ఇండ్లను ఇవ్వాలనేది లాటరీ తీస్తున్నారు. ఈ విధమైన పారదర్శకతతో ముందుకు వెళుతున్నామనేది వాస్తవం కాదా? రెండు లక్షల అరవై వేల డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలను ఈ టర్మ్‌లో పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చాము. వందకు వందశాతం ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. అలాగే, లక్ష ఇండ్ల నిర్మాణాలు హైదరాబాదులో కడతామని చెప్పాము. మున్సిపల్ మినిస్టర్‌గారు ఈ మధ్యనే 16, 17 వేల ఇండ్లకు సంబంధించి ఒక బృహత్ మెగా ప్రాజెక్టు ఉందన్నారు. అది ఖుత్బుల్లాపూర్‌లో ఉందని అనుకుంటున్నాను. కొల్లూరు ప్రాంతంలో దాదాపు 16,17 వేల భారీ ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టుకు రెండు, మూడు రోజుల్లో వెళ్లి శంకుస్థాపన చేయబోతున్నాను. ఈ స్కీమ్ ఇప్పుడు మంచి టేకప్ అయ్యి స్పీడ్ అందుకుంది. ఆ విధంగా హైదరాబాదులో లక్ష ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష అరవై వేల ఇళ్లు దానికి అదనంగా ఇంకో నలభై వేలు కలిపి మొత్తం మూడు లక్షల ఇళ్లు ఈ టర్మ్‌లో నిర్మించి ఈ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేస్తాము. ఈ స్కీమ్‌లో చాలా మంచి ప్రోగ్రెస్ వచ్చింది. స్కీమ్ అర్థంకాక మొదట్లో కొన్ని స్లంప్ జరిగిన మాట వాస్తవం.

కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా, దేవాదుల ప్రాజెక్టులు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. వాటన్నింటిని ఇరిగేషన్ శాఖ మంత్రిగారు అహోరాత్రులు శ్రమించి రాత్రనక, పగలనక ప్రాజెక్టుల వద్దకు మోటారు బైకు మీద గానీ, కాలినడకన గానీ, కాలవల వెంట తిరిగి పెండింగులో ఉన్న ప్రాజెక్టుల పనులు చేయిస్తేనే పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తవుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో అరున్నర లక్షల ఎకరాలు, సెకండ్ క్రాప్ వంటలకు ప్రాజెక్టు నీళ్ల ద్వారా సాగు చేసుకుంటున్న విషయం వాస్తవం కాదా? ఇవన్నీ ప్రతిపక్ష సభ్యుల కళ్లకు కనబడటం లేదా? మహబూబ్‌నగర్ జిల్లాకు వెళ్లి చూద్దామా? వచ్చే జూన్ నెలలో మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టుతో కలుపుకుంటే సుమారు పది లక్షల ఎకరాలకు ప్రాజెక్టుల ద్వారా సాగునీటిని అందించబోతున్నామని సగర్వంగా నేను మనవిచేస్తున్నాను.

చిన్న చింతకుంట, ఖిల్లా ఘనపురం మండలాల్లో గనప సముద్రం నిండితే కవిత్వాలు, వ్యాసాలు రాస్తున్నారు. నేను వార్తా పత్రికల్లో చదివాను. నిన్న గాకమొన్న ఇరిగేషన్ మినిస్టర్‌గారు వెళ్లారు. తొమ్మిది సంవత్సరాల నుండి అత్యంత కరవు బారినపడిన చేర్యాల, బచ్చన్నపేట ప్రాంతాల్లోని యువకులంతా వలసపోయారు. అటువంటి ఆ ప్రాంతాల్లో మద్దూరు మండలంలో లద్నూరు చెరువును ఇప్పుడు నింపితే అలుగుపారుతోందని వార్తా పత్రికల్లో ఇస్తున్నారు. ఈ విషయం అబద్ధమా? దేవాదుల ప్రాజెక్టును ఇష్టం వచ్చినట్లు నిర్మిస్తే, రీ డిజైన్ చేసి అద్భుతంగా తయారు చేశాము. తాత్కలికంగా కట్టవేసి ఈ టైంలో దేవాదుల ప్రాజెక్టుల పనులను పూర్తి చేస్తున్నాం. జనగామ, స్టేషన్‌ఘనపూర్, పాలకుర్తి, హుస్నాబాద్‌లోని కొన్ని ప్రాంతాలకు మే నెలలో ఆ నీళ్లను పంపించేసి రోహిణి కార్తె రాకముందే ఐదారొందల చెరువులను నింపే కార్యక్రమాన్ని ఇరిగేషన్ మంత్రిగారు చేస్తున్న విషయం నిజం కాదా? సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు చేశారా? మనం కళ్లతో చూశామా? ఇప్పుడు చూస్తున్నాం. Right now, anybody can go and see. Is it not a fact? ఏమీ అభివృద్ధి జరగడం లేదనడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గంలో ఎం.ఎల్.ఏ.గా పోటీ చేయకముందే జిల్లా మంత్రి కాబట్టి వారు నా దగ్గరికొచ్చి పాలేరు ప్రాజెక్టు ఎండిపోయింది. మీరు ఏ విధంగా అయినా ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలి. మీరు చెబుతున్నటువంటి సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి మూడు, నాలుగు సంవత్సరాల సమయం పడుతుంది. అప్పుడు వారు అక్కడ ఎం.ఎల్.ఏ.గా పోటీ చేయలేదు. అప్పుడు స్వర్గీయ వెంకటరామిరెడ్డిగారు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎం.ఎల్.ఏ.గా ఎన్నికయ్యారు. అయినప్పటికీ అవన్నీ వట్టించుకోకుండా జిల్లా మంత్రిగా బాధ్యత తీసుకొని భక్తరామదాసు ప్రాజెక్టు ప్రారంభిస్తే ఇప్పుడు లక్ష ఎకరాల పైచిలుకు వ్యవసాయ భూములకు ప్రయోజనం చేకురుతుందనే ఆలోచనతో ఆఘమేఘాల మీద ఆ ప్రాజెక్టును పూర్తి చేయించి రికార్డ్ సృష్టించాం. చరిత్రలో ఈ విధంగా ఎక్కడా జరగదు. మన డి.జి.పీ మహేందర్ రెడ్డి గారిది కూడా అదే నియోజకవర్గం. వారు స్వయంగా చెప్పిందేమిటంటే, 45 ఏళ్లలో 36 ఏళ్ల పాటు కరువు బారిన పడిమా బ్రతుకులు పాలేర్లుగా ఉన్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. అక్కడి ప్రజలంతా బ్రహ్మాండంగా మంత్రిగారికి నీరాజనం పడుతున్నారు. ఇది వాస్తవం కాదా? ఇది అబద్ధమా?

ప్రతిపక్షనభ్యులు మాట్లాడితే ప్రాజెక్టు రీ డిజైన్ ఎందుకు చేశారని ప్రశ్నిస్తున్నారు. అసలు మీ బతుకులకు డిజైనే చేయలేదు కదా! తమ్మిడి హట్టి, ప్రాణహిత–చేవెళ్లకు పర్మిషన్ ఉందా? అటవీ అనుమతి ఉందా? మహారాష్ట్రతో ఒప్పందం అయిందా? ఆదిలాబాద్ జిల్లాలో ఒక పెద్దాయన శ్రీరాంచంద్రారెడ్డి గారు ఉండేవారు, వారు ఎన్నికలు రాగానే లోయర్ పెన్‌గంగ అబ్బీ లాయెంగే అన్ని చెప్పి ఓట్లు దంచుకునేవాడు. 55 సంవత్సరాలు అయినా పూర్తి కాలేదు. తట్టెడు మట్టి కూడా తీయలేదు, మహారాష్ట్రతో ఒప్పందం చేసుకోలేదు. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టును మహారాష్ట్ర భూ–భాగంలో పైన నబ్‌మెర్జెన్స్ చేసి కట్టాలి. మహారాష్ట్ర కట్టడం లేదనే నెపంతో స్టోరీలు చెప్పారు తప్ప కట్టలేదు. కానీ ఈనాడు ఇరిగేషన్ మినిస్టర్ గారు, అక్కడి జిల్లా మంత్రి జోగురామన్నగారు మరియు ఇంద్రకరణ్‌రెడ్డి గారు 22 ట్రిప్పులు అటెండర్ల మాదిరిగా తిరిగారు. ఆ మంత్రి నాగ్‌పూర్‌లో ఉంటే అక్కడికి వెళ్లారు, అక్కడి నుండి మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లారు. వాళ్లను బతిమాలి, బామాలి ఒప్పించుకోని, అంతరాష్ట్ర ఒప్పందం చేసుకొని 60 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టును రీడిజైన్ చేసి, చెనాకా - కొరాటా రూపంలో ఉన్న బ్యారేజీలను చూడటానికి పది, పదిహేను రోజుల క్రితమే వెళ్లాను. ఐదారు నెలల్లో 50 వేల ఎకరాలకు నీళ్లు రాబోతున్నాయి. దానిని ఎక్స్‌ప్యాండ్ చేయమని చెప్పాం. దాని కోసం కొన్ని కొత్త రిజర్వాయర్లు చూస్తున్నాము. చెనాకా - కొరాటా దగ్గరికి వెళితే బ్యారేజీ కనిపించదా? ఇవన్నీ అసంబద్ధంగా చేసి ఒప్పందమే చేసుకోలేకపోయారు. కేంద్రంలో కాంగ్రెస్, రాష్ట్రంలో కాంగ్రెస్, మహారాష్ట్రలో కాంగ్రెస్ అయినా ఒప్పందాలు చేయలేదు. మేము మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పాము. కర్ణాటక వరవాడ ప్రాజెక్టు కడుతుంటే బస్తీమే సవాల్ అనుకోవాలి. ఆడవాళ్లను పోలీసులు కొట్టివంపివ్వాలి. అనుసరమైన రాజకీయవరమైన పనులు చేశారు. మహారాష్ట్రతో వంచాయితీ, కర్ణాటకతో వంచాయితీ, పొరుగు

రాష్ట్రాలతో పంచాయితీ, మనం వెళితేనే ఒక శత్రు వైఖరి కనబడుతోంది. నేను దేవేంద్ర ఫడ్నవీస్ గారి దగ్గరికి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా వెళ్లినప్పుడు, సాధారణంగా ఆ రాష్ట్రముఖ్యమంత్రి ముందుగా స్వాగతం పలుకుతారు.

2.20 మ. తరువాత మళ్లీ మాట్లాడతారు. వారిని నేను రిక్వస్ట్ చేస్తున్నాను. దయచేసి మీరు చేయండి, మీ అధికారులున్నారు, మా అధికారులున్నారు. దేవేందర్ గారు దయచేసి నాకు ముందు అవకాశం ఇవ్వండి అంటే ఇచ్చారు. నేను అప్పుడు చెప్పాను. మేము ఇవ్వాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లేము. శత్రువైఖరితో రాలేదు. మేము, లివ్ లెట్ లివ్ అని వచ్చాము. మీతో వ్యతిరేక భావనతో లేము. కాబట్టి పాత భావన తీసివెయ్యండి, now we are in Telangana State. కాబట్టి దయచేసి పరస్పరం సహకరించుకుందాము. ఒకరి అవసరం ఒకరికి ఉంటుంది. బతుకుదామని చెబితే, వాతావరణం మొత్తం అయిదు నిమిషాల్లో ఛేంజ్ అయిపోయింది. అప్పటిదాకా స్టిఫ్‌గా ఉన్న వాళ్ల అధికారులు, చేతులు కలుపుకొని నవ్వారు. మన చీఫ్ సెక్రటరీ, వాళ్ల చీఫ్ సెక్రటరీ, మన ఇరిగేషన్ సెక్రటరీ, వాళ్ల ఇరిగేషన్ సెక్రటరీ అందరూ చేతులు కలుపుకున్నారు. ఫ్రెండ్లీ వాతారణంలో మాట్లాడి చేశాము. దాని ఫలితం ఇవ్వాళ తమ్మిడిహట్టికి బదులు మేడిగడ్డ ప్రాజెక్టుకు ఒప్పందం చేసుకున్నాము, అద్భుతంగా నిర్మాణం జరుగుతోంది. వాళ్లు చెప్పిన ఎత్తుకు తమ్మిడిహట్టి ప్రాజెక్టుకు కూడా ఒప్పందం చేసుకున్నాము. దానితో ఆదిలాబాద్ జిల్లాలోని లక్షా యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నాము. ప్రస్తుతం మంచిర్యాల జిల్లా అవుతుంది. అది త్వరలో స్టార్ట్ కాబోతోంది. ఆ విధంగా చేశాము తప్ప నెపాలు నెట్టి ప్రజలకు పని కాకుండా మేము చూడలేదు.

అధ్యక్షా, పాలమూరు, రంగారెడ్డి, డిండి, కాళేశ్వరం, సీతారాం ప్రాజెక్టులు యుద్ధ ప్రతిపాదన నిర్మాణం అవుతున్నాయి, అది నిజం కాదా? కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచమంతా కనబడుతోంది. వేలాది మంది వెళ్తున్నారు. బస్సులలో, కార్లలో వెళ్తున్నారు. నిజామాబాద్, బాన్సువాడ, బాల్కొండ, హుస్నాబాద్, హుజూరాబాద్ నుండి వెళ్తున్నారు. శాసన పరిషత్ చైర్మన్ గారి ఆధ్వర్యంలో ఎంఎల్‌సీలు వెళ్లి చూసివచ్చారు. వాళ్లందరికీ కనబడుతోంది. సిడబ్యుసి ఛైర్మన్‌కు కనబడుతోంది. ఇతర రాష్ట్రాల వారికి కనబడుతోంది. వీళ్లకు వాళ్లకు మాత్రం కనబడడం లేదు. వీళ్లు ఏ కళ్లతో చూస్తున్నారో, ఎందుకు కనబడడం లేదో అర్థం కావడం లేదు. రేపు ఐ క్యాంప్‌లో వీళ్లను చూపించాలా? ఏమి చెయ్యాలో తమరు నిర్ణయించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధాలుంటాయి. రాజ్యాంగబద్ధమైన కాన్స్‌టిట్యూషనల్ రిలేషన్స్ ఉంటాయి. రెండు ప్రభుత్వాలు నడిపే పెద్దలుగా కొన్ని సందర్భాలలో మంచిచెడ్డ మాట్లాడుకుంటాము. నిన్న బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు అమిత్ షా గారు నాకు ఫోన్ చేశారు. బడ్జెట్ పాస్ చెయ్యడం అనేది స్టాచుటరీ ఆబ్లిగేషన్. దానికి అందరూ సహకరించాల్సి ఉంటుంది. మనం కూడా అంతే కదా. దాన్ని గిలిటెన్ చేయడం సంస్కారం కాదు. బడ్జెట్‌ను పాస్ చెయ్యాలి, మీ ఇష్యూ ఉంటే మీరు మాట్లాడండి, మీము వద్దనడం లేదు. రిజర్వేషన్స్ కావొచ్చు, ఇంకొకటి కావచ్చు, ఏదైనా మాట్లాడండి. రావు సాబ్ మీరు కూడా రాష్ట్రప్రభుత్వాన్ని నడుపుతున్నారు కదా, సహకరించండి అని అన్నారు. మేము కో ఆపరేట్ చేస్తామని చెప్పాను. తప్పకుండా కో ఆపరేట్ చేస్తాము. చెయ్యాలి అధ్యక్షా. రాజ్యాంగబద్ధమైనవద్ధతి అది. శాసనసభకు ఫలానా తేదీ లోపల చెయ్యాలని ఉంటుంది, ఆ తేదీ లోపు చేయాల్సిందే, తప్పదు. అది కాన్స్‌టిట్యూషనల్ ఆర్డర్. మనం కూడా పాస్ చెయ్యాలి. కాబట్టికేంద్రప్రభుత్వానికిమేము చెప్పాము. మాకు అనేక రంగాలలో అన్యాయం జరిగింది. కొంత మీరు సవరించాలని చెప్పాము. కొన్ని వాళ్లు చెయ్యలేదు. కొన్ని చేశారు. చేసిన దానికిమేము ధన్యవాదాలు చెప్పాము. జాతీయ రహదారుల సగటు చాలా తక్కువగా ఉండేది. ఆర్ అండ్ బీ మినిస్టర్ గారు, అధికారులు ఇరవై, ముప్పై ట్రిప్పులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలతో మాట్లాడారు. నేను వర్సనల్‌గా వెళ్లాను. నితిన్ ఘడ్కరీ గారితో మాట్లాడాను. వారు మంజూరు చేశారు. దాదాపు 4465 కి.మి మేరకు జాతీయ రహదారులు రాష్ట్రానికి సాధించాము. అంతకు ముందున్న దానికంటే ఎక్కువ అధ్యక్షా. అరవై సంవత్సరాల చరిత్రలో ఇలా సాధించామంటే ఇది వాస్తవం కాదా? ఈ ప్రభుత్వం తీసుకురాలేదా? ఈ ప్రభుత్వం ఘనత కాదా? ఇది కూడా కనపడదు. మనం అనేక రాష్ట్రాల కంటే కింద ఉన్నాము. నేషనల్ ఆవరేజ్ లేనేలేదు. తెలంగాణ తెచ్చిన తరువాత Telangana has crossed the national average. జాతీయ సగటును కూడా తెలంగాణ మించిపోయింది. ఇది ఇంట్లో కూర్చుంటే వచ్చిందా, ఊరికే వచ్చిందా? ఎన్ని ప్రయత్నాలు చెయ్యాలి, ఎన్ని పైరవీలు చెయ్యాలి, ఎన్ని తిరగాలి, ఎన్ని ట్రిప్పులు వెళ్లాలి, ఎంత డిప్లమసీ కావాలి? కరెంట్ కష్టాలు కడతేర్చిన మాట వాస్తవం కాదా? అది కూడా అబద్ధమా? అది కూడా కనబడడం లేదా? విమర్శ చేయడానికి ఒక హద్దు, పద్దు ఉండాలి. కరెంట్ 3283 మె.వా తో సోలార్ పవర్ ప్రొడక్షన్‌లో దేశంలో తెలంగాణ నంబర్ వన్‌లో ఉన్న మాట వాస్తవం కాదా? ఇది కూడా కనపడదా? తెలంగాణ ఏర్పడిన నాడు ఈ రాష్ట్రానికి ఉన్న సోలార్ పవర్ కేవలం ఎనిమిది నుండి పది మెగావాట్లు మాత్రమే. ఇవ్వాళ తెలంగాణ ప్రొడ్యూస్ చేస్తున్న సోలార్ పవర్ 3283 మె.వా. మనకు నేషనల్ అవార్డు వచ్చింది. కేంద్రప్రభుత్వం ప్రశంసించింది. ఇది వాస్తవం కాదా? ఇది కూడా కనపడదా? ఇది అంతా అబద్ధమా? రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన నాడు ఈ రాష్ట్రంలో ఉన్నది 7778 మెగావాట్లు. అందులో రెండున్నర వేల మెగావాట్లు హైడల్ పవర్

అధ్యక్షా. అది వాన పడితే వస్తుంది లేకపోతే రాదు. చాలా క్లిష్టమైన పరిస్థితి అధ్యక్షా. ఈ రోజు దాన్ని 15,344 మె.వాకి తీసుకెళ్లాము. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లు అద్భుతమైన వేగంతో పనిచేస్తున్నాయి. చరిత్రలో ఎప్పుడూ లేనంత వేగంగా పర్యావరణ అనుమతులను తెచ్చాము. శరవేగంగా ఆ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ఎన్‌టీపీసి చేస్తున్న 1600 మె.వా కలుపుకొని రాబోయే రెండు సంవత్సరాలలో 28,000 మె.వా సామర్థ్యానికి ఈ రాష్ట్రాన్ని తీసుకొని వెళ్తున్న పరిస్థితి కనపడడం లేదా? అధ్యక్షా, నిజాన్ని ఒప్పుకుంటే మంచిది. గోదాముల సామర్థ్యం గురించి ప్రజలు వింటున్నారు. గతంలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉండేది. ఈరోజు దాన్ని 23 లక్షల మెట్రిక్ టన్నులకు తీసుకెళ్లిన విషయం వాస్తవం కాదా? ప్రతి మండల కేంద్రంలో నిర్మాణమైన గోదాములు మీకు కనపడడం లేదా? మేము తప్పు చెబితే ప్రజలు రేపు మా చెవులు పిండరా? ఇది కూడా అబద్ధమేనా? మీరు నిర్లక్ష్యం చేసిన ప్రతి దాని విషయంలో అద్భుతమైన ప్రగతిని సాధించాము. మీరు చేయలేని పనులను మేము చేసి పెట్టుబడులను ఆకర్షిస్తున్నాము. 6202 పరిశ్రమలకు పర్మిషన్ ఇస్తే, చెప్పబడ్డ 15 రోజులలో 3702 యూనిట్లు ఉత్పత్తిని కూడా ప్రారంభించాయి. ఎవరైనా నరే వెళ్లి చూసుకోవచ్చు. దాని జాబితా ఉంది. గూగుల్‌లో ఇండస్ట్రీస్ వెబ్‌సైట్‌కెళ్లి చూడండి. అప్పుడు మీకు కనపడతాయి. మిషన్ భగీరథ అధ్యక్షా. ఏదంటే అది మాట్లాడడం అలవాటైయ్యింది. ప్రజలు గమనిస్తున్నారు. వాళ్లపాలనలో ఫ్లోరైడ్ వాటర్‌తో ప్రజల నడుములు కుంగిపోయాయి, వంగిపోయాయి, దెబ్బతిన్నాయి తప్ప కనికరం రాలేదు. నీళ్లు ఇవ్వలేదు. రాష్ట్రంలో ఒకే దెబ్బతో ఈ సమస్యను పరిష్కరించాలని WHO చెబుతోంది. నీళ్ల ద్వారానే ప్రజలకు జబ్బులొస్తున్నాయని చెప్పారు. ఆ బాధను తీర్చడానికి మిషన్ భగీరథ కార్యక్రమాన్ని తీసుకున్నాము. రాబోయే రెండు మూడు నెలలో అన్ని గ్రామాలకు నీళ్లు వస్తాయి. ఆ తరువాత రెండు, మూడు నెలల్లో ఇంటింటికీ నల్లాలు బిగించే కార్యక్రమాన్ని గౌరవ శాసనసభ్యులు వారి నియోజకవర్గాలలో చేస్తున్నారు. 5500 గ్రామాలలో ఆల్‌రెడీ నీళ్లు వచ్చాయి. ఇది కనపడడం లేదా? ఇది నిజం కాదా? ఎంత హాస్యాస్పదం అంటే, మిషన్ కాకతీయ ద్వారా చెరువులు తవ్వారు, మళ్లీ మిషన్ భగీరథ ఎందుకు అని జీవన్ రెడ్డి గారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు ఆయన. మీరిచ్చే నీళ్లతో బట్టలు పిండుకోవాలి అని అన్నారు. మీకేం బాధ? బట్టలు పిండుకోవద్దా, నువ్వు మాత్రం మంచిగా పిండుకోవాలి. మన ఇళ్లల్లో, మన బంగళాలలో నీళ్లు బాగా రావాలి. ప్రజలేమో చెరువు నుండి తీసుకొచ్చుకోవాలి. ఇది కాంగ్రెస్ పార్టీ ఫ్యూడల్ మనస్తత్వానికి ప్రతీక. మిషన్ కాకతీయ ఉంది మళ్లీ భగీరథ ఎందుకు, వంద లీటర్ల నీళ్లు ఎందుకు? ప్రజలకు మంచి వసతి ఏర్పడుతుంటే, దానిని అర్థం చేసుకోకుండా ఉల్టా మాట్లాడడం అనేది వారి విజ్ఞతకే వదిలేద్దాము. దాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి, వారి నియోజకవర్గం ప్రజలు అర్థం చేసుకోవాలి. నీళ్లు మిగిలాయి, గోదావరి నీళ్లతో బట్టలు ఉతుక్కుంటారు, స్నానం చేస్తారు తప్పా, ఆ సౌకర్యం ప్రజలకు రావద్దా? అది రాకూడదంట. అది కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు జీవన్‌రెడ్డి గారి ప్రవచనం అధ్యక్షా.

2.30 మ. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకుడు జీవన్‌రెడ్డి గారి ప్రవచనం ఇది. ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాలు పెరిగిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మంత్రి లక్ష్మారెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వాసుపత్రులు మెరుగుపడి, ఆపరేషన్ థియేటర్లు మెరుగుపడి బ్రహ్మాండంగా పనిచేస్తున్న మాట వాస్తవం కాదా? మన గవర్నర్ గారు ప్రతి హెల్త్ చెక్ గురించి గాంధీ ఆస్పత్రికే వెడుతున్న మాట వాస్తవం కాదా? సభాపతి గారు కూడా అప్పుడప్పుడు అనారోగ్యం వచ్చినప్పుడు నిమ్స్ ఆస్పత్రికి వెడుతున్న మాట వాస్తవం కాదా? ఇవన్నీ మేం ఒప్పుకోం, మేం అంత దరిద్రంగా చేశాం కాబట్టి ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరిగానే ఉండాలని అంటే మేం ఏం చేయలేము. కాంగ్రెస్ హయాంలో న్యగ్గర్లను బాగా పెట్టి పోషించినందుకు అడవులన్నీ ధ్వంసం చేశారు. ఇప్పుడు ఆ అడవులను పునరుద్ధరించడానికి అష్టకష్టాలు పడి హరితహారం ప్రోగ్రాంను ప్రవేశపెట్టి చేస్తున్నది కాంగ్రెస్ నాయకులకు కనబడటం లేదా?

దళితులు, గిరిజనులు, బి.సిలు, మైనారిటీలు ఈ కాంగ్రెస్ పార్టీకి గతంలో కనిపించారా? మైనారిటీల ఓట్లతో గతంలో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందింది. మైనారిటీల కోసం 204 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉన్నదా అని అడుగుతున్నాను. ఎప్పుడైనా కలనైనా క్నూరా అని అడుగుతున్నాను. గతంలో కృష్ణయ్య గారు ప్రతిసారి విద్యార్థుల మెస్ ఛార్జీల గురించి కొట్లాడేవారు. వారి బ్రతుకంతా కొట్లాటనే. ఎవరూ అడగకుండా, ధర్నాలు లేకుండా బ్రహ్మాండంగా వారి సలహా తీసుకొని హాస్టల్ విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచిన మాట వాస్తవం కాదా? మన రాష్ట్రంలో బి.సిలు 50 శాతం జనాభా ఉన్నారు. వారికి న్యాయం చేయాలంటే ఒక్కరోజులో చేయలేము కానీ ప్రయత్నం మొదలుపెట్టి సిన్సియర్‌గా చేస్తున్నాము. 119 నియోజకవర్గాలలో 119 బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలు టేకప్ చేసిన మాట వాస్తవం కాదా? ఇంతటితోనే సరిపోయిందని నేను చెప్పడం లేదు. మా ఆలోచన ప్రకారం ప్రతి మండలానికి ఒక బి.సి రెసిడెన్షియల్ పాఠశాల రావాల్సిన అవసరమున్నది. ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు కేజీ టు పీజీలో భాగంగానే పెట్టాం. విద్యాశాఖ మంత్రిగారు ఎప్పటికప్పుడు కలుగజేసుకొని పర్యవేక్షణ చేస్తున్నారు. అప్పుడప్పుడు మంత్రులు,

శాసనసభ్యులు కూడా ఆయా రెసిడెన్షియల్ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనం చేసి అక్కడే నిద్రిస్తున్నారు.

ఉన్నత వర్గాలలో కూడా పేదవారు ఉన్నారు కాబట్టి వారికి కూడా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని నా మీద ఒత్తిడి తీసుకొస్తున్నారు. వాస్తవానికి ఉన్నత వర్గాల వారికి అన్ని రకాలుగా సీట్లు కల్పించాము. అంటే ఉన్నత వర్గాల వారు కూడా రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదుకోవాలనే ఆసక్తి కలిగించే మంచి స్టాండర్డ్స్‌తో రూ.1 లక్షా 10వేలు ఒక్కొక్క విద్యార్థి మీద ఖర్చు పెడుతున్నాము. రెసిడెన్షియల్ పాఠశాలలు అంటే అగ్గిపెట్టెలా? జేబులో దాచుకునేవా? ఒక్క మినిస్టర్ నియోజకవర్గంలోనైనా ప్రత్యేకంగా పెట్టామా లేదంటే ప్రతిపక్ష పార్టీ సభ్యుడి నియోజకవర్గమని ఏర్పాటు చేయకుండా ఉన్నామా? 119 నియోజకవర్గాలకు గాను 119 నియోజకవర్గాలలో రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశాము. మేం పక్షపాత వైఖరి వహించలేదు. మాకు ఎవరూ పైరవీ చేయలేదు. ఈ విధంగా ఒకసమతుల్యమైన వద్ధతులలో అద్భుతంగా చేశాము. ఇవే కాదు ఏ ఫ్రంట్‌లో మేం ఊరుకోలేదు. తెలంగాణ ప్రజలకు తెలుగు రాదని కించపరిచారు. కానీ సాహిత్యంలో, కళలలో, సాంస్కృతిక వ్యవహారాలలో తెలంగాణ వైభవం ఏర్పాటులో ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా ప్రపంచమే ఆశ్చర్యపడే విధంగా ఈ ప్రపంచానికి తెలియజెప్పిన మాట వాస్తవం కాదా? తెలుగు మహాసభలకు ఎన్ని దేశాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు, ఎంత గొప్పగా సభ జరిగింది, ఎంతమంది పాగిడారు, తెలంగాణ సంస్కారానికి ఎన్నో రాష్ట్రాల నుంచి, కేంద్ర సాహిత్య అకాడమీ నుంచి వచ్చిన వారిని గౌరవించాము. ప్రపంచ తెలుగు మహాసభలు గొప్పగా జరుపుకున్న మాట వాస్తవం కాదా?

అధ్యక్షా, నేను ఇంకొక మాట అడుగుతున్నాను. అంగన్‌వాడీలకు తెలంగాణ రాష్ట్రం చెల్లిస్తున్న జీతం ఈ దేశంలో ఇంకొక రాష్ట్రమేదైనా చెల్లిస్తున్నదా అని అడుగుతున్నాను. అంగన్‌వాడీలకు జీతాలు పెంచారని సున్నం రాజయ్య గారు ఇంతకుముందే అభినందించారు. ఆశా వర్కర్లకు కూడా తెలంగాణ ప్రభుత్వం అత్యధిక జీతం చెల్లించబోతున్నది. ఆశా వర్కర్ల జీతాలు మళ్లీ పెంచబోతున్నాము. రెండు, మూడు రోజుల్లో నేను ఎంత పెంచుతున్నాననేది ప్రకటన చేస్తాను. వీరికి కూడా దేశంలోనే అత్యధిక జీతం ఇచ్చే రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది.

దేశంలోనే హోంగార్డులకు నెలకు రూ.20వేలు ఇస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం. ట్రాఫిక్ పోలీసులు రోడ్లమీద పొల్యూషన్‌లో డ్యూటీ చేస్తే వాళ్లలంగ్స్ దెబ్బతింటాయని వాళ్ల బేసిక్ పేలో 30 శాతం అలవెన్స్ అదనంగా ఇచ్చే ఒకే ఒక్కరాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. మనను చూసి మహారాష్ట్రపోలీసులు వారికికూడా జీతాలు పెంచాలని అక్కడి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఆటో రిక్షాలకు, వ్యవసాయ ట్రాక్టర్లకు రవాణా వన్ను రద్దు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాదా అని అడుగుతున్నాను. హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టాలనే ఆలోచన గత పాలకులు ఎప్పుడైనా ఆలోచించారా? బిజెపి పరిపాలనలో సుమారు 20 రాష్ట్రాలు ఉంటే కనీసం ఒక్క రాష్ట్రంలోనైనా హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారా అని సభ్యులు కిషన్ రెడ్డి గారిని అడుగుతున్నాను. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎవరూ ధర్నాలు చేయకుండా, అనవసరమైన రాద్ధాంతాలు చేయకుండా మేమే చేసుకుంటూ ముందుకు పోతున్నాము. వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఇతర దేశాలలో విద్యను అభ్యసించడానికి రూ.10 లక్షలు ఇచ్చే ఓవర్సీస్ స్కాలర్‌షిప్పును గ్రాంటు కింద మా ప్రభుత్వం రూ.20 లక్షలకు పెంచింది.

అంతే కాకుండా గర్భిణులు, బాలెంతలను ఆదుకోవాలని గత పాలకులు ఎప్పుడైనా ఆలోచించారా అని అడుగుతున్నాను. మేం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్‌ను ప్రపంచమంతా ప్రశంసిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం మన ఆరోగ్యశ్రీ పథకాన్ని కాపీ కొడుతున్నది. ఎందుకంటే దానికి సంబంధించిన వివరాలను ఇవ్వాలని కేంద్రం కోరగా నిన్ననే ఆరోగ్యశాఖ కార్యదర్శి శాంతకుమారి గారు ఆ ఫైల్‌మీద సంతకం తీసుకున్నారు. కేసీఆర్ కిట్ విషయంలో కూడా ఎప్పుడూ ఆలోచన చేయలేదు. ప్రభుత్వాసుపత్రులలో 2 లక్షలు ఉండే ప్రసవాలు ఇప్పుడు 6 లక్షల వరకు చేరుకున్నాయి. అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్‌లు తగ్గుతున్నాయి. నేను మన ప్రభుత్వ వైద్యులకు ఈ సభ ద్వారా సెల్యూట్ చేస్తున్నాను. ఎందుకంటే వారికి కొంచెం ఇన్‌సెంటీవ్ ఇచ్చినప్పటికీ వారి మీద పని భారం పెరిగినా లెక్కచేయకుండా మన ప్రభుత్వ వైద్యులు కష్టపడి పనిచేస్తున్నారు. తప్పనిసరిగా వారికి ఇన్‌సెంటీవ్ ఇంకా పెంచుతాము. ఈ డాక్టర్లకు దేశంలో తమిళనాడు రాష్ట్రం మరియు మన తెలంగాణ రాష్ట్రమే ఇన్‌సెంటివ్ ఇస్తున్నది. ఈ స్కీము కూడా మన వారికి కనిపించడం లేదా?

పేద కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వారి పెళ్లికి ఇబ్బంది కలుగొద్దనే ఉద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద రూ.75,116లు ఇస్తున్నాము. దేశంలో ఏ రాష్ట్రమైనా ఈ విధంగా ఇస్తున్నదా? ఈ అమౌంటును ఇంకా పెంచబోతున్నాము. రెండు, మూడు రోజులలో ప్రకటన చేస్తాము. మొట్టమొదట క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌తో ప్రారంభమై, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ అంటే రిటర్న్ తెచ్చేటటువంటిది, అస్సెట్స్ పెంచేటటువంటిది, పాజిటివ్ ఎక్స్‌పెండీచర్. అలాగని నంక్షేమ రంగాన్ని కూడా ఆపకుండా రెండూ సమపాళ్లలో తీసుకొని పేదలకు ఎవరైతే వల్నరబుల్ ఉన్నారో వారి

సంక్షేమం చేస్తూ క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌లో కూడా లాంగ్ లాస్టింగ్ స్కీములు అంటే ప్రాజెక్టులు కావచ్చు, మంచినీళ్లు కావచ్చు, చెరువులు కావచ్చు, విద్యుచ్ఛక్తి కావచ్చు, రోడ్లు కావచ్చు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ కావచ్చు రెండింటినీ సమాంతరంగా చాలా తెలివిగా ముందుకు తీసుకొని పోతున్నాము.

గర్భిణీ స్త్రీలకు "అమ్మ ఒడి" అనే స్కీమును ప్రవేశపెట్టి వారికి కావలసిన మాత్రలిచ్చి, అన్ని చెక్‌లు టైంకి చేయించి వారి ఇంటి నుంచి ఆస్పత్రికి తీసుకొచ్చి ప్రసవం అయిన తరువాత మరలా ప్రభుత్వ వాహనంలోనే వారిని వారి ఇంటి దగ్గర వదిలిపెట్టిన ప్రభుత్వాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా అని అడుగుతున్నాను. ఈ స్కీము బిజెపి వరిపాలనలో ఉన్న సుమారు 20 రాష్ట్రాలలో అమలు చేస్తారా అని అడుగుతున్నాను.

బీడీ కార్మికులకు సంబంధించి భృతి కింద నెలకు రూ.1000 ఇస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ రాష్ట్రం తప్ప దేశంలో మరొక రాష్ట్రం ఉన్నదా అని అడుగుతున్నాను. గత కాంగ్రెస్ పాలకులకు వారి 58 సంవత్సరాల పరిపాలనలో బీడీ కార్మికులు కనిపించలేదు, కనిపించరు కూడా. అదే విధంగా ఒంటరి మహిళలకు పెన్షన్ ఇవ్వాలని గత పాలకులెవరూ ఆలోచించలేదు. దేశంలో ఏ ఒక్క రాష్ట్రమైనా ఇస్తున్నదా? మేం బోదకాలు ఉన్నవారికి కూడా సుమారుగా 45వేల మందికి నెలకు రూ.1000 చొప్పున పెన్షన్ ఇచ్చి మానవత్వంతో ఆదుకుంటున్నాము. 108, 104, అమ్మఒడి కాకుండా అద్భుతమైన పద్ధతిలో ఒక కార్యక్రమానికి రూపకల్పన చేస్తే ఇదే కాంగ్రెస్ పార్టీ సభ్యులు మమ్మల్ని అవహేళన చేశారు. గొల్ల, కురుమ సోదరులకు గొర్రెలను పంపిణీ చేస్తామని అంటే అపహాస్యం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 50 లక్షల గొర్రెలను యాదవులకు పంపిణీ చేయడం జరిగింది. వాటికి 15 లక్షలు కొత్తపిల్లలు కూడా పుట్టాయి. తెలంగాణ రాష్ట్రంలో ఒకసంవత్సరం లోపు 65 లక్షల కొత్తగొర్రెలు యాడ్ అయిన మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. మనుషుల కోసం దవాఖానాలు, అంబులెన్సులు ఉంటాయి. కానీ మొదటిసారి తలసాని శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున సంచార పశు వైద్యశాలను ప్రవేశపెట్టిన ఘనత ఈ దేశంలో ఒక్క తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని నేను తెలియజేస్తున్నాను. సంచార పశు వైద్యశాల వ్యాన్‌లు చాలా పెద్దగా ఉంటాయి. ఇవి ప్రతిరోజూ రోడ్ల మీద తిరుగుతున్నా కాంగ్రెస్ నాయకులకు మాత్రం కనబడవు.

వీటన్నింటిని మించి కాంగ్రెస్ పార్టీ సభ్యులకు రైతాంగం మీద చాలా ప్రేమ ఉన్నట్లుగా మాట్లాడుతుంటారు. వారి పాలనలో రైతుల స్థితిగతులు ఏ విధంగా ఉన్నాయి, వలసలు ఏ విధంగా పెరిగాయి, ఏ విధంగా ఆంధ్ర నాయకులకు తలొగ్గి కృష్ణా, గోదావరి నదీజలాలను కృష్ణార్పణం చేశారనే చరిత్ర మొత్తం నేను చెప్పాను. భూ రికార్డులను నిజాం నవాబు చేసిన తరువాత మరలా ఎవరూ ముట్టుకోలేదు. ఇందులో మాఫియాలు, నకిలీ పాస్ పుస్తకాలు, నకిలీ స్టాంపులు వంటి వాటితో చెలరేగిపోయారు. మేం చాలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని భూ రికార్డుల ప్రక్షాళన చేయడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయలేదు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు గుజరాత్‌లో భూ రికార్డుల ప్రక్షాళన మొదలుపెట్టి ఎనిమిది సంవత్సరాలైనప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదు.

2.40 మ. ఇంకా ప్రాసెస్ జరుగుతోంది. కానీ, దానిని పర్‌ఫెక్ట్‌గా డిజైన్ చేసి పని చేసిన మన రెవెన్యూ అధికారులకు మొన్ననే ఇన్‌సెంటీవ్స్ ఇచ్చాను. ఈ సందర్భంగా నేను వారికి సెల్యూట్ చేస్తున్నాను. అసైన్డ్ భూములను కూడా కలుపుకుని బ్రహ్మాండంగా 96 శాతానికిపైగా భూరికార్డులను ప్రక్షాళన చేశాము. అతి త్వరలో రైతులకు పాసు పుస్తకాలు కూడా ఇవ్వబోతున్నాము. ఈరోజు రైతులు చాలా ఆనందంగా ఉన్నారు. ఈ విషయాలను గవర్నరు గారు కూడా తిరిగి తెలుసుకున్నారు. అధికారులు, మంత్రులు క్యాంపుల్లో పాల్గొని ప్రజలతో సమావేశమయ్యారు. "మేము నెలల తరబడి తిరిగి, వేల రూపాయలు ఖర్చు పెట్టుకుని, లంచాలు ఇచ్చినప్పటికీ కూడా పని కాలేదు. కానీ, ఈ భూరికార్డుల ప్రక్షాళన సందర్భంగా అధికారులు మా ఇళ్ల ముందుకు వచ్చి మా ఫామ్-బి ఇచ్చి వెళ్లారని, ఈ విధంగా జరుగుతుందని మేము కలలో కూడా అనుకోలేదని" రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తుండగా వీళ్లకు మాత్రం ఏడిచే రైతులు కనబడుతున్నారు. ఇది విచిత్రమైన కథ. వీళ్లకు ఏ పాజిటీవ్ కోణం కూడా ఉండదు. వంటకు పెట్టుబడి ఇచ్చే పథకం ప్రపంచంలోనే రెవల్యూనరీ స్కీమ్.

(ట్రెజరీ బెంచీల సభ్యులు బల్లలు చరిచారు)

రెండు పంటలకు కలిపి ఎకరానికి 8వేల రూపాయలు ఇచ్చే స్కీమును ఈ బడ్జెట్‌లోనే పొందుపరిచాము. ఈ పథకానికి ఎన్ని నిధులు కేటాయించామనేది రేపు ఆర్థిక మంత్రి గారు బడ్జెట్‌లో చెబుతారు. ఎకరానికి రూ.8వేల చొప్పున రైతాంగానికి పెట్టుబడి ఇవ్వబోతున్న ఏకైక ప్రభుత్వం భారతదేశంలో టి.ఆర్.ఎస్. ప్రభుత్వమే అని తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, గుడుంబాను నిర్మూలిస్తామని చెప్పిన విధంగా గుడుంబాను నిర్మూలించాము. నేర సామ్రాజ్యాలకు చరమ గీతం పాడుతున్నాము. గతంలో ఊరికో పేకాట క్లబ్బు ఉండేది. హైదరాబాదు, వరంగల్ లాంటి నగరంలో పేటకో క్లబ్బు ఉండేది. మంత్రులకు, అధికారులకు మామూళ్లు ఇచ్చేవారు. అందరికి తెలిసిన సామాజిక రుగ్మత అది. ఎవరేమనుకున్నా కానీ చాలా కఠినమైన

నిర్ణయాలు తీసుకుని పేకాటాను, గుడుంబాను రూపుమాపాము. ఇంకా ఎక్కడైనా ఉంటే రూపుమాపేందుకు పని చేస్తున్నాము. కల్తీలపై ఉక్కుపాదం మోపుతున్నాము. గతసమావేశాల్లో కల్తీలపై పి.డి. యాక్టు తెచ్చాము. అదేవిధంగా రౌడీయిజానికి చాలా సంకెళ్లు వేశాము. ఫ్యాక్షనిజమ్, గ్యాంగ్‌స్టర్స్ లేకుండా పోయారు. చైన్‌స్నాచింగ్స్ తగ్గాయనేది వాస్తవాలు కాదా. వీటిని మనం ప్రచురించం, నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రచురిస్తుంది. "షీ" టీములను ఏర్పాటు చేయడం వల్ల మహిళలకు భద్రత పెరిగింది. "షీ" టీములను రాష్ట్రవ్యాప్తం చేయబోతున్నాము. ఇవన్నీ నిజాలు కావా? మేనిఫెస్టోలో మేము చెప్పిన హామీలను 100 శాతం హామీలను అమలు చేశాము. చెప్పనటువంటి 24 పథకాలను అమలు చేశాము. అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలు, పూర్తి చేసిన హామీలు, మేనిఫెస్టోలో చెప్పకుండా చేసిన కార్యక్రమాలను సభకు తెలియజేస్తాను.

కాంగ్రెస్ పార్టీ 2009వ సంవత్సరం ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టోలోని వివరాలను చెబుతాను. అధికారిక మేనిఫెస్టోలో నిరంతర విద్యుత్ ఇస్తామని చెప్పినప్పటికీ కాంగ్రెస్ పార్టీ దారుణంగా విఫలమై నిరంతర కరెంటు ఇవ్వలేదు. రైతులకు 9 గంటలు కరెంటు ఇస్తామని ఇవ్వలేదు. అధ్యక్షా, గతంలో కరెంటుకు సంబంధించిన ధర్నాలో మీరు, నేను కూడా పాల్గొన్నాను. ప్రతి వ్యక్తికి ఆరు కిలోల రేషన్ బియ్యం ఇస్తామని చెప్పి వారు ఇవ్వలేదు. అధ్యక్షా, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల రేషన్ బియ్యం ఇచ్చాము. ప్రతి ఇంటికి వారు గ్యాస్ కనెక్షన్ ఇస్తామని చెప్పి కూడా గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వలేదు. వంట గ్యాస్ ధరలను సగానికి తగ్గిస్తామని హామి ఇచ్చి కూడా గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించలేదు. 2009వ సంవత్సరంలో గ్యాస్ సిలెండర్ ధర 279 రూపాయలు ఉండగా, 2014వ సంవత్సరం వచ్చే వరకు అది రూ.414లకు పెరిగింది. సిలిండర్ ధర తగ్గించక పోగా రేటు పెరిగిపోయింది. ఇది వంద శాతం పెరిగిందా ఎంత శాతం పెరిగిందనేది దేవుడికే తెలుసు. కొత్త ప్రాజెక్టులతో 24.5 లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు ఇస్తామని చెప్పి 24 ఎకరాలకు కూడా ఆయకట్టు ఇవ్వలేదు. అందరికి పక్కా ఇళ్లు ఇస్తామని చెప్పారు. కానీ నాయకుల ఇండ్లు మాత్రమే పక్కాగా అయ్యాయి. ఆరు వేల కోట్ల రూపాయల కుంభకోణం చేశారనే విషయం అందరికి తెలుసు. "కేజీ" నుంచి "పీజీ" వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పినప్పటికీ దాని మాట కూడా లేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేస్తామని హామి ఇచ్చినప్పటికీకాంగ్రెస్ ఆవిధంగా చేయలేదు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసే బిల్లు రేపో, ఎల్లుండో ఈ శాసనసభ సమావేశాల్లోనే రాబోతుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి నిలబెట్టుకోలేక ఫెయిల్ అయింది. మా ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా ప్రజలు చాలా సంతోషంగా, చాలా పాజిటీవ్‌గా ఉన్నారు. అందుకే మాకు బ్రహ్మాండంగా అద్భుతమైన పద్ధతుల్లో ఆదరణ వస్తోంది, ఎన్నికల్లో ప్రజలు మమ్మల్ని గెలిపిస్తున్నారు. మేము వరుస విజయాలతో ముందుకు పోతున్నాము. మాకు అనేక ప్రోత్సాహకాలు, ప్రశంసలు లభిస్తున్నాయి. మేము అద్భుతంగా ముందుకు పోతున్నాము.

అక్బరుద్దీన్ ఒవైసీ గారు వారి ప్రాంతంలో కరెంటు సమస్య ఉందని చెప్పారు. ఖచ్చితంగా మా మంత్రి గారిని పంపించి అక్కడ కరెంటు సమస్యను పరిష్కరిస్తాము.

اکبر الدین اویسی صاحب پرانے شہر میں بجلی کی قلت کے بارے میں بول رہے تھے، میں منسٹر صاحب کو حکم دیتا ہوں، وہ خود وہاں جائیں گے اور دیکھا کرتا ہے، وہ دیکھیں گے۔ ہم نے وہاں پر ابھی تک آٹھ سو کروڑ روپئے خرچ کئے ہیں۔ پہلے سے بہت سدھار ہوا ہے۔ ضرور ہم اس کو کریں گے۔ منسٹر صاحب وہاں جا کر review کریں گے۔ جو کرنا چاہئے، اس کو ہم لوگ فوراً کریں گے۔ اکبر صاحب نے دوسرا یہ بھی مطالبہ کیا کہ میٹرو ریل کے کام کی شرعات پرانے شہر میں بھی ہونی چاہئے۔ ہم بالکل کریں گے، اس میں کوئی بات نہیں ہے۔ جو original plan میں ہے، ہم اس پر عمل کریں گے۔ میں وہ منسٹر صاحب سے کہہ دیتا ہوں۔ وہ فوراً اس کام کو شروع کریں گے۔

పాత బస్తీలో కూడా మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాలని సభ్యులు అక్బరుద్దీన్ గారు నిన్న అడిగినందున వెంటనే దానిని టేకప్ చేసి బిల్డింగ్స్, ల్యాండ్ అక్విజిషన్‌కి, రూట్ క్లియర్ చేయడానికికావాల్సిన తక్షణ చర్యలు చేపడుతాము. అక్కడి ప్రాంత ప్రజాప్రతినిధులు కోరుతున్నందున మెట్రోరైలుకు సంబంధించిన అంశాన్ని ముందుకు తీసుకుపోతాము. అక్బరుద్దీన్ గారు అడిగిన మరో నాలుగు విషయాలను అప్రాప్రియేషన్ బిల్లు సందర్భంలో చెబుతాను.

اکبر صاحب! میں Appropriation کے وقت آپ کے سارے چیزیں بتاؤں گا۔ بعض چیزوں کے لئے جیسا کہ ہمارا اسلامک سنٹر ہے، اس کی زمین الاٹ ہوئی، اس کا سنگ بنیاد رکھنا ہے۔ ان چیزوں کا ذکر ہوا، ان چیزوں کے بارے میں میں تفصیل سے بتاؤں گا۔ آگے ایوان کو چلانا بھی ہے۔ کس ذریعہ سے میں بتاؤں گا۔

సభ్యులు కిషన్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి అడిగారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో ఒక చిన్న సమస్య ఉంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపేది కాదు. ఫీజు రీయింబర్స్‌మెంటు కోసం సంవత్సరానికి రెండు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే సరిపోతుంది. ఆ డబ్బుల్ని బడ్జెట్‌లో పెట్టాము, నిధుల కొరత లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆటోమేటిక్‌గా ఇస్తాము. విద్యా సంస్థలు ఫిబ్రవరి నెల వరకూ కూడా రిజిస్ట్రేషన్ చేస్తుంటాయి. ఆవిధంగా రిజిస్ట్రేషన్ చేయడాన్ని మనం నిరాకరించలేము. ఫిబ్రవరిలో వచ్చారు కాబట్టి రిజిస్ట్రేషన్స్‌ని నిరాకరిస్తామంటే విద్యార్థులు నష్టపోతారు. కాబట్టి చివరి విద్యా

సంస్థ, చివరి విద్యార్థికి కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందాలి. ప్రతి నెలా కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి డబ్బులు పోతుంటాయి. విద్యార్థులకు ఎప్పుడు పెండింగ్ పెట్టింది లేదు. విద్యా సంస్థల లేట్ రిజిస్ట్రేషన్స్ వల్ల విద్యార్థులకు లేట్‌గా ఫీజులు చెల్లించడం జరుగుతుంది. కిషన్ రెడ్డి గారూ, మీరు చెప్పిన సూచనను తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాను. ఈ విషయంలో విద్యా శాఖా మంత్రి గారిని ఒకసారి ఇంటర్‌వీన్ అవ్వాలని కోరుతాను. డబ్బును పిరియాడికల్‌గా ఇచ్చే కమిట్‌మెంట్ మాకు ఉంది. కావున, ఇంకా స్పీడ్‌గా ఇచ్చే అవకాశం ఉంటే పరిశీలించమని ఫైనాన్స్ మినిస్టర్ గారిని రిక్వెస్ట్ చేసి అయినంత వేరకు చేస్తావు. కానీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో వెనకడుగు వేసే సమస్యే లేదు.

కిషన్ రెడ్డి గారూ, పార్టీ ఫిరాయింపుల గురించి ఇంతకు ముందే మీకు సమాధానం చెప్పాను. కిషన్ రెడ్డి గారూ క్వాలిటి కావాలి. కానీ, క్వాంటిటీతో సంబంధం లేదు. పేజీలతో నిమిత్తం ఉండదు, కంటెంట్‌తో నిమిత్తం ఉంటుంది. కావున, దానిని గురించి మీరు పెద్దగా చింతించాల్సిన అవసరం లేదు. సభ్యులు కిషన్ రెడ్డి గారు మంద కృష్ణ జైలు విషయం గురించి మాట్లాడారు. ఈ విషయం బాధాకరం. రాష్ట్రంలో ఆ విషయంలో ఉన్న కన్‌ఫ్యూజన్ పోవాలని నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాదిగ బిడ్డలకు తెలంగాణ ముఖ్యమంత్రిగా నేను హామీ ఇస్తున్నాను. వందకు వంద శాతం మీరు కోరిన వర్గీకరణ న్యాయమైనదే, అందులో ఎలాంటి సందేహం లేదు. ఆ రోజు కొంత మంది నన్ను నిందించినప్పటికీ కేబినెట్ సబ్ కమిటీ మెంబర్‌గా ఉండి మాదిగలకు అన్యాయం జరిగినందున వారికి న్యాయం జరగాలని ఫోర్‌ఫ్రంట్‌లో ఉండి నేను దానిని పాస్ చేశాను.

2.50 మ. దాని తదనంతరం రకరకాల వివాదాలు వచ్చి the Supreme Court has struck down. మనం శాసన సభ తీర్మానం చేసి పంపాము. తరువాత ప్రధాన మంత్రి గారికి చెప్పాము. గౌరవనీయులైన కడియం శ్రీహరి గారు, నేను స్వయంగా 5 నిమిషాలు ప్రధాన మంత్రి గారికి వివరించి మెమొరండమ్ కూడా ఇచ్చాము. ప్రధాన మంత్రి గారు కూడా సానుభూతితో చేస్తామని చెప్పారు. ఈ పనిని చేయవలసింది కేంద్ర ప్రభుత్వం. సుప్రీం కోర్టు స్ట్రక్ డౌన్ చేసిన తరువాత తెలంగాణలో ఏమీ లేదు. తెలంగాణ శాసన సభ, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్, తెలంగాణ రాష్ట్ర యావత్తు తీర్మానం చేసింది. తెలంగాణ అఖిల పక్షం యొక్క మద్దతు ఉంది. ఇంకా ఇక్కడ ఉద్యమాలకు ఆస్కారం ఎక్కడ ఉంది.

మందకృష్ణను ప్రభుత్వం అరెస్ట్ చేసింది నిజం. తప్పకుండా అరెస్ట్ చేస్తారు. ప్రపంచ తెలుగు మహా సభలు జరుగుతూ ఉంటే, ఈయన కుట్రపూరితంగా కాంగ్రెస్ పార్టీ వాళ్లతో కుమ్మక్కై, రభస సృష్టిద్దామనే వనులు చేస్తే నిర్ధాక్షిణ్యంగా అణచివేశాము. భవిష్యత్తులో కూడా వంద శాతం అణచివేస్తాము. వర్గీకరణ పోరాటం ఈ మంద కృష్ణ మాదిగతో కాదు అని నేను ఒకే ఒక మాట చెప్తాను. ఆయన వని అయిపోయింది. ఎందుకంటే ప్రత్యక్షంగా ఈరోజు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రి రామ్‌దాస్ అతావలే గారు కావచ్చు, ఇంకో మంత్రి కావచ్చు 10 ప్రశ్నలకు జవాబులు పార్లమెంటులో చెప్పారు. మేము వర్గీకరణ చేయమని చెప్పారు. రామ్‌దాస్ అతావలే గారు మేము చెయ్యము అని హైదరాబాదుకు వచ్చి చెప్పారు. కానీ, నర్వస్ అవుతామా, కూర్చుంటామా, తెలంగాణ కోసం బయలుదేరిన నాడు ఇది దోశ, ఇడ్లి, వడనా అని చాలా అవమానం చేశారు. కానీ, కూర్చోలేదు, పోరాటం చేశాము.

ఈరోజు ఆ అంశాలు పక్కకు పెట్టి, తెలంగాణ మాదిగ బిడ్డలకు ఒకటే హామీ ఇస్తున్నాను. Everyday is not Monday. Everyday is not Sunday. మీ దినం కూడా వస్తుంది, మీ వెంబడి కేసీఆర్ ఉంటాడు, ఖచ్చితంగా ఈ రాష్ట్రం మీ వెనుక ఉంటుంది. వంద శాతం ఆ వర్గీకరణను నేను సాధించి చూపిస్తాను. కచ్చితంగా నేను మీకు నాయకత్వం వహిస్తాను, ఈ విషయాన్ని నాకు వదిలిపెట్టండి, ఇక్కడ అనవసరమైన రభస చేయకండి, నేను సాధించి చూపిస్తాను. వచ్చే టర్మ్‌లో ఎటువంటి క్రియాశీల పాత్ర నేను వహిస్తానో చూడండి. కచ్చితంగా వర్గీకరణ పోరాటం చేస్తానని నేను మీకు హామీ ఇస్తున్నాను. ఎవరెవరో చెప్తే వారి వెంబడి అనవసరంగా బజార్ల మీద వడి మీ భవిష్యత్తు కూబ్ చేసుకోకండి. మాదిగ విద్యార్థులకు, మాదిగ యువకులకు, మాదిగ ప్రజలకు ముఖ్యమంత్రిగా నేను హామీ ఇస్తున్నాను. తప్పకుండా మాదిగల విషయంలో సంపూర్ణమైన పోరాటం ప్రభుత్వం చేస్తుంది, కచ్చితంగా మాదిగల వర్గీకరణను తెచ్చిపెట్టే వరకు పోరాటాన్ని ఆపమని నేను మనవి చేస్తున్నాను.

ఎవరో చెప్పే lip sympathyలకు పోవద్దు. కిషన్ రెడ్డి గారు ఇప్పుడు lip sympathy చెప్పారు. కిషన్ రెడ్డిగారికి నిజాయితీ ఉంటే పోయి ఢిల్లీలో కూర్చోవాలి. ఇది కేంద్ర ప్రభుత్వం చేయాలి. The ball is in the court of Government of India. సుప్రీంకోర్టు జడ్జిమెంటు మార్చాలంటే పార్లమెంటు మాత్రమే మార్చాలి. అమెండ్‌మెంటు చేయాలి. అమెండ్‌మెంట్ చేయండి మేము సపోర్ట్ చేస్తాము. We are demanding. అది చేయకుండా ఇక్కడ lip sympathyలు చూపిస్తున్నారు. ఈ lip sympathyలకు పోవద్దని నేను వనవి చేస్తున్నాను. Emergencyని తలపించారని కిషన్ రెడ్డి గారు మరో ఆరోపణ మామీద చేశారు. Emergencyని ఎక్కడ తలపించాము? మేము అన్న దగ్గరే ధర్నాలు చేస్తామంటే చేయనియ్యము. మా ఇష్టానుసారం చేస్తామంటే తప్పకుండా చేయనియ్యము. శాసన సభలో కూడా

మా ఇష్టమొచ్చినట్లు చేస్తామంటే చేయనియ్యము. దేనికైనా ఒక ఆర్డర్, పద్ధతి ఉంటుంది. మనది కొత్త రాష్ట్రం, నవ్వే వారి ముందు నవ్వుల పాలు కావద్దు. దేశం ముందు Telangana is a great State and it is a law abiding State. మంచి రాష్ట్రమనే పేరు రావాలి కాని, ఇది ఒక అరాచకమైన రాష్ట్రం, ఎవరు వడితే వారు ఎలాగైనా చేయొచ్చు, ఏది వడితే అది చేస్తామంటే వాటిని సాగనియ్యము. నా ప్రాణం పోయినా, నేను బ్రతికి ఉండగా తెలంగాణకు చెడ్డ పేరు రానివ్వను. అరాచకాలు సాగనివ్వము.

అప్పుల విషయంలో నేను చెప్పాను. తెలంగాణ విమోచన దినం విషయంలో కిషన్ రెడ్డి గారు చెప్పింది వాస్తవం. ఆయనేమీ తప్పు చెప్పలేదు. Yes, I agree. తెలంగాణ విమోచన దినం అని వీళ్లు పెట్టిన పేరు. వాళ్లకు ఒక ఉద్దేశముంటుంది, వాళ్లు ఏమి ఆశించి కోరతారో అది ప్రపంచానికి తెలుసు. నిజాం సంస్థానం నుంచి, రాజులు పరిపాలించిన రాచరిక వ్యవస్థ నుంచి Democracy transformation అయ్యింది. అది విమోచన కాదు, మన్ను కాదు. వీళ్లేమో విమోచన అని అంటారు. ఇంకొకళ్లు ఇంకో పేరు పెడతారు. దాన్నుంచి ఒక్కొక్కరు ఒక్కొక్కలబ్ధి ఆశిస్తారు. భారత దేశంలో అది విలీనం అయిపోయింది. దేశానికి స్వతంత్ర్య దినం ఒకటి ఉంటుంది. నిన్న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధా రామయ్య గారు జెండా పెడితే రాష్ట్రాలకు జెండా ఏమిటని చాలా విమర్శలు వచ్చాయి. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని నడిపే వాళ్లకు ఇరిటేటింగా ఉంటుంది. ప్రేమ భావంతో కలిసి ఉండాలి. వీళ్లు కోరేది ఏమిటి? అదేదో ముస్లింలకు కించురచినట్లు, ముస్లింల నుండి విమోచన అయినట్టు ఈ హక్కును చిత్రీకరిస్తారు. చిత్రీకరించి అదేదో జరపాలి అని మాట్లాడతారు. అది వాళ్ల కోణం. మీ కోణం మాకు లేదు కిషన్ రెడ్డి గారూ.

ఈ రాష్ట్రాన్ని ఒక బాధ్యతగా తీసుకుపోవాలి, ఎవ్వరినీ ఇరిటేట్ చేయద్దు, ఎవరి మనోభావాలను దెబ్బ తీయొద్దు. భారత స్వతంత్ర్య దినాన్ని సగర్వంగా జరువుకునే సమయంలో ఈ విమోచన జరిపితే ఏమిటి, జరవకపోతే ఏమిటి, దానితో దేశం మునిగిపోతుందా, ఏమైపోతుంది? తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రదేశ్, కాబట్టి, విస్మరిస్తుందని అన్నాము. కానీ, ఈ రోజు రాష్ట్రం వచ్చిన తరువాత, ప్రభుత్వం ఏర్పడిన తరువాత సాధ్యాసాధ్యాలను మేము ఆలోచించాము. ప్రజలను కలిపి తీసుకుని పోవాలి. జూన్ 2వ తేదీ కన్నా మించింది కాదు కదా విమోచన దినం. జూన్ 2వ తేదీ నిజమైన విమోచన దినం.

(జై తెలంగాణ అని నినదిస్తూ, అధికార పార్టీ సభ్యుల కరతాళ ధ్వనులు చేశారు.)

తెలంగాణ ప్రజలకు నిజమైన విమోచన దినం ఏమిటి అంటే జూన్ 2వ తేదీ. జూన్ 2వ తేదీని అద్భుతంగా సెలబ్రేట్ చేస్తూనే ఉన్నాము. పిన్‌ప్రిక్ పెట్టడం, వర్గ పోరాటాలు పెట్టి, కొన్ని వర్గాల మీద దోపిడి చేసే ఆలోచన మాకు లేదు. అంత సంకుచితంగా మేము పోదలచుకోలేదు. అందులో మీది చాలా గొప్పదనం ఉంది. అందులో మీకు లిమిటెడ్ పోర్షనే ఇష్టము. మిగిలిన పోర్షన్ మీకు ఇష్టముండదు. వీళ్లు గొప్పగా చెప్పిన తెలంగాణ విమోచన సమయంలో 12వేల మంది చనిపోయారు. విమోచనలో రైతాంగ పోరాటం కూడా ఉంది. 10వేల మంది రైతులు పింఛను కోసం దరఖాస్తులు పెట్టుకుని తిరిగితే నేను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు 3, 4వేల మందికి పింఛను ఇప్పించాను. స్వతంత్ర్య పోరాట యోధులకు పింఛను కావాలంటే ఒక్కరు కూడా ఇప్పించలేదు. ఎన్.డి.ఎ.వాళ్లు ఈ పనులు చేయించుకుని రాలేదు. లక్ష్మణ్ గారు పింఛను ఇప్పించండి. కేంద్రంలో మాట్లాడి పనులు చేయించండి.

స్వతంత్ర్య పోరాట యోధుల మీద మీకు ప్రేమ ఉంటే పింఛన్లు ఇప్పించచ్చు కదా, కేంద్రానికి ఆ అధికారం ఉంది కదా. అది ఇప్పించండి కాని, ఇక్కడ లబ్ధి ఆశించి, తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని ఏ మతపరమైనటువంటి, సంకుచితపరమైనటువంటి, అరమరకలు లేకుండా, అన్నదమ్ముల్లాగా అందరూ కలిసి ఉండాలంటే, ఏవో పంచాయతీలు పెట్టించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. మేము విమోచనా దినాన్ని అధికారికంగా జరపదలచుకోలేదు. నిజంగా మీ అదృష్టం బాగుండి మీ పార్టీ అధికారంలోకి వస్తే మీరు జరపండి. కానీ, మేము జరపము. దానిలో మీరు కోరుతున్న ఇరిటేషన్‌ను మేము ఆహ్వానించదలచుకోలేదు. సమాజం శాంతిగా ఉండాలి. ప్రేమగా మంచిగా ముందుకు పోవాలనే ఉద్దేశంతో ఉన్నాము.

ముగించే ముందు నేను మరో మాటను మనవి చేస్తున్నాను. వాస్తవానికి ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలకు ప్రజల నుండి అద్భుతమైన హర్షం వ్యక్తమవుతూ ఉంది. అందుకే మాకు విజయాల పరంపర మాకు సొంతమవుతూ ఉంది. జి.హెచ్.ఎమ్.సి. చరిత్రలో మాకు వచ్చిన గెలుపు గతంలో ఏ పార్టీకి రాలేదు. మాకు, మా మిత్ర పక్షం మజ్లీస్ పార్టీకి 144 సీట్లు వచ్చాయి. ఇంత కన్నా విజయం ఉంటుందా? రాంరెడ్డి వెంకట్‌రెడ్డిగారు, కిష్టారెడ్డి గారు ఇద్దరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు స్వర్గస్థులైనారు. ఇక్కడ రాంరెడ్డివెంకట్‌రెడ్డిగారి ధర్మ పత్ని సుచరితగారిని పెట్టారు. వారికి మేమే గౌరవించి టికెట్ ఇద్దామని అనుకున్నాము. ఈ మహానాయకులు పోయి మేము గెలిపిస్తామని చెప్పి పోటీలో పెడితే, అనివార్యంగా మేము కూడా పోటీ చేశాము. సానుభూతి పవనాలను తట్టుకుని మా అభ్యర్థి 46వేల ఓట్లతో గెలిచారు. ఇది అసాధారణమైన విజయం. నారాయణ్‌ఖేడ్‌లో కూడా కిష్టారెడ్డి గారి అబ్బాయి సంజీవరెడ్డికి పిలిచి టికెట్ ఇద్దామంటే కూడా అదే విధంగా చేశారు. అక్కడ కూడా మేము పోటీ చేస్తే అక్కడ కూడా సానుభూతి పవనాలను తట్టుకుని మా అభ్యర్థి 53వేల ఓట్ల

మెజారిటీతో గెలిచారు. ఇది అసాధారణమైన విజయం. ఇది మామూలు విజయం అని మేము అనుకోవడం లేదు. అంత బలం ఈరోజు టి.ఆర్.ఎస్. పార్టీకి ఉంది.

3.00 మ. దానిని చూసి ఓర్వ లేకపోయారు. ఈ వరంపర మెదక్ పార్లమెంట్ ఎన్నికలప్పుడు మొదలైంది. మెదక్‌లో ప్రభాకర్ రెడ్డి గారు, దయాకర్ రెడ్డి గారు కావచ్చు, నారాయణఖేడ్‌లో భూపాలరెడ్డిగారు కావచ్చు, పాలేరులో తుమ్మల నాగేశ్వర రావు గారు, ఖమ్మం, వరంగల్ మున్సిపాలిటీల్లో కావచ్చు, హైదరాబాద్ కార్పొరేషన్‌లో కావచ్చు, అచ్చంపేటలో 20 సీట్లు వుంటే, కాంగ్రెస్, టి.డి.పి, బి.జే.పి అన్ని పార్టీల జెండాలు కలిసికట్టుకుని, ప్రపంచమంతా ఒక్కటైనప్పటికీ, 20 సీట్లు మేము గెలిచాము. ఈ విజయాల వరంపరను చూసి తట్టుకోలేక ప్రభుత్వానికి వస్తున్న మంచిని అర్థం చేసుకోలేని స్థితిలో వున్నారు. పెట్టుబడితోపాటు, నేను రెండు కొత్త పథకాలను ప్రకటించాను. చాలా అద్భుతమైన పథకాలు, ఇండియాలో ఏ రాష్ట్రం చేయలేదు, మేము చేసి చూపిస్తాము. మొదటిది రాష్ట్ర ప్రజలందరికీ కూడా ఐదు మాసాలలోపు, ప్రతి గ్రామంలో, పట్టణాల్లోని ప్రతి బస్తీలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న ప్రజలకు ప్రభుత్వం తరపున ఉచితంగా కంటి అద్దాలు కొనిస్తాము.

(ట్రెజరీ బెంచీల నుంచి హర్షధ్వానాలు)

ఎవరికైతే క్యాటరాక్ట్ ఆపరేషన్స్ అవసరమో వారికి ఫేజ్డ్ మ్యానర్‌లో మూడు నుంచి మూడున్నర నెలల కాలంలో అద్దాలు ఇచ్చే కార్యక్రమం శిబిరాలు పూర్తౌతాయి. మిగిలిన రెండున్నర నెలల కాలంలో క్యాటరాక్ట్ ఆపరేషన్స్ మిగిలిన వారికి చేయిస్తాము. ఈ కార్యక్రమం చేస్తున్నామంటే కాంగ్రెస్ పార్టీ వాళ్లకాళ్లకింద భూమి కదిలిపోయింది. వాళ్లకి చాలా విషయాలు కనపడడం లేదు, వాళ్లు ఒప్పుకుంటే వారికే ముందు పరీక్షలు చేయించాలని నేను అనుకుంటున్నాను.

